

TELUGU

VOLUME THIRTY TWO

# The Voice of Truth

# సత్యవాణి

## International

దేవునిచే పంపబడిన మనుష్యుడు
పేజీ. 10
సగమైనను చెప్పబడలేదు
పేజీ. 26
దేవుని ఆలయము
- పేజీ. 72
నాశనమునకు మెట్లు
పేజీ. 70
నీ పేరు జీవగ్రంథములో యున్నదా?
పేజీ. 92

వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ - 533 001, తూ॥గో॥జిల్లా., ఆం.ప్ర

# The Voice of Truth International

ఒక్క మాట :

"యేసు వారి యొద్దకు వచ్చి పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడా ఉన్నానని వారితో చెప్పెను"


## Staff :

***Editor*** : Byron Nichols
***Associate Editors*** : Jerry Bates, Louis Rushmore
***Layout Editors*** : Betty Burton Choate, Bonnie Rushmore
***Typesetting*** : Akash Printers
***Computer Consultant*** : Joshua Gootam
***Promotion*** : Sudhir Mendiratta, Dale Grissom, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren, Ken Willis, Dennis Larson, Don Hinds, Charles Salmon
***Associate Editors for Foreign Editions*** :
Roger Dickson, South Africa
Sunny David, India
Joshua Gootam
Henry Kong, Singapore
Reuben Emperado, Philippines
Stephen Randall, Australia
Rod Kyle, New Zealand



The Voice of Truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada. A.P. - 533 001, India.***


Reader'srequests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated.


## Staff Writers :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
Woodson
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam


**The Churches of Christ Salute You (Romans 16:16).**

## VOICE OF TRUTH INTERNATIONAL VOLUME - 32

# విషయ సూచిక


**దేవుడు**

దేవునిచే పంపబడిన మనుష్యుడు 10

యెహోవాయే యేసుక్రీస్తు 14

యేసు దేవుడై యున్నారు 18

**క్రీస్తు**

క్రీస్తుతో పైకి 24

సగమైనను చెప్పబడలేదు 26

మన ప్రభువు యొక్క త్రివిధ పాత్రలు 31

**బైబిలు**

దేవుని గ్రంథాలయము 34

బైబిలు ఎందు నిమిత్తము వ్రాయబడెను? 37

**క్రీస్తు సంఘము**

క్రొత్త నిబంధన సంఘము 41

క్రీస్తు సంఘమును ఎవరు స్థాపించిరి? 44

సంఘముల స్థాపన చరిత్ర 47

సంఘములో చీలికలు ఏర్పడుట 49

విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన ప్రవచనములు 54

**రక్షణ - క్రైస్తవ జీవితము**


| | |
|---|---|
| దేవుని ఆశ్రయపురము | 58 |
| సౌలు రక్షించబడినప్పుడు ఎక్కడ రక్షింపబడ్డాడు? | 65 |
| ధర్మశాస్త్రము నొద్దకు మరలితే | 68 |
| నాశనమునకు మెట్లు | 70 |
| దేవుని ఆలయము | 72 |
| తల్లిదండ్రులను గౌరవించుట | 74 |
| గృహములో క్రైస్తవులు | 76 |
| క్రైస్తవ సంబంధములు | 79 |


**ప్రత్యేకాంశములు**


| | |
|---|---|
| కొన్ని బైబిలు ప్రశ్నలు - జవాబులు | 81 |
| సమయానికి ముందే తీర్పు తీర్చకుము | 83 |
| మానవుడు దేవుని యొద్ద దొంగిలునా? | 85 |
| చిరకాలము నేను యెహోవా మందిరములో నివాసము చేసెదను. | 88 |
| నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడి యున్నదా? | 92 |


Editorials:


| | |
|---|---|
| The Beggar | 3 |
| Where He Leads I will Follow | 5 |
| Why are Christians Left in ths World? | 8 |



# *The Beggar*

**Louis Rushmore**

The further south one travels, even in mostly prosperous America, the more beggars populate traffic islands and road intersections. Often, they hold cardboard signs on which they have scrolled their respective messages for passing motorists, hoping to elicit enough sympathy to be the recipients of charitable gifts.

One such vagrant's sign provoked some reflection on the implication of his specialized message. The signboard simply read, "OUT OF WORK, GOD BLESS." Further, the sign was decorated with crosses.

Clearly, this man's appeal was to people who he suspected were influenced by Christianity, rather than to people who were inclined to favor other world religions (e.g., Judaism, Islam, Hinduism, Buddhism or atheism). Especially Christianity is noted for charitableness. One does not naturally, for instance, ascribe a charitable trait to atheists toward the less fortunate. After all, the atheistic theory of evolution champions the notion of the survival of the fittest.

Hospitals, homeless shelters, medical missions and a host of charitable organizations characteristically throughout history owe their inception to religious persons (those who subscribe to Christianity or Judaism) who revere the God of the Bible. This beggar knew where he was standing (i.e., in the USA) and to whom he was appealing for a handout (a society, at least once upon a time, that was heavily indoctrinated by Christianity). Appealing to atheists and Muslims, for instance, doubtlessly

would have produced less favorable interaction with the traveling public.

Christianity, according to the beggar, is a nobler as well as a more generous and sympathetic religious system than other world religions and atheism. God is visible in Christianity in action but not apparent in other world religions and atheism. Christianity stands alone and aloof from all other religions and doctrines of men.

*What does it profit, my brethren, if someone says he has faith but does not have works? Can faith save him? If a brother or sister is naked and destitute of daily food, and one of you says to them, "Depart in peace, be warmed and filled," but you do not give them the things which are needed for the body, what does it profit? Thus also faith by itself, if it does not have works, is dead. But someone will say, "You have faith, and I have works." Show me your faith without your works, and I will show you my faith by my works.* (James 2:14-18 NKJV)

*Then the King will say to those on His right hand, "Come. you blessed of My Father, inherit the kingdom prepared for you from the foundation of the world: for I was hungry and you gave Me food; I was thirsty and you gave Me drink; I was a stranger and you took Me in; I was naked and you clothed Me: I was sick and you visited Me; I was in prison and you came to Me."* (Matthew 25:34-36).

*"My Relationship with God is my number one focus. I know if I take care of that, He will take care of everything else!"*



# Where He Leads, I will Follow

**Jerry Bates**

Most Christians would probably say they subscribe to the above-mentioned statement, and the Bible commands us to have this attitude. ***"For to this you were called, because Christ also suffered for us, leaving us an example, that you should follow His steps"*** (1 Peter 2:21). This text has two main ideas. One is that Christ is our example, like the blueprint of a building that should be followed exactly. The second is that of being a follower. We should be like a small boy trying to put his feet is the same footprints of his father. Jesus is our leader upon whose footprints we are to walk. There is an old song that echoes this sentiment, "Footprints of Jesus."

Following Jesus sounds exciting. Jesus lived like any normal human being and experienced the same emotions that we do. Thus, as we struggle through hard times, we can imagine that Christ suffered those times as well. As we experience the highs of life, Jesus experienced highs as well. However, as we continue to look at our text in 1 Peter 2, our excitement leaves. We see that following Christ is not like an adventure but simply hard work. In verse 23 we read, ***"who, when He was reviled, did not revile in return; when He suffered, He did not threaten, but committed Himself to Him who judges righteously."*** Our very existence as Christians involves the idea of suffering.

It is easy to say the words, "I will follow Jesus wherever He leads," but most of the time, the

ones making the statement are not prepared for the demands of that statement. In Exodus 19:8, the people of Israel made a bold promise. ***"All that the Lord has spoken we will do."*** Soon after, they broke most of the commands that God had given them. In Matthew 8:19 a scribe made an even bolder statement to Jesus. ***"Teacher, I will follow you wherever You go."*** Notice that this man placed no restrictions on his promise, but he did not realize what he was saying. When the man made this statement. multitudes were following Jesus, and He was healing many who were sick of various ailments. I imagine that this man envisioned a glorious journey filled with excitement, amazing miracles and memorable events, but Jesus quickly ended that idea. Following Jesus involved walking the paths of sorrow, shame and death for which he was not prepared. In John II :16 and 13:37, Thomas and Peter boldly proclaimed that they would lay down their lives for Jesus. Undoubtedly, both were very sincere when they rashly made these promises, but later events certainly proved they were unprepared to fulfill those promises.

While we may want to think that following Jesus would bring great blessings, Jesus usually pointed out the opposite. In the cases we just cited, when people boldly said they would follow Jesus, He pointed out that following Him involved suffering and hardship. Unfortunately, it seems that many today are like the ones mentioned. We boldly make the promise, "I will follow Jesus wherever He leads," but we do not want much sacrifice either.

We need to remember what it really means to follow Jesus. He said, ***"If anyone serves Me, let him follow Me, and where I am, there My servant will be also. If anyone serve.' Me, him My Father will honor"*** (John 12:26). The word for "serve" simply means to be a servant. Most people do not want to be servants. To serve Jesus means to follow Him to imitate Him, particularly regarding His suffering, because immediately after this, Jesus predicted His death (12:30-33). To be Christ's disciples, we must be completely and totally committed to Him and His cause.

That is very difficult to do. While many say they are committed, that commitment is only up to a certain point. Of course, the point beyond which they are not willing to go might vary greatly depending upon the individual. For some. that point might be being an elder of the Lord's church. I have heard some declare they would never be an elder due to fear of being criticized by others. Was Christ never criticized? For

some, it means never leaving friends and family to teach others about Christ. For others, it may mean only doing those things that lead to honor and praise.

Following Jesus means we are ready to do whatever needs to be done, even if it is nothing more than helping others do the work. Too often, Christians want to do their own thing without much regard for the work of others. To really follow Christ means we work for the growth of His kingdom, not our own kingdoms. That may mean that we simply help others, even if this means that others will receive much of the earthly credit for what is done. There is an old song entitled, "Ready to Suffer," which echoes this sentiment. The chorus of that song reads, "Ready to go, or ready to stay, Ready my place to fill; Ready for service, lowly or great, Ready to do His will."

"I will follow Jesus wherever He leads" is a worthy promise to make, but we should be prepared for what it entails. It likely will at some point mean suffering and hardship. However, we can rest assured the end will make all the cost worthwhile. Jesus promised, ***"if anyone serves Me, him My Father will honor"*** (John 12:26).

## Good Advice

***Walk*** *like Enoch*

***Worship*** *like Abel*

***Work*** *like Nehemiah*

***Weep*** *like Jeremiah*

***Obey*** *like Job*

***Lead*** *like Moses*

***Pray*** *like Daniel*

***Win*** *like Paul*

***Live*** *like Christ*



# Why Are Christians Left in this World?

**J.C. Choate**

Imagine this: a person hears and understands the Gospel, he repents of his sins and is baptized, into Christ. Immediately, God transforms his body into immortal substance, and he goes to his eternal home. Wouldn't that be wonderful? No struggles. No temptations. Not one soul ever being lost! What a perfect plan!

Why didn't God think of that?

Wait! If every Christian was taken to be with God the moment he was born into the family, who would be left in the world to bring that message of salvation to others? No one! So the saving power of the Gospel would have ended on the first day of the beginning of the church, and the world would have been lost in total darkness ever since then !

***So, that is why we live in this alien environment,*** in this world whose lord is Satan-so that each one of us can be the light of Christ, shining in all the darkness of sin. Think back to your own conversion: in most cases, was it not the result of some caring Christian loving you enough to teach you the Truth?" That explains why you are here, facing whatever trials and troubles Satan brings into your life. ***You are here to bear fruit in the form of souls saved from eternal damnation.***

Jesus' farewell words to His followers included the all-Important command, ***"Go into all the world and preach the gospel to every creature. He who believes and is baptized will be saved; but he who does not believe will he condemned"*** (Mark 16: 15-16). In

time, as a result of their obedience to that command, great persecution occurred and ***"... those who were scattered went everywhere preaching the word"*** (Acts 8:4). Through the dedication of those first Christians, in less than one generation, the apostle Paul could write by inspiration: ***"... the word of the truth of the gospel, which has come to you, as it has also in all the world ..."*** (Colossians 1:5-6).

Even though almost 2,000 years have passed since that time, neither the command to Christians nor the work we have been left in the world to do has changed. However, the population has changed! How can the relatively small number of Christians take the Gospel to more than seven billion people? Is it humanly possible? If the work was to be done solely through the efforts of humans, it would not be possible, but Jesus promised, *"...* ***lo, I am with you always. even to the end of the age"*** (Matthew 28:20). In John 14: 18, He promised, *"...* ***I will not leave you orphans."*** What is the message') it is that this work He has ***entrusted into our hands*** is still His work and that He will be with us every step of the way.

In practical terms, what does that mean? God has provided the tools the church would need to evangelize the world. God does His part: He lays the tools on the table: then, it is the decision of Christians and the church as to whether or not we will use the equipment He has provided.

• Today, to evangelize such a large population, **a nucleus of Christians is vital.** We have just such a nucleus in the world-in the U.S., in India, Nigeria, Ghana, South Africa, Ivory Coast, Zimbabwe. Malawi, Peru, Brazil, Mexico, France. Italy, Philippines, Myanmar, New Zealand, Australia and many other countries where the church was established in decades past and has grown to maturity. Yes, much more work needs to be done everywhere, but the needed nucleus is there in many places.

• Those **Christians must be able to travel,** at home, into neighboring countries and abroad. Certainly, that movement is possible. In these vital points, God has blessed the church with the necessary basic tools for going into all the world with His message of salvation.

But, with so many souls in the world today, He knows that first-century tools - one on one - will not be enough, so what equipment has He laid in our hands that the early Christians did not have?

• **The complete Bible** is available at very little cost in all major languages of the world and most of the minor ones. Through the circulation of the printed Word, the message has already gone before us and has helped to make a highway in the desert.

• **Printing presses, computers** and **copiers** mean that duplication of the message can be done inexpensively anywhere, and **the international postal system** is a reliable method for taking **letters, Bible courses and books** to every corner of the world. **Radio** and **shortwave radio** have made it possible for decades for people everywhere to hear the Gospel, and in more recent decades, **television** has opened the world to the visual preaching of the Gospel. Even in very poor countries, almost every home has access to this means of entertainment and teaching. **Cell phone service** is available almost everywhere also at a very reasonable cost. The **Internet** is increasingly available to even the most isolated people. Churches have **websites with archives** of thousands of lessons available to those who can access them. **CDs, DVDs** and **thumb drives** are inexpensive tools for **recording volumes of materials - the Bible in different languages and versions. commentaries, concordances and other reference materials** so that even those who have no access to physical religious books and libraries can study God's Word.

• Every day the arsenal of tools increases: **Skype, Facetime and YouTube** have come on the scene. Yes, they may be used secularly - whatever God has brought into existence has been overtaken and often used for worldly things—but in reality, these are provisions supplied by God to enable His church to bring the Gospel to every creature of all the world! It is exciting to see the number of churches that have developed their own websites, making sermons, worship services and printed lessons available for anyone in the world who has access to the Internet. There are countless YouTube lessons provided by brethren. Many Christians work diligently answering requests from all over the world for Bible Study lessons, grading the lessons and establishing caring relationships with their students. Tools too numerous to list have been providentially laid in our hands by God.


**What will we, as individual Christians and as congregations, do with the trust committed to us?**



# దేవునిచే పంపబడిన మనుష్యుడు

## (God Sent Man)

***- John Harris***



దేవునిచే పంపబడిన మనుష్యుని గూర్చి మతశాఖల వారు తరుచు చెబుతారు. కొందరేమో తామే దేవునిచే పంపబడిన వారమని చెప్పుకొంటారు. అయితే బైబిలును తన చంకలో బెట్టుకొని కనబడు ప్రతివాడు దేవునిచే పంపబడిన వాడు కాదు. దేవుడతని పంపలేదు. అతని బోధను కూడా ఆయన అనుమతించరు.

## యేసు దేవునిచే పంపబడెను

దేవునిచే పంపబడిన వానిని గుర్తించుట ఎట్లో నీకు తెలుసా? దేవునిచే పంపబడినవాడు దేవుని మాటలే పలుకునని యోహాను 3:34లో మనము చదువగలము. మరియు యోహాను 17:17లో “నీ వాక్యమే సత్యమని” యేసు ప్రభువు చెప్పెను. యేసుక్రీస్తు దేవునిచే పంపబడినవాడని నీకోదేము గుర్తించెను. “బోధకుడా నీవు దేవుని నుండి వచ్చిన బోధకుడవని మేమెరుగుదుమని” అతడు చెప్పాడు (యోహాను 3:2). యేసుక్రీస్తు దేవునిచే పంపబడినవాడని అపొస్తలుడైన యోహాను ప్రకటించాడు. “దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను” అని 1 యోహాను 4:9లో అతడు చెప్పాడు. “నన్ను పంపిన తండ్రి వానిని ఆకర్షించితేనే గాని యెవడును నాయొద్దకు రాలేడు” అని యోహాను 6:44లో యేసు చెప్పెను. అవును యేసు ప్రభువు దేవునిచే పంపబడినవాడు ఆయన దేవుని మాటలనే పలికెను. ఏ బోధకుడైనా దేవునిచే పంపబడినవాడైతే అతడు దేవుని మాటలనే పలుకును. “దేవుని యొద్ద నుండి పంపబడిన యొుక మనుష్యుడుండెను. అతని పేరు యోహాను” అని యోహాను 1:6లో మనము చదువగలము. అపొస్తలులు దేవునిచే పంపబడినవారు. “మీకు సమాధానము కలుగునుగాక, తండ్రి నన్ను పంపిన ప్రకారము నేనును మిమ్మును పంపుచున్నానని” యేసు వారితో చెప్పెను (యోహాను 20:21).

## అపొస్తలులు దేవునిచే పంపబడిరి

లోకమంతటికి అపొస్తలులు సువార్త ప్రకటించారు. యేసు ప్రభువు అపొస్తలులకు గొప్ప ఆజ్ఞనిస్తూ, “నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడునని చెప్పెను” (మార్కు 16:16). దేవునిచే పంపబడిన అపొస్తలులు అట్లే బోధించారు. అయితే నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడునని నేటి మతశాఖల బోధకులు బోధించరు. సరిగదా నమ్మి రక్షించబడినవాడు బాప్తిస్మము పొందవచ్చునని వారు బోధిస్తారు. అందువలననే వారు దేవునిచే పంపబడిన వారు కాదని మనం గ్రహించుకొనగలము.

సువార్త రక్షించుటకు దేవుని శక్తియై యున్నదని దేవుని వాక్యము బోధించు చున్నది (రోమా 1:16). సువార్త ప్రకటించుట ద్వారా మానవులు రక్షించబడుదురు (1కొరింథీ 1:21). అయితే సువార్త బోధింపబడకుండగనే పరిశుద్ధాత్మ ప్రభావము వలన మానవులు రక్షింపబడతారని కొందరు బోధిస్తారు. అందువలన అట్టివారు దేవునిచే పంపబడనివారని నేనెరుగుదును. దేవునిచే పంపబడినవాడగు పౌలు (1కొరింథీ 1:1), “ప్రభువైన యేసు తన ప్రభావమును కనుపరచు దూతలతో కూడ

పరలోకము నుండి అగ్నిజ్వాలలలో ప్రత్యక్షమై దేవుని నెరుగని వారికిని, మన ప్రభువైన యేసు సువార్తకు లోబడని వారికిని ప్రతిదండన చేయునని” చెప్పెను (2 థెస్స 1:7-9). మరికొంతమందేమో రక్షింపబడాలంటే సువార్తకు లోబడనక్కర లేదని, విశ్వాసముంటే చాలునని బోధిస్తారు. అందువలన వారు దేవునిచే పంపబడిన వారు కారని నేనెరుగుదును. ఏలయనగా దేవునిచే పంపబడినవాడు దేవుని మాటలనే పలుకును.

## దేవునిచే పంపబడినవారు దేవుని మాటలనే పలుకుదురు

దేవునిచే పంపబడినవాడగు పేతురు, పెంతెకోస్తునాడు ప్రజలకు “మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి” యని చెప్పెను (అపొ.కా.2:38). అయితే మతశాఖల బోధకులు నేడు అట్లు బోధించరు. గనుక వారు దేవునిచే పంపబడలేదని నేనెరుగుదును. దేవునిచే పంపబడినవాడు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రజలు బాప్తిస్మము పొందాలని చెప్పాడు. దేవునిచే పంపబడిన వ్యక్తి ఆయన మాటలనే పలుకుతాడు. ఏలయనగా దేవునిచే పంపబడిన వాడు దేవుని మాటలనే పలుకును (యోహాను 3:34).

సంఘము క్రీస్తు యొక్క శరీరమని పౌలు బోధించాడు (కొలస్స 1:18). ఆ ఒకే శరీరములో అనేకములైన అవయువములున్నాయని కూడా అతడు చెప్పాడు (1 కొరింథీ 12:20). సంఘము క్రీస్తు శరీరమైనందున, క్రీస్తుకు ఒకే ఒక్క శరీరమున్నందున, ఆయనకు ఒకే ఒక్క సంఘమున్నది. గాని మతశాఖల బోధకులైతే క్రీస్తుకు కొన్ని వందల శరీరములున్నాయని చెబుతారు. వందల కొలది శరీరములున్నాయని చెప్పేవారు. దేవునిచే పంపబడినవారు కారు. క్రీస్తుకు కనీసము రెండు శరీరాలున్నాయని ఎవడైనా చెబితే వాడు దేవునిచే పంపబడినవాడు కాదు. అట్టివారికేమి జరుగుతాది? గ్రుడ్డివాడు గ్రుడ్డివానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురని యేసు బోధించారు. అందువలన మనం జాగ్రత్తగా యుండి ఆయా ఆత్మలు (బోధలు) దేవుని సంబంధమైనవో కావో పరీక్షించాలి (1 యోహాను 1:4).


**- జాన్ హేరిస్**



# యెహోవాయే యేసుక్రీస్తు

## (Jesus is Jehovah)

***- Joshua Gootam***



యేసుక్రీస్తు దేవుడు కాదని కొందరు చెప్పుచుందురు. అయితే యేసుక్రీస్తు దేవుడని బైబిలు నొక్కి వక్కాణించు చున్నది. అయితే మనమధ్య ఒక మత శాఖ వారున్నారు. వారు ప్రతి యింటికి వెళ్ళి తమ మేగజైనులను, పుస్తకములను అమ్ముచూ, యేసుక్రీస్తు దేవుడు కాదని, ఆయన ఒక దూతయని, దేవునిచే సృష్టింపబడిన ఒక వ్యక్తియని, దేవుండ్లలో ఒక దేవుడని బోధించుటకు ప్రయత్నించెదరు. అయితే దీనిని గూర్చి బైబిలు ఏమి బోధించుచున్నది?

యెషయా 45:5లో, ‘‘నేను యెహోవాను, మరి ఏ దేవుడును లేడు. నేను తప్ప ఏ దేవుడును లేడు" అని చెప్పబడియున్నది. ఇంకొక మాటలో యెహోవాయే దేవుడని బైబిలు చెప్పుచున్నది. అయితే యోహాను సువార్త మొదటి అధ్యాయములో శరీరమును ధరించిన వాక్యము, అనగా యేసుక్రీస్తు దేవుడైయుండెను అని వ్రాయబడి యున్నది. యెహోవా తప్ప వేరొక దేవుడు లేనందున, అయితే యేసు దేవుడై యున్నందున, యెహోవాయే యేసు క్రీస్తయి యుండెనన్నమాట. ఇంకొక మాటలో దేవుడొక్కడే. అయినను దైవత్వములో ముగ్గురు మూర్తులున్నారు. వారు తండ్రియైన దేవుడు, యేసు అనబడి

శరీరము ధరించిన వాక్యమైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు. వీరు ముగ్గురు మూడు దేవుండ్లుగాక ఒకే దేవుడై యున్నారు. ఇంకొక మాటలో దేవదూత యెవడు దేవుడుకాదు. యెహోవాయే దేవుడు, ఆయనలో తండ్రి, వాక్యము, పరిశుద్ధాత్మలు ముగ్గురు ఏకమై యున్నారు.

యెషయా 7:14లో బైబిలు ఇట్లు చెప్పుచున్నది. "ఆలకించుడి, కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును". అయితే మత్తయి సువార్త మొదటి అధ్యాయములో యెషయా చేసిన ప్రవచనము యేసుక్రీస్తు యొక్క అద్భుత జననము ద్వారా నెరవేర్చబడుటను, ఇమ్మానుయేలను పేరు ఆయనకు పెట్టబడుటను మనము చూడగలము. ఇమ్మానుయేలు అను పదమునకు దేవుడు మనకు తోడు లేక దేవుడు మనతో యున్నాడని అర్థము (మత్తయి 1:22, 23). శరీర రూపకముగా దేవుడు మనతో యేసుక్రీస్తు వలె యున్నందునను, యెహోవా తప్ప మరి యే దేవుడు లేనందువలనను, యెహోవాయే యేసుక్రీస్తు వలె మన మధ్య నివసించెననుట యుక్తమే. అంటే యేసుక్రీస్తు దేవునిచే పంపబడిన ఒక దూత కాదు. ఆయన అనేక దేవుండ్లలో ఒక దేవుడు కాదు. యేసును, సర్వశక్తి మంతుడైన యెహోవాయును ఒక్కరే.

సర్వశక్తిమంతుడైన యెహోవాయే యేసుక్రీస్తని బోధించు అనేక వచనములు బైబిలులో యున్నవి : "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతియని వర్ణించ బడెను. బలవంతుడైన దేవుడను పదము యేసుక్రీస్తు యొక్క దైవత్వాన్ని ప్రకటించుచున్నది. యేసు ఒక దేవుడు కాదు గాని ఆయన సర్వశక్తిమంతుడైన ఒకే దేవుడు. ఆయన ఒక్కడే దేవుడు. అయినను త్రియేక దేవునిలో ఆయన ఒక మూర్తియై యున్నారు.

యెహోవా అను పదము కేవలము తండ్రియైన దేవునికే వర్తించునని మనము అనుకొనుచూ యుంటాము. అయితే క్రొత్త నిబంధనలోని యేసే పాత నిబంధనలో యెహోవాయని బైబిలు బోధించుచున్నది. ఈ సంగతిని ఇప్పుడు జాగ్రత్తగా పరిశీలించుదము.

యెషయా 40:3లో : "ఆలకించుడి, అడవిలో ఒకడు ప్రకటించుచున్నాడు. ఎట్లనగా – అరణ్యములో యెహోవాకు మార్గము సిద్ధపరచుడి. ఎడారిలో మా దేవుని రాజమార్గము సరాళము చేయుడి" యని వ్రాయబడియున్నది. అయితే క్రొత్త నిబంధనలో బాప్తిస్మమిచ్చు యోహాను యేసుక్రీస్తు మార్గమును సిద్ధపరచుటకు, ఆయన త్రోవలు సరాళము చేయుటకు

వచ్చెనని మత్తయి 3:1-3లలో మనము చదువగలము. యోహాను యేసుక్రీస్తు మార్గమును సిద్ధపరచెను. అందువలన యోహాను యేసుక్రీస్తు మార్గమును సిద్ధపరచెను. అందువలన యెహోవాకు మార్గమును సిద్ధపరచెను.

యెషయా 44:24లో, యెహోవానగు నేనే సమస్తమును జరిగించువాడను, నేనొకడనే ఆకాశమును విశాలపరచిన వాడను. నేను భూమిని పరచినవాడనని" ఆయన చెప్పెను. ఇంకొక మాటలో ఆయనయే సమస్తమునకు సృష్టికర్తయని యెహోవా సెలవిచ్చెను. అయితే క్రొత్త నిబంధనలో కొలస్స 1:15లో యేసుక్రీస్తు సర్వసృష్టికి అదిసంభూతుడై యున్నాడని చెప్పబడెను. గనుక సర్వమును సృష్టించి నట్టి యెహోవాయే యేసుక్రీస్తుయి యున్నారు.

యెషయా 43:11లో ''నేనే యెహోవాను, నేను తప్ప వేరొక రక్షకుడు లేడు" అని ఆయన ప్రకటించెను. అయితే క్రొత్త నిబంధనలో తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు అను పేరు పెట్టబడెనని మనము చదువగలము. యేసు అను శబ్దమునకు రక్షకుడని యర్థము (మత్తయి 1:21). మరల తీతు 2:13లో మహాదేవుడను మన రక్షకుడైన యేసుక్రీస్తు అని ఆయన వర్ణించబడెను. యెహోవా తప్ప వేరొక రక్షకుడు లేడు. అయితే యేసుక్రీస్తు రక్షకుడు. గనుక యెహోవాయే యేసుక్రీస్తని మనము గ్రహించుకొనవలెను.

యెషయా 45:6లో, "సైన్యముల కధిపతి యగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు. నేను మొదటివాడను, కడపటివాడను. నేను తప్ప ఏ దేవుడును లేడు" అని వ్రాయబడియుంటే, ప్రకటన 1:18లో యేసుప్రభువు "నేను మొదటి వాడను, కడపటివాడను, జీవించు వాడను, మృతుడునైతినిగాని ఇదిగో యుగయుగములు సజీవుడనైయున్నాను" అని ప్రకటించెను. గనుక మొదటి వాడును, కడపటివాడును అయిన యెహోవాయే యేసుక్రీస్తు.

నిర్గమ 3:14, 15లో "దేవుడు నేను ఉన్నవాడను అనువాడనై యున్నానని మోషేతో చెప్పెను. మరియు ఆయన వుండుననువాడు మీ యొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెను... నిరంతరము నా నామము ఇదే, తరతరములకు ఇది నా జ్ఞాపకార్థ నామము" అని చెప్పెను. అయితే క్రొత్త నిబంధనలో యోహాను 8:53లో "యేసు-అబ్రాహాము పుట్టక మునుపే నేనున్నానని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను''. ఇక్కడ తాను వుండుననువాడై (Except ye believe that I am) యున్నావని యేసు చెప్పెను. అందుకే యేసు "నేను ఆయనని మీరు విశ్వసించని యెడల (I am) మీరు మీ పాపములలోనే మరణింతురని''

యోహాను 8:24లో చెప్పెను. నిర్గమ 3వ అధ్యాయములోని ఉండుననువాడే యేసుక్రీస్తు. గనుక యేసుక్రీస్తే దేవుడని మనము విశ్వసించవలెను.

మనము చూచుకొనవలెనన్న ఇంకా అనేక వచనములున్నవిగాని, ఇంత వరకు మనము చూచిన లేఖనములు కనీసము రెండు సంగతులను నిరూపించుచున్నవి. అవేమంటే – 1) యేసుక్రీస్తు దేవుడై యున్నారు. ఆయన దైవత్వమును కలిగి యున్నారు. ఆయన నిత్యుడు. ఆయన నిత్యత్వము తండ్రియైన దేవునితో ఏకమైనట్టిది. 2) యెహోవా యను పరిశుద్ధనామము తండ్రియైన దేవునికెట్లు వర్తించునో అట్లే కుమారుడైన యేసుక్రీస్తుకు కూడ వర్తించును.

క్రైస్తవ్యము అంతయును యేసుక్రీస్తు యొక్క దైవత్వము మీదనే ఆధారపడి యున్నది. యేసుక్రీస్తు దేవుడు కాని యెడల క్రైస్తవ్యము యొక్క ప్రయోజనము లేనే లేదు. యేసుక్రీస్తు దేవుడు కాదని యెవడైనను బోధించుచున్న యెడల అతడు క్రైస్తవుడు కానేరడు. మత్తయి సువార్త 16వ అధ్యాయములో ఆయనను గూర్చి తన శిష్యులు ఏమనుకొనుచున్నారో యేసు తెలిసికొనగోరెను. అందుకు పేతురు – నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువని చెప్పెను. ఆ పునాది మీదనే తన సంఘమును కట్టుదునని యేసు వాగ్దానము చేసెను. దేవుని కుమారుడై యుండుట యనగా దేవునితో సమానత్వమును, దైవత్వమును కలిగియుండుటని యర్థము. గనుక యేసుక్రీస్తు దేవుడు కాని యెడల క్రైస్తవ్యమంతయు కూలిపోవును. క్రీస్తు సంఘమే లేకపోవును.

దైవత్వాన్ని గూర్చిన అంశము చాలా లోతైనది. నిజానికి మితజ్ఞానము గల మనము అమితజ్ఞుడైన దేవుని గూర్చిన మర్మములన్నిటిని గ్రహించుకొనుట అసాధ్యము. అయితే దేవుని గూర్చి మనమేమి తెలిసికొనవలెనో ఆయన మనకు విశదీకరించెను. గనుక విశ్వాసము వలన మనము వాటిని అంగీకరించవలెను (ద్వితీ 29:29).

మన పాపముల నుండి విముక్తులము కావలెనంటే యేసుక్రీస్తు దేవుడని, దేవుని కుమారుడని మనము విశ్వసించవలెనని ఆయన చెప్పుచున్నారు. మన పాపముల విషయమై మారుమనస్సు బొంది, పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెనని ఆయన కోరుచున్నారు. నీవట్లు చేసిన యెడల ఆయన నిన్ను రక్షించి, పరిశుద్ధాత్మ అను వరమును నీకనుగ్రహించి నిన్ను తన సంఘముతో చేర్చుకొనును. అప్పుడు యేసుక్రీస్తయిన యెహోవా నీ దేవుడును, నీ రక్షకుడును అగును.

**– జాషువా గూటం**

# యేసు దేవుడై యున్నారు

## (Jesus is God)

*- Jerry Bates*

దేవుడు తండ్రియై యున్నాడని అందరు అంగీకరింతురు. దైవత్వమును విశ్వసించు వారెవరైనను తండ్రియైన దేవుడు దేవుడని అంగీకరిస్తారు. అది వాస్తవమని మనం అంగీకరిస్తాము. అయితే యేసు దేవుడా? కాదా? యనునది ఇప్పుడు చూచుకొందాము.

### యేసు నిత్యుడు

యేసు యొక్క పూర్వపు ఉనికిని నిత్యత్వాన్ని సూచించు ఒక లేఖనము యెహాను 1:1. ''ఆది యందు వాక్యముండెను. వాక్యము దేవుని యొద్ద ఉండెను; వాక్యము దేవుడై యుండెను". వాక్యమునకు, దేవునికి యున్న ప్రత్యేకతను మనం గమనించగలము, ఏలయనగా వాక్యము దేవుని యొద్ద వుండెను. దేవుడు తనతో యుండెనని చెప్పుట అవివేకము. అయినను వాక్యము దేవుడై యుండెనని అనగా ఆయన దేవుడై యుండెనని మనము చూడగలము. అదే ప్రత్యేకతను మరల యోహాను 1:14లో మనము చూడగలము. ఆ వాక్యము శరీరధారియై యున్నట్లు అక్కడ చూడగలము. యిది క్రీస్తుకే సూచించు మాటయై యున్నది. 15వ వచనములో ఆయన నా కంటె ముందున్న వాడని బాప్తిస్మమిచ్చు యోహాను చెప్పుచున్నాడు. యోహాను కంటే యేసు ముందు నుండే యున్నవాడు. అయినను శారీరకంగా యోహాను పుట్టిన ఆరు నెలల తరువాత యేసు ఈ లోకంలో జన్మించెను.

**యోహాను 8:58లో** అబ్రాహాము పుట్టక మునుపే నేనున్నానని యేసు చెప్పెను. ఉన్నాను, ఉండుననువాడను అను పదము నిర్గమ 3:14-15లో, నిత్యము వుండు స్వయం సంభూతుడైన యెహోవా దేవుని గూర్చి వాడబడిన పదము. అబ్రాహాము పుట్టక ముందు నుండే యున్నవాడనని యేసు చెప్పుట మాత్రమే గాక, తండ్రియైన దేవునికి వర్తించు గుణమును తనకు ఆయన వర్తించుకొనెను. అట్లు స్వయం సంభూతుడైన దేవునితో తాను సమానుడనని ఆయన సంబోధించు కొనెను.

యేసు పరలోకము నుండి వచ్చెను. యోహాను 3:13లో యేసు నీ కొదేముతో మాట్లాడుచు, "పరలోకము నుండి దిగి వచ్చిన వాడే అనగా పరలోకములో వుండు మనుష్య కుమారుడే తప్ప

పరలోకమునకెక్కిపోయిన వాడెవడును లేడు" అని చెప్పెను. మనుష్య కుమారుడు అను పదమును యేసు తన్ను గూర్చియే పలికెను. గనుక ఆయన ఈ లోకమునకు రాక ముందు పరలోకమందున్న సజీవుడైన దేవుడనని తెలియజేసెను. యోహాను 6:51లో యేసు అట్టి మరియొక ప్రకటన చేసెను : "పరలోకము నుండి దిగి వచ్చిన జీవాహారము నేనే". తదుపరి యోహాను 6:62లో "ఆలాగైతే మనుష్య కుమారుడు మునుపు ఉన్న చోటునకు ఎక్కుట మీరు చూచిన యెడల ఏమందురు?" అని ఆయన పలికెను. యేసు మరణించి తిరిగి లేచిన తరువాత, ఆయన ఈ లోకమునకు రాక ముందున్న పరలోకమునకు ఎక్కి పోయెను.

మెస్సీయను గూర్చి యున్న 110వ దావీదు కీర్తనను యూదులందరు అంగీకరించారు. "ప్రభువు నా ప్రభువుతో సెలవిచ్చిన వాక్కు – నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయు వరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని" మొదటి వచనము చెప్పుచున్నది. మొదటి ప్రభువు తండ్రియైన దేవుడు. రెండవ ప్రభువు మెస్సీయ. గనుక పరిశుద్ధాత్మ వలన దావీదు అప్పటికింకను జన్మించని తన వంశకర్తను ''ప్రభువు'' అని పిలుచుచున్నాడు. అయితే ఈ మెస్సీయ దావీదు యొక్క ప్రభువును, తన వంశములో జన్మించినవాడును ఎట్లవుతాడు? ఈ కీర్తనను యేసు తనకు వర్తింపజేసుకొన్నారు. ''ఒకప్పుడు పరిసయ్యులు కూడియుండగా యేసు వారిని చూచి, "క్రీస్తును గూర్చి మీకేమి తోచుచున్నది? ఆయన ఎవని కుమారుడని అడిగెను. వారు ఆయన దావీదు కుమారుడని చెప్పిరి. అందుకాయన – ఆలాగైతే నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద ఉంచు వరకు నీవు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను అని దావీదు ఆయనను ప్రభువని యేల చెప్పుచున్నాడు? దావీదు ఆయనను ప్రభువని చెప్పిన యెడల ఆయన ఏలాగు అతనికి కుమారుడగును అని వారినడిగెను" (మత్తయి 22:41–45). గనుక యేసు మెస్సీయ అయితే ఆయన పూర్వము నుండి యున్న వాడైయుండాలి. ఇంకోమాటలో దేవుడై ఉండియుండాలి! మెస్సీయను గూర్చి యూదులు సరిగ గ్రహించనందున దానిని వారు గ్రహించలేకపోయిరి.

## దేవుని నామములు యేసుకు వర్తింపజేయబడ్డాయి

యెషయా 42:8లో "యెహోవాను నేనే, ఇదే నా నామము మరి ఎవనికిని నా మహిమను నేనిచ్చువాడను కాను" అని ఆయన పలికెను. పరిశుద్ధాత్మా వేశము వలన మత్తయి వ్రాస్తు యెషయా 40:3ను ఎత్తి చూపెను. అక్కడ యెహోవా నామమును యేసు క్రీస్తుకు అతడు వర్తింపజేసెను (మత్త 3:3), తీతు

2:13లో "మహాదేవుడును మన రక్షకుడైన యేసు క్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు మనము ఎదురు చూచుచుండ వలెనని" పౌలు హెచ్చరించాడు. యేసు మహా దేవుడని గమనించుము.

యేసు దేవుడని నిదానముగా చేయబడిన ప్రకటన యోహాను 20లో యున్నది. యేసు పునరుత్థానుడైన తరువాత తోమా తప్ప తన అపొస్తలులం దరికీ ప్రత్యక్షమాయెను. తాము యేసును చూచినట్లు శిష్యులు తోమాతో చెప్పగా, "నేనాయన చేతులలో మేకుల గురుతును చూచి నా వ్రేలు ఆ మేకుల గురుతులో పెట్టి నా చెయ్యి ఆయన ప్రక్కలో వుంచితేనే గాని నమ్మనే నమ్మనని" అతడు చెప్పెను (యోహాను 20:25). ఆ మరుసటి ఆదివారమున యేసు మరల తన శిష్యులకు కనబడెను. ఈ సారి తోమా కూడా వారితో ఉండెను. ఆయన "తోమాను చూచి, నీ వ్రేలు ఇటు చూచి నా చేతులు చూడుము; నీ చెయ్యి చాచి నా ప్రక్కలో ఉంచి అవిశ్వాసివి కాక విశ్వాసివై యుండుమని చెప్పెను. అందుకు తోమా ఆయనతో నా ప్రభువా, నా దేవా అనెను'' (యోహాను 20:26–28). ఈ సందర్భములో దేవుడు అను పదమునకు Theos అని వాడబడినది. అది యోహాను సువార్తలో పలుమారులు వాడబడెను. అది దేవునికి మాత్రమే వర్తించే పదము. గనుక తండ్రి ఎట్లో, కూమారుడైన యేసు కూడ అట్లే దేవుడని మనకు నిర్ధిష్టముగా ప్రకటింప బడినది.

యేసు అల్ఫాయు ఓమేగయునని పిలువబడెను. అనగా ఆయన ఆదియు అంతమునైయున్నాడు. గ్రీకు భాషలో అల్ఫా మొదటి అక్షరము, ఓమెగా ఆఖరి అక్షరము. యెషయా 44:6లో "సైన్యముల కధిపతియగు యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు, నేను మొదటివాడను కడపటివాడను. నేను తప్ప ఏ దేవుడును లేడు''. అయితే ప్రకటన 1:8లో "అల్ఫాయు ఓమెగయు నేనే, వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే అని సర్వాధికారియు దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు". తరువాత 1:18లో "నేను మొదటివాడను కడపటివాడను" అని యేసు యోహానుతో చెప్పెను. అదే పేరును ప్రకటన 22:12–13లో యేసుకు మరల వర్తింపజేయబడెను. ఈ పదములు యేసుకు, సర్వాధికారియైన దేవునికి వర్తింపజేయబడెను. గనుక సర్వాధికారి యైన దేవుడే యేసుక్రీస్తు. తండ్రియు, యేసుక్రీస్తును సర్వాధికారియైన దేవుడే, ఆదియు అంతమును వారే.

హెబ్రీ 5:9–10లో యేసు తనకు విధేయులైనవారికి నిత్యరక్షణకు కారకుడని చెప్పబడినది. వేరే యే నామమున రక్షణ లేదు (అపో.కా. 4:12). దేవుడు తప్ప మానవుల పాపములను ఎవడును క్షమించలేడు. తనకు జన్మించు

శిశువుకు యేసు అను పేరు పెట్టబడ వలెనని మరియకు తెలియజేయ బడెను. ఏలయనగా ఆయన తన ప్రజలను వారి పాపముల నుండి ఆయనే రక్షించును (మత్తయి 1:21). దేవుడు మాత్రమే చేయునవి క్రీస్తు చేయుచుండి నందున యేసుక్రీస్తు దైవ సమానుడు, దేవుడు. యేసు ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడని యర్థము. కొలస్స 2:9లో "దైవత్వము యొక్క సర్వ పరిపూర్ణత శరీరముగా క్రీస్తు నందు నివసించు చున్నది'' యని పౌలు ప్రకటించెను. ఇంకో మాటలో దేవునిలో ఏవైతో యున్నవో అవన్నీ క్రీస్తులో యుండెను. ఇంకో మాటలో తండ్రియైన దేవుని వలే క్రీస్తు కూడ సంపూర్ణముగా దేవుడే.

## దైవలక్షణములన్నీ యేసులో యుండెను.

దేవుడెట్లో, యేసుక్రీస్తు కూడ నిత్యుడే. యెషయా 9:6లో "ఏలయనగా మనకు శిశువు పుట్టెను. మనకు కుమారుడు అనుగ్రహింపబడెను. ఆయన భుజము మీద రాజ్యభారముండును. ఆశ్చర్య కరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్త యగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును'' అని యున్నది. ఈ పేర్లన్నియు లేఖనములలో దేవునికి వర్తింపజేయబడెను. హెబ్రీ 1:8లో "దేవా నీ సింహాసనము నిరంతరము నిలుచునది" యని చెప్పబడెను. కీర్తన 45 నిశితముగా దేవుని గూర్చి వ్రాయబడినది. మరియు కుమారుడు దేవదూతల కంటే శ్రేష్టుడని చెప్పబడినది. అట్లు యేసు దేవుడనే మరొక రుజువు మనము కలిగియున్నాము. ఏలయనగా ఆయన సమస్తమును సృజించినవాడు (కొలస్స 1:16-17).

యేసు సర్వశక్తుడని ప్రకటింపబడెను. దేవుని వాక్యము సమస్తము సృజించెనని యోహాను 1:3 చెప్పుచున్నది. దేవుడే సమస్తమును నిర్మించినవాడు (హెబ్రీ 3:4). యేసు సమస్తమును సృజించిన వాడు గనుక ఆయనే దేవుడు. ఇంకా కొలస్స 1:16లో "సర్వమును ఆయన యందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయనను బట్టియు సృజించబడెను. యేసు సమస్తమును సృజించెను. యేసు దేవుడై యున్నారు.

యేసు సమస్తమును ఎరిగియుండెను. "యేసు అందరినీ ఎరిగినవాడు గనుక ఆయన తన్ను వారి వశము చేసికొనలేదు. ఆయన మనుష్యుని అంతర్యమును ఎరిగినవాడు గనుక ఎవడును మనుష్యుని గూర్చి ఆయనకు సాక్ష్యమియ్యనక్కరలేదు" (యోహాను 2:24-25). దేవుడొక్కడు మాత్రమే మనుష్యుని అంతర్యము నెరిగినవాడు గనుక యేసు దేవుడని ప్రకటింపబడెను.

## దేవుని క్రియలు యేసుకు వర్తించును

యేసు 5000 మందికి ఆహారము

పెట్టిన తరువాత, జీవాహారము నేనే యని ప్రకటించెను (యోహాను 6:48, 51, 53-58). యేసు ఆత్మీయాహారమై మన ఆత్మలకు జీవమునిచ్చువాడైయున్నారు. మానవమాత్రుడు ఇట్లు చెప్పుకొనలేడు. యేసు పునరుత్థానమును జీవమును నేనే యని చెప్పి చనిపోయిన లాజరును బ్రదికించెను. అనగా జీవమునిచ్చు అధికారము ఆయన కలిగియుండెను. ''తండ్రి మృతులను ఏలాగు లేపి బ్రదికించునో ఆలాగే కుమారుడును తన కిష్టము వచ్చిన వారిని బ్రదికించును" (యోహాను 5:21). దేవుడొక్కడు మాత్రమే జీవమునియ్యగలడు. గనుక, యేసు జీవమునిచ్చినవాడు గనుక యేసు దేవుడైయున్నారు. తాను సబ్బాతుకు ప్రభువైయున్నానని యేసు ప్రకటించెను (మత్తయి 12:8). దేవుడే సబ్బాతునిచ్చెను గనుక సబ్బాతుకు ఆయనే ప్రభువై యున్నాడు.

పలుమారులు తాను దేవునితో సమానుడనని యేసు ప్రకటించెను. నేనును తండ్రియు ఏకమైయున్నామని ఆయన చెప్పెను (మత్తయి 10:30). అనగా దేవునికిచ్చే ఘనతను ఆయన పొందనర్హుడని ఆయన తెలియజేసెను. ఆయన చెప్పుకొను దానిని యూదులు విపులముగా గ్రహించుకొన్నారు. తాను దేవుడనని చెప్పుకొనుచున్నందున వారాయనను రాళ్లు రువ్వి చంపాలను కొన్నారు. యేసుకు తీర్పు తీర్చునప్పుడు ప్రధాన యాజకుడు, "నీవు దేవుని కుమారుడవైన క్రీస్తువైతే ఆ మాట మాతో చెప్పుమని" యేసును అడిగాడు (మత్తయి 26:63-64). ''నేనే''యని యేసు పలికెను.

పాపములు క్షమించు అధికారము తాను కలిగియున్నానని యేసు వక్కాణించెను. దేవుడు మాత్రమే పాపములు క్షమించగలడని అందరు ఎరుగుదురు. పక్షవాయువు గల వానిని స్వస్థపరచకముందు యేసు ''నీ పాపములు క్షమించబడియున్నవని చెప్పెను" (మార్కు 2:1-12). దేవుడు మాత్రమే ఈ మనుష్యుని స్వస్థపరచ గలడు. ఆయన వానిని స్వస్థపరచినా పాపములు క్షమించెను. ఈ యద్భుతము యేసును దేవుడని నిరూపించెను. ఆయన మనుష్యులందరికీ తీర్పు తీర్చువాడనని చెప్పుకొనెను. "తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపరచునట్లుగా అందరు కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించియున్నాడు'' (యోహాను 5:22).

## యేసు ఆరాధన నంగీకరించెను

యోహాను సువార్త 9వ అధ్యాయములో పుట్టుగ్రుడ్డివానిని యేసు స్వస్థపరచెను. వానికి చూపునను గ్రహించెను. తదుపరి యేసు వానిని కలిసికొని నీవు దేవుని కుమారుని యందు

విశ్వాసముంచుచున్నావా? యని అడిగెను. అందుకతడు ప్రభువా నేనాయన యందు విశ్వాసముంచుటకు ఆయన ఎవడని అడుగగా, యేసు నీవాయనను చూచుచున్నావు. నీతో మాటలాడుచున్నవాడు ఆయనే యనెను. అంతట వాడు ప్రభువా నేను విశ్వసించు చున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను (యోహాను 9:35-38). ఇటువంటి సందర్భమొకటి మత్తయి 14లో రికార్డు చేయబడెను. యేసు నీళ్ల మీద నడుచుచు రాత్రి వేళ శిష్యులు యున్న దోనె యొద్దకు రాగా, దోనెలో యున్నవారు నీవు నిజముగా దేవుని కుమారుడవని చెప్పి ఆయనకు మ్రొక్కిరి (మత్తయి 14:33).

యేసు ఈ మనుష్యుల ఆరాధనను అంగీకరించెను. ఆయన కేవలము మానవ మాత్రుడే అయితే నిష్ట గల యూదుడెవ్వడు ఆయనను ఆరాధించడు. దేవుడొక్కడు మాత్రమే ఆరాధనీయుడని యూదులందరు ఎరుగుదురు. ఆయన దేవుడు కాకపోతే ఆయన ఎన్నడు మానవుల ఆరాధనను అంగీకరించరు. సరిగదా యూదులు ఆయనకు మ్రొక్కరు.

దేవుడు ఆయన కుమారుడు ఆరాధింపబడవలెనని దూతలకాజ్ఞాపించినట్లు మనము చూడగలము. "మరియు ఆయన భూలోకమునకు ఆది సంభూతుని మరల రప్పించినప్పుడు దేవుని దూతలందరు ఆయనను ఆరాధించవలెనని (నమస్కారము చేయవలెనని) చెప్పుచున్నాడు" (హెబ్రీ 1:6). ఈ వచనము ద్వితీయోపదేశ కాండము 32:43, కీర్తన 97:7లో చెప్పబడినది. ఆదిసంభూతుడనగా దేవుని కుమారుడైన యేసుక్రీస్తు. దేవుడు కాని వానిని ఆరాధించుమని దేవుడు దూతలను ఎన్నడు ఆజ్ఞాపింపరు.

**ముగింపు**

యేసు దేవుడని బోధించు అనేక లేఖన భాగములను మనము ఇంకా చూపించవచ్చును. గాని యివి సరిపోవును. బైబిలును విశ్వసించు విజ్ఞత గల వాడెవడైనను యేసు తండ్రి వలె దేవుడైయున్నారని తప్పక విశ్వసించును.


**- జెర్రీ బేట్స్**



# క్రీస్తుతో పైకి

## (Up with Christ)

*- H to H*



**క్రీసు పైకెత్తబడెను :** (యోహాను 12:32-33). తాను సిలువపై మరణించ బోవుచున్నట్లు యేసు సూచించెను. "నేను భూమి మీద నుండి పైకెత్తబడినపుడు అందరిని నా యొద్దకు ఆకర్షించు కొందును". ఆయన ఎట్లు చనిపోబోవు చున్నాడో ముందుగనే యేసు ప్రభువు చెప్పినందున మన కొరకు మరణించ డానికి ఆయన ఇష్టపూర్వకముగా సంసిద్ధుడాయెను (యోహాను 10:17-18).

అరణ్యములో మోషే ఇత్తడి సర్పమును పైకెత్తెను. మరణకరమైన పాము కాటుకు లోనైనవారు బ్రదకాలంటే వారు సర్పము వైపు చూడవలెను. అట్లే పాపము నుండి మనం విముక్తి పొందాలంటే క్రీస్తు వైపు చూడవలెను (యోహాను 3:14-16;

సంఖ్యా 21:4-9; హెబ్రీ 12:1-2).

**క్రీస్తు లేపబడెను :** (అపొ.కా. 2:22-24). మరణము ఆయనను బంధించియుంచ లేనందున దేవుడు యేసును మరణ బంధకముల నుండి లేపెను (1కొరింథీ 15:17). క్రీస్తు లేపబడి యుండకపోతే మన విశ్వాసము వ్యర్థమే. సువార్త ప్రకటించుట వ్యర్థమే (1కొరింథీ 15:14). మనలను రక్షించు సువార్తలో క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానము ఇమిడియున్నవి (1కొరింథీ 15:1-4).

మృతులలో నుండి యేసు లేచినందున ఆయన మహిమా ప్రభావములతో దేవుని కుమారుడని నిరూపింపబడెను (రోమా 1:1-7). యేసు చనిపోయి మరల సజీవునిగా లేచినందున మరణముపై ఆయనకు అధికారమున్నది. మరణ బంధకములతో పీడింపబడిన వారందరిపై ఆయనకు అధికారమున్నది (ప్రక 1:17-18; యోహాను 5:28-29).

యేసు క్రీస్తు దేవుని మహిమ వలన మరణము నుండి తిరిగి లేచెను. మనం రక్షించబడవలెనంటే మనం ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును పాలుపొందవలెను (రోమా 6:4).

**క్రీస్తు పైకి కొనిపోబడెను :** (అపొ.కా. 1:9). ఆయన పునరుత్థానుడైన తరువాత యేసు పరలోకమునకు కొనపోబడెను. ఆయన ఆకాశ మేఘారూఢుడై ఆరోహణుడు కాగా పరలోకమందు రాజ్యాధికారము పొంది సింహాసనాసీనుడాయెను (దానియే 7:13-14).

ఆయన భూలోకమును విడిచిన తరువాత మాత్రమే పరిశుద్ధాత్మని పంపెను. ఆయన ఆత్మావేశము గల వాక్యమునను‌గ్రహించెను (యోహాను 16:7,13).

ఆయన పరలోకమునకు వెళ్లినందున యేసు ఇప్పుడు సంఘము యొక్క శిరస్సుగా పాలించుచున్నారు. సంఘములో యుంటేనే మనకు రక్షణ యున్నది (ఎఫెసీ 1:20-23).

**-హెచ్ టు హెచ్**



# సగమైనను చెప్పబడలేదు
## (The half has never been told)

***- Allen Webster***



షేబ దేశపు రాణి రాజైన సొలొమోనును దర్శించుటకు వేలకొలది మైళ్లు ప్రయాణించి వచ్చెను (1 రాజులు 10:1–13). రాజకీయ బంధము కొరకు గాని, యుద్ధ నివారణకు గాని, వ్యాపార సంబంధముల కొరకు గాని గాక కేవలము ఆసక్తిని బట్టి ఆమె అంత దూరము పయనించెను. సొలొమోనుకు కలిగిన కీర్తిని గూర్చియు, జ్ఞానమును గూర్చియు విని స్వయముగా అతని చూచి శోధించుటకు ఆసక్తి కలిగి ఆమె వచ్చెను. ఆమె గొప్ప పరివారముతోను, విస్తారమైన విలువగల బహుమతులతోను, బహు గూఢార్థము గల ప్రశ్నలతోను ఆమె అతని దర్శించెను.

ఆమె ప్రశ్నలకతడు జవాబిచ్చుటయే గాక, అతడు కట్టించిన మందిరమును, భోజన పదార్థములను, అతని ఉపచారులను వారి వస్త్రములను వగయిరాలన్నిటిని చూచి ఆమె విస్మయ మొందెను. “నేను వినిన దానిలో సగమైనను నాతో చెప్పబడలేదని” అతని యెుద్ద ఒప్పుకొనెను (1రాజులు 10:7).

మన చేతిలో యున్న బైబిలు గ్రంథము సత్యవాక్యము. అందున్న సత్యమును మనము వినియున్నను సగమైనను దానిలోనిది మనం వినియుండలేదు అని చివరకు ఒప్పుకొనకతప్పదు.

### దేవుని ప్రేమను గూర్చి సగమైనను చెప్పబడియుండలేదు

దేవుని ఆశ్చర్యప్రేమను గూర్చి అనేక పాఠములు, ప్రసంగములు వినియున్నాము, వ్యాసములు చదివియున్నాము. గాని ఎవరును దానిని పరిపూర్ణముగా మనకు వివరించలేదు. దేవుని ప్రేమ క్రీస్తు

ద్వారా మనకు జ్ఞానమునను(గహించును (ఎఫెసీ 3:8–11). దేవుడే నిరీక్షణ, దేవుడే విశ్వాసము అని బైబిలు ఎక్కడా చెప్పకపోయినను, "దేవుడు ప్రేమయై యున్నాడని" మాత్రము అది చెప్పుచున్నది (1యోహాను 4:8). అన్యజనుల ఊహాజనిత దేవుండ్లకు వేరుగా మన దేవుడున్నారు. ఆ దేవుండ్లు కామ, క్రోధ, మద మత్సరములను ప్రతిబింబించువారు.

మన అవుసరములను నెరవేర్చుట ద్వారా దేవుడు మనకు తన ప్రేమ చూపుచున్నారు (మత్తయి 5:45; 1:17). మనకు జీవిత భాగస్వాములను, బిడ్డలను, మిత్రులను అనుగ్రహించి దీవించి యున్నారు. మరియు అవసానకాల మందు ఆయన మనకు తన సహాయము ననుగ్రహించుచున్నారు (కీర్తన 46:1).

బైబిలులో అత్యంత ఆదరణీయమైన లేఖనము యోహాను 3:16. అది ఎందువలననో దిగువ గమనించుము.

దేవుడు – గొప్ప వ్యక్తి

లోకమును – గొప్ప ప్రజాసంఖ్య

ఎంతో ప్రేమించెను – అత్యంత భావోద్రేకము

కాగా ఆయన తన అద్వితీయ కుమారుని యందు – గొప్ప బహుమానము

విశ్వాసముంచు ప్రతివాడు – అత్యంత అవుసరము

నశింపక – గొప్ప ప్రమాదము

నిత్యజీవము పొందునట్లు ఆయనను గ్రహించెను – గొప్ప బహుమానము

దేవుని ప్రేమ యొక్క శ్రేష్టమైన నిర్ధారణ కల్వరియే (రోమా 5:8). సముద్రము జలములతో నిండియున్నట్లు పాపము భూమిపై ప్రబలియుండగా, నీ కొరకును నా కొరకును మరణించునట్లు తండ్రియైన దేవుడు యేసును పంపెను. అట్టి ప్రేమ మానవుని తలంపుల కతీతమైనది.

## క్రీస్తు యొక్క బలియాగము

వాక్చాతుర్యము గల వారనేకులు సిలువను మనకు వివరింపజూచారు. గాని వారిలో ఎవరు దానికి సమీపముగా రాలేకపోయారు. సిలువను మించిన ప్రసంగ వేదిక లేదు. దానిపై వ్రేలాడిన బోధకుని మించినవాడెవడును లేదు. "తండ్రీ వీరేమిచేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుము'' అను వర్తమానమునకు మించినది యేదీ లేదు (లూకా 23:34).

ఏదెను వనము నుండి కల్వరి సిలువ వరకు ఎర్రని రక్తపు చారల బలి మనకగు పడును. అయినను యేసు యొక్క అర్పణతో పోల్చదగినది యేదీలేదు (యోహాను 1:29). నాతో కలిసి కల్వరి యొద్దకు రండి (లూకా 23:33). ఆ

గుంపులో నిలబడియుండండి, మీ కన్నులు తెరచిచూడండి.

**ఆయన పాదములు చూడుము :** గ్రామ గ్రామములకు తిరిగి దేవుని సువార్తమానము నందించిన ఆ పాదములు ఇప్పుడు వాటిలో దిగగొట్టబడిన మేకుల వలన వికృతాకార మయ్యాయి.

**ఇంకా పైకి చూడు :** వస్త్రహీనుడుగా ఆయన సిలువపై వ్రేలాడదీయబడ్డాడు. ఆయన అవమానమును అపనిందను మన కొరకు భరించారు **(హెబ్రీ 12:2)**.

**మరలా చూడు :** కొరడా దెబ్బల నుండి కారుచున్న రక్తమును వీక్షించుము. ఊపిరి పీల్చుకొను ప్రతిసారి ఆ గాయముల బాధ మరింత ఎక్కువగు చున్నది.

**ఆయన చేతులు చూడుము :** గ్రుడ్డి వారికి చూపును, కుంటివారికి కాళ్లను, కుష్ఠ రోగులకు స్వస్థతను ఇచ్చిన ఆ చేతులు ఇప్పుడు సిలువకు మేకులతో అతుకబడ్డాయి.

**ఆయన తల మీదనున్న ముళ్ల కిరీటము చూడు :** పదునైన ముళ్లు ఆయన తల నుండి నుదుటి వరకు దిగుచు పై నుండి కారుచున్న రక్తమును చూడు.

**ఆయన కళ్లు చూడు :** ఒకప్పుడు ప్రేమతో ప్రకాశించిన కళ్లు ఇప్పుడు గొప్ప బాధతో కుమిలిపోవుచు బాష్ప బిందువు లతో తడిచియున్నవి.

తనను విడిపించుమని యేసు కోరిన యెడల వేలకొలది దూతలను తండ్రియైన దేవుడు పంపును. గాని మనము నిత్యము జీవించులాగున ఆయన సిలువపై ఆరు గంటల పాటు ఘోరబాధననుభవించారు (యెషయా 53:5-6).

## రక్షణ విలువ

బాహ్యంగా, క్రీస్తు సంఘ సభ్యత్వము అంత ప్రాముఖ్యము కాదని అనుకొంటాము. గాని అంతరంగికముగా అది అత్యంత ప్రాముఖ్యము. అది మనుష్యుని కనుగ్రహించబడిన గొప్ప తరుణము (1యోహాను 3:1). తాను రక్షించినవారిని దేవుడు సంఘముతో చేర్చును గనుక, రక్షింపబడినవారు మాత్రవే అందు సభ్యులగుదురు (అపొ.కా. 2:38,41,47). క్రైస్తవులు క్రీస్తు సంఘ సభ్యులగుటకు తమ ప్రాణములను సహా కోల్పోవుటకు సిద్ధపడి యుందురు.

ఈ పాఠమును నేర్పుటకు యేసు రెండు ఉపమానములను బోధించారు. రక్షణ కొరకు మనం దేనినైనా కోల్పోవ వచ్చును. మొదటిది ఒకడు దాచబడిన ధనము గల పొలమును చూస్తాడు. అతడు తన ఆస్థినంతటిని అమ్మి ఆ పొలమును స్వాధీనము చేసికొంటాడు (మత్తయి 13:44). రెండవది ముత్యముల

వ్యాపారి అత్యంత విలువైన ముత్యమును కనుగొని తనకున్నదంతయు అమ్మి ఆ గొప్ప విలువైన ముత్యమును స్వాధీనము చేసికొంటాడు (మత్తయి 13:45–46).

వారి వలె మనం ప్రశస్తమైన దానిని కనుగొనినప్పుడు దానిని గుర్తించ గలగాలి. మొదటివాడు సంపదను వెదుకలేదు గాని దానిని కనుగొన్నాడు, గుర్తించాడు. రెండవవాడు దానిని వెదికాడు, కనుగొన్నాడు. తనకున్న దంతయు దాని కొరకు ఇచ్చుటకు వెనుకాడలేదు.

అయితే ఈనాడు ఎంతమంది దేవుని ఆరాధనకు క్రమముగా వెళ్లుచున్నారు? ఉచితముగా అనుగ్రహింపబడుచున్న రక్షణను ఎంత మంది స్వీకరించు చున్నారు?

## క్రైస్తవ ఆనందము

చెప్పనశక్యమైన సంతోషమును గూర్చి పేతురు చెప్పాడు (1పేతురు 1:8). నిత్య సంతోషమును గూర్చి పౌలు చెప్పాడు (ఫిలిప్పీ 4:4–7). సమృద్ధియైన జీవమును గూర్చి యేసు చెప్పారు (యోహాను 10:10). క్రొత్తగా క్రైస్తవులైన వారు సంతోషముతో నూతన జీవితంలో ప్రవేశిస్తారు (అపొ.కా. 8:35–39; 16:30–34). వారు దేవుని కృపను ఎల్లవేళలా పొందుదురు (రోమా 5:2). దేవుడు వారి ప్రార్ధనలను వినును (యోహాను 16:21–24). మరియు వారి విన్నపములను నెరవేర్చును (1యోహాను 5:14–15). దేవుడు వారి పక్షమున పోరాడునన్న నమ్మకముతో వారు ఉత్సహించుదురు (కీర్తన 5:11–12). మరియు మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగునని వారెరుగుదురు (రోమా 8:28).

దేవుని కృపను గూర్చి అవిశ్వాసికి చెప్పుట ఒక గ్రుడ్డివానికి సూర్యోదయ మును వర్ణించుటతో సమానము. షేబ దేశపు రాణి వలె వారెన్నడు పూర్తిగ గ్రహించుకోలేక పోవచ్చును. ఇహలోక సంపదను ఆర్జించినవాడు చనిపోయే వరకు తానెంత బీదవాడో ఎరుగడు.

బహు బీదవాడైన క్రైస్తవుడు ప్రపంచ ధనికులలో ఒకడు ఏలయనగా "శరీర సంబంధమైన సాధకము కొంతమట్టుకే ప్రయోజనకరమగును గాని దైవభక్తి ఇప్పటి జీవము విషయములలోను రాబోవు జీవ విషయములలోను వాగ్ధానముతో కూడిన దైనందున అది అన్ని విషయములలోను ప్రయోజనకర మవును" (1తిమోతి 4:8).

క్రైస్తవులు తమ పాపములు క్షమింప బడిన రీతిని గూర్చి వెనుకకు తిరిగి జ్ఞాపకముంచుకొందురు (అపొ.కా. 2:38). సంతోష హృదయముతో చుట్టు కలియజూతురు (తీతు 2:12). మరియు వాడబారనిదియు నిష్కళంకములైన స్వాస్థ్యము కొరకు ఎదురుచూచుదురు

(1పేతురు 1:3–10).

## నరకాగ్ని యొక్క తీవ్రత

నరకము ఒక భయంకర ప్రదేశము. సాతాను కొరకు దేవుడు దానిని సృజించారు. “అపవాదికిని వాని దూతలకును సిద్ధపరచబడిన నిత్యాగ్ని” యని యేసు దానిని వర్ణించారు (మత్తయి 25:41). ఆ యగ్ని ఎన్నడు ఆరిపోదు. అగ్ని గంధకములతో మండు అగ్ని గుండము అది.

అది రెండవ మరణము (ప్రక 20:14). ఈ లోకములో జన్మించినవాడు ఎన్నడు క్రీస్తు రాజ్యమైన సంఘములో ప్రవేశించకుంటే అట్టివాడు భౌతిక మరణము, ఆత్మీయ మరణము పొందును. అదే నిత్య నరకము. ఈ లోకములో జన్మించినవాడు ఆత్మీయముగా తిరిగి జన్మిస్తే వానికి రెండవ మరణము సంభవించదు.

## పరలోక సౌందర్యము

ఒక క్రైస్తవుడు పరలోకము చేరుకొని దాని సౌందర్యాన్ని తిలకించినప్పుడు ఆశ్చర్యపోవును. మా బోధకుడు పరలోకాన్ని గూర్చి కావలసినదాని కంటే ఎక్కువే చెప్పాడనుకొన్నాను గాని దానిలో సగమైనను అతడు చెప్పలేదనుకొనును.

పరలోక గుమ్మములు ముత్యములు, వీధులు సువర్ణమయము. దూతలు అక్కడ పాడుచుందురు, పరిశుద్ధులు మాత్రమే అక్కడ నివసింతురు. అది దేవుని ఆలయము. సృష్టికర్త దానిని చేసారు. ఈ లోక రక్షకుడే దాని యొక్క వెలుగు. జీవాహారమే దాని ఆహారము. జీవ జలములు అక్కడ తృష్ణ తీర్చును.

అక్కడ దేవుడు ప్రతి వాని బాష్ప బిందువును తుడిచివేయును. మరణము అక్కడ ఉండదు. దుఃఖమైనను, ఏడ్పైనను వేదనయైనను ఇక వుండదు (ప్రక 21:4). “రాత్రి యికనెన్నడు ఉండదు; దీపకాంతియైనను సూర్యకాంతియైనను వానికక్కర లేదు. దేవుడైన ప్రభువే వారి మీద ప్రకాశించును” (ప్రక 22:5).


దాని పునాదులు అమూల్యమైన నానా విధ రత్నములు. సూర్యకాంతము, నీలము, యమునారాయి, పచ్చ, వైడూర్యము, కెంపు, సువర్ణరత్నము, గోమేధికము, పుష్యరాగము, సువర్ణల సునీయము, పద్మరాగము, సుగంధము అను రత్నములు అవి.

పరలోకానందము ఒక వారము, నెల లేక సంవత్సరము మాత్రమే కాదు. అది నిత్యము వుండును. (మత్తయి 25:46; యోహాను 6:47; 11:25; 14:1–3). మానవ మేధస్సుకు వర్ణనాతీతమైన ప్రదేశము, పరలోకము. దానిని గూర్చి సగమైనను చెప్పబడలేదు. దానిలో ప్రవేశించుట నీకును సాధ్యమే. షేబ దేశపు రాణి వలె దానిని వచ్చి చూడుము.

**– అలెన్ వెబ్‌స్టర్**

# మన ప్రభువు యొక్క త్రివిధ పాత్రలు
# (The Threefold Office of Our Lord)

*- Rodney Nulph*



యేసు క్రీస్తు నిజముగా మానవుడే గాని మానవుని కంటే ఎంతో అధికుడు. యేసు సంపూర్ణ మానవుడు, సంపూర్ణ దేవుడు. ఈ దైవ మానవత్వ మిళితము అసాధారణము. యేసు ప్రభువు యొక్క వ్యక్తిత్వములోను, క్రియలలోను కూడ ఈ రెండు తత్వములు సంపూర్ణముగా విశదమగుచుండును. ఆయన దేవుడై యుండియు మన కొరకు మానవావతార మెత్తినందున మానవునికి దేవునికి మధ్య ఏర్పడిన అగాధమును పూడ్చివేయుటకు ఆయన ఒక్కడు మాత్రమే సమర్థుడు. యేసు ప్రభువు ప్రవక్తగాను, యాజకుని గాను, రాజుగాను యుండి ఈ మూడు పాత్రలను సమర్థవంతముగా నెరవేర్చెను. దేవుని తరపున ప్రవక్తలు పలికిరి, యాజకులు మాత్రమే దేవునికి బలుల నర్పించిరి మరియు రాజులు మాత్రమే

దేవుని దరపున ఏలుబడి చేసిరి.

## ప్రవక్తగా క్రీస్తు

దేవుని ప్రవక్త దేవుని బయులుపరచును, దేవుని కొరకు పలుకును మరియు దేవుని సత్యములను ప్రజలకు బయులుపరచును. దేవుని ప్రవక్తలు ప్రస్తుతమును, భవిష్యత్తును దేవుని తరపున బయలుపరచిరి. యేసు తండ్రియైన దేవుని బయలుపరచుటలో ఈ పనిని సంపూర్తిగా నెరవేర్చెను (మత్తయి 11:27). దేవుని చిత్తమును పూర్తిగా బయలుపరచెను (యోహాను 8:28; 12:49-50). ఒకానొక దినమందు మోషే యొక్క మాటలు నిరర్థకములగునని, మోషే వంటి ప్రవక్త వచ్చునని ప్రజలందరు ఆయన మాటలు వినవలెనని దేవుడు మోషేకును, అతని ద్వారా ప్రజలకును తెలియజేసారు (ద్వితీ 18:15). అనేక సంవత్సరముల తరువాత ఆ ప్రవక్త యేసుక్రీస్తేయని పరిశుద్ధాత్ముడు పేతురు ద్వారా బయులు పరచెను (అపొ.కా. 3:22-23). అంతే గాకుండా యేసు తన్ను తానే ప్రవక్తగా చెప్పుకొన్నారు (మత్తయి 13:57-58; లూకా 13:33). నిజముగా యేసు ప్రవచించిన రీతిగా ఏ ప్రవక్తయు ప్రకటించలేదు (యోహాను 7:46).

## యాజకునిగా క్రీస్తు

ప్రజల పాప పరిహారము నిమిత్తము యాజకులు మానవునికి బదులుగా దేవునికి బలులనర్పించేవారు. అయితే ప్రతి యాజకుడు మొదట తన కొరకు తదుపరి ప్రజల కొరకు బలులనర్పించ వలసి వచ్చినది. యేసు విషయంలో అట్లు కాదు (హెబ్రీ 4:15; 7:27). యేసు మానవులందరికీ ఒక్కసారే బలి అర్పించెను. అదే ఆఖరి బలియాగము! మన ప్రధాన యాజకునిగా యేసు మనకును దేవునికిని మధ్యవర్తిగా నిలిచి యున్నారు (1తిమో 2:5). ప్రవక్తయు యాజకుడును కూడ దేవునికి పాపియైన మానవునికి మధ్య నిలిచియున్నవాడని మనం చెప్పవచ్చును. ప్రవక్తయైతే దేవుని మాటలను పై నుండి మానవునికి తెలియ జేసేవాడు. యాజకుడైతే మానవుని బలులను క్రింది నుండి పైకి దేవునికి అర్పించేవాడు. గనుక దేవుని వాక్యమును యేసు మానవులకు అందించారు. గనుక ఆయన ప్రవక్త. మరియు ప్రజలందరి దరపున ఆయనే బలియాయెను. గనుక ఆయన ప్రధాన యాజకుడయ్యారు.

## రాజువలె క్రీస్తు

ఒక జనాంగము మీద ఏలుబడి చేయు అధికారము గల వాడు రాజు. పరిశుద్ధ లేఖనముల యందంతటిలోను యేసుక్రీస్తు రాజుగా పిలువబడ్డారు. మెస్సీయను గూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ వాస్తవమును వక్కాణించారు (యెషయా 9:6-7). ప్రవక్తయైన దానియేలు ద్వారా యేసుక్రీస్తు తన రాజ్యముపై రాజుగా ఏలునని దేవుడు



ప్రవచించారు (దాని 7:14). యేసు జన్మించగా ఆయనను వెదకుచు వచ్చిన తూర్పు దేశపు జ్ఞానులు "యూదుల రాజుగా పుట్టినవానిని" కనుగొనవచ్చిరి (మత్తయి 2:2–3). పిలాతు యెదుట ఈ వాస్తవాన్ని యేసు తానే ఉద్ఘాటించారు. "యేసు అధిపతి యెదుట నిలిచెను. అప్పుడు అధిపతి యూదుల రాజువు నీవేనా? అని ఆయనను అడుగగా యేసు అతని చూచి, నీవన్నట్టే అనెను" (మత్తయి 27:11).

యేసు యొక్క రాజరికము అనేక సంగతులను ఉద్ఘాటించుచున్నది. మొదటిగా ఆయనకొక రాజ్యమున్నది. అదే సంఘము (మత్తయి 16:18–19; కొలస్స 1:13). రెండవదిగా ఏలుబడి చేయుటకు, తీర్పు తీర్చుటకు ఆయనకు అధికారమున్నది (అపొ.కా. 17:31; ప్రకటన 19:11). మూడవదిగా ఆయన అన్నిటికంటె పైన వున్నవాడు (కొలస్స 1:18). అందువలననే ఆయన "శ్రీమంతుడును, అద్వితీయుడును, సర్వాధిపతియునని" పౌలు ఆయనను గూర్చి చెప్పెను (1తిమో 6:15).

మెస్సీయ ఈ లోకంలో యుండగానే అనేక రీతులుగా ఆయన పని సంపూర్తి యాయెను. అయినను యేసు తన సంఘములోను, ఆయన సృష్టిలోను ఇంకా పని చేయుచునేయున్నారు (కొలస్స 1:13–18). ప్రవక్తవలె యేసు తన వాక్యముతో మానవాళితో మాట్లాడి యున్నారు. యాజకునిగా ఆయన మానవాళి కొరకు బలి అయ్యారు (హెబ్రీ 9:12; ప్రకటన 5:9). రాజుగా యేసు తన నిత్య రాజ్యముపై పాలన సాగించుచున్నారు. అదే ఆయన సంఘము. అది నిస్సందేహము. ఆయన మానవుడే గాని మానవుని కంటే ఎంతో అధికుడు. ఆయన ప్రవక్త, యాజకుడు మరియు రాజులకు రాజు!

**– రాడ్నీ నల్ఫ్**

# దేవుని గ్రంధాలయము

## (God's Library)

*- Mike Benson*




దేవునికి అన్నీ తెలుసు. కాబట్టి ఆయన చదువు వారని చెప్పుటలో కొంత మట్టుకు మనకు ఆశ్చర్యం కలుగవచ్చును (కొలస్స 2:3; 2దినవృ 16:9). ఆయనకున్న గ్రంధాలయము బ్రహ్మాండ మైనది. దానిలోని ప్రతి ప్రతిని ఆయన సునిశితముగా పఠించును. సర్వశక్తుడు గ్రంధముల కర్తయేగాక కడు జాగ్రత్తగా చదువును. అందువలన ప్రతి పేజీలో యున్న ప్రతి సంగతిని గూర్చి ఆయనకు పరిచయమున్నది.

అయితే దేవుని గ్రంధాలయములో ఎటువంటి గ్రంధములుంటాయి యని నీవడుగ వచ్చును. దిగువ అత్యంత ప్రసిద్ధమైన గ్రంధముల జాబితా ఇయ్యబడి యున్నది.

### బైబిలు

దేవుని గ్రంధాలయములో యున్న అత్యంత ఆసక్తికరమైన గ్రంధము ఆయన వ్రాసినదే (1 కొరింధీ 2:12; 2 తిమోతి 3:16; 2 పేతురు 1:20-21). దానిని ఆయనే 1600 సంవత్సరముల కాలంలో వ్రాయించారు. బైబిలు గ్రంధము ప్రతి యేటా అసంఖ్యాకముగా అమ్ముడగు చున్నది. మరియే యితర గ్రంధము లేనంతగా అనేక భాషలలోనికి తర్జుమా చేయబడియున్నది. నిజానికి దానికదే ఒక గ్రంధాలయమైయున్నది. అది ఒకే

గ్రంథమైనను అందు 66 పుస్తకములున్నవి.

"దేవుని గ్రంథములో దేవుని మనస్సు, మానవుని స్థితి, రక్షణ మార్గము, పాపుల వినాశము, విశ్వాసుల సంతోషము ఇమిడి యున్నవి. దాని ఉపదేశములు పవిత్రమైనవి. దాని కట్టడలు పాటించ దగినవి. దాని చరిత్ర సత్యమైనది. దాని తీర్మానములు మార్పుజెందనివి. జ్ఞానివై యుండుటకు దానిని చదువుము. క్షేమముగా యుండుటకై దానిని నమ్ముము. పరిశుద్ధుడవైయుండుటకు దానిని అభ్యసింపుము. నిన్ను నడిపించుటకు వెలుగును, బలపరచుటకు ఆహారమును, ప్రోత్సాహపరచుటకు ఆదరణయు దానిలో కలవు.

"అది ప్రయాణీకుని పటము, యాత్రికుని కర్ర, నావికుని దిక్సూచి, సైనికుని ఖడ్గము వంటిది. క్రైస్తవునికది దేవుని నిబంధన. దానిలో పరదైసు తిరిగి సంపాదింపబడుటయు, పరలోక ద్వారములు తెరువబడుటయు చూడగలము.

"క్రీస్తే దాని అద్భుత అంశము. మానవుని బాగు చేయుటయే దాని గురి. దేవుని మహిమపరచుటయే దాని ముఖ్యాంశము. దానితో మనస్సును నింపుకొనవలెను, హృదయమునది ఏలవలెను. పాదములను నడిపించవలెను. దానిని పలుమారులు నిదానముగను, ప్రార్థన పూర్వకముగను చదువుము. అది ఐశ్వర్యపు గని. మహిమతో నిండిన పరదైసు, ఆనంద ప్రవాహమునకు నిలయము. నీవు జీవించుచున్నపుడే అది నీకియ్యబడినది.

"తీర్పు సమయమున అది విప్పబడును, నిరంతరము జ్ఞాపకము చేసికొనబడును. అది మహా గొప్ప బాధ్యతకు సంబంధించినది. మంచి పని వానికి తగిన బహుమానము నను గ్రహించును. దానియందున్న పవిత్ర వాక్కులను చులకనగా చూచినవానిని శిక్షకు పాత్రునిగా చేయును.

అంత్యదినమందు దేవుడు ఈ గ్రంథమును తెరచునను సంగతి గమనించదగినది. మరియు దానివలననే అందరికీ తీర్పు తీర్చును (కీర్తన 119:172; యోహాను 8:32; 12:48; 17:17; అపొ.కా. 17:3; రోమా 2:16). "తీర్పు పొందబోవు వారికి తగినట్టుగా మాట్లాడుడి; ఆలాగుననే ప్రవర్తించుడి" (యాకోబు 2:12).

## అకౌంటు పుస్తకములు

దేవుని గ్రంథాలయములో మూడు సంపుటిలు కలవు. వాటిలో ఈ భూమి మీద ఉద్భవించిన ప్రతి మానవుని లెక్క లిఖింపబడియున్నది. "గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగించవలెను" (రోమా 14:12; మత్తయి 12:36; 1పేతురు 4:5).

మొదటి సంపుటిలో మన క్రియలు లిఖింపబడియుండును. మరణించిన ప్రతి

వానికి తన క్రియల చొప్పున తీర్పు తీర్చబడును (ప్రకట 20:12-14; మత్తయి 16:27; రోమా 2:6; 2కొరింథీ 5:10; యోహాను 2:12; యూదా 1:14-15; ప్రక 2:23; 22:12).

రెండవ సంపుటిలో మనమాడిన మాటలు లిఖించబడియుండును. "నేను మీతో చెప్పునదేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్ప వలసియుండును" (మత్తయి 12:36; యాకోబు 2:12; యూదా 14-15).

మూడవ సంపుటిలో మన రహస్యములు లిఖించబడియుండును. "గూఢమైన ప్రతియంశమును గూర్చి దేవుడు విమర్శ చేయునపుడు ఆయన ప్రతి క్రియను అది మంచిదేగాని, చెడ్డదే గాని తీర్పులోనికి తెచ్చును" (ప్రసంగి 12:14; రోమా 2:16; 1కొరింథీ 4:5; ప్రక 2:2).

మనలో ప్రతివాడు తన జీవిత చరిత్రను వ్రాయుచున్నాడు. మరియు మనమేమి వ్రాయుచున్నామో దానిని దేవుడెరుగును (కీర్తన 1:6; 44:21; 94:11; లూకా 16:15). "నేను నడుచు మార్గము ఆయనకు తెలియును" (యోబు 23:10).

## జీవగ్రంథము

ఈ గ్రంథమును గూర్చి క్రొత్త నిబంధనలో ఏడు మారులు చెప్పబడినది. ఫిలిప్పీ పత్రికలో ఒక మారును (ఫిలిప్పీ 4:3), ప్రకటన గ్రంథములో ఆరు మారులును చెప్పబడియున్నది (ప్రకటన 3:5; 13:8; 17:8; 20:12,15; 21:27; 22:19). పాత నిబంధనలో కూడ దానిని గూర్చి సంబోధింపబడినది (నిర్గమ 32:32; కీర్తన 69:28; యెషయా 4:3; దానియేలు 12:1; మలాకీ 3:16). అది యూదులు తమ వంశావళిని గూర్చిన గ్రంథము యొక్క జ్ఞాపకార్థ గ్రంథమైనట్టున్నది (నెహెమ్యా 7:5, 64; 12:22-23; యోష 4:3; యెహెజ్కే 13:9). ఒకడు జీవించునంత కాలము అతని పేరు ఈ గ్రంథములో యుండును. గాని అతడు మరణించిన తరువాత అతని పేరు దాని నుండి తొలగించబడును. అదేవిధముగా జీవగ్రంథము దేవుని నీతిమంతుల పట్టికయైయున్నది. ఆయన యొక్క కృపను పొందినవారి విశిష్టమైన పట్టిక అది. దేవుని కుటుంబములోనికి మనము జన్మించినపుడు మన పేర్లు అందులో చేర్చబడతాయి. ఆయన స్వాస్థ్యమును మనం నిరాకరింపనంత కాలము మన పేర్లు అందులోనే ఉంటాయి (ప్రకటన 3:5).

దేవుడు గ్రంథ పిపాసియని మనం చెప్పవచ్చును. ఆయన ఉదాహరణను మనం పాటించిన యెడల మనకు మేలు (ప్రక 1:3).

**- మైక్ బెన్సన్**

# బైబిలు ఎందు నిమిత్తము వ్రాయబడెను? - 2
## (Why was the Bible Written?)

***- Joshua Gootam***

బైబిలు గ్రంథము మనకు నిజదేవుని గూర్చియు, నిజ రక్షకుని గూర్చియు, మానవుని గూర్చియు బలయలుపరచు నిమిత్తము వ్రాయబడెనని ఇదివరకే తెలిసికొనియున్నాము. బైబిలు గ్రంథము మనకు లేనియెడల మోక్ష మార్గమును మనము ఎరుగకపోదుము. అది మానవుని బయలుపరచు నిమిత్తము వ్రాయబడెను గనుక అది పాపమును బయలుపరుచుచున్నది. పాపమనగా ఏమిటో, పాపము వలన మానవుడు దేవుని నుండి ఎట్లు వేరుచేయబడెనో బైబిలు బోధించుచున్నది. "రక్షింపనేరక యుండునట్లు, యెహోవా హస్తము కురుచకాలేదు. విననేరక యుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును, మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగు పరచెను. గనుక ఆయన ఆలకింప కున్నాడు" అని యెషయా 59:1-2లో వ్రాయబడెను. సృష్టికర్త యైన దేవుని నుండి పాపము వలన మానవుడు వేరుచేయబడెను.

బైబిలు లేని యెడల పాపము యొక్క నిజస్థితిని మనము అర్థము చేసికొన లేము. మన పాపములు మనకును, దేవునికిని అడ్డుగోడవలె యుండెనను సంగతిని మనము ఎరుగము. "కాబట్టి యేమందుము? ధర్మశాస్త్రము పాప మాయెనా? అట్లనరాదు. ధర్మశాస్త్రము వలననేగాని పాపమనగా ఎట్టిదో నాకు తెలియకపోవును. ఆశింపవద్దని ధర్మశాస్త్రము చెప్పని యెడల దురాశ యన ఎట్టిదో నాకు తెలియకపోవును" అని అపొ.పౌలు రోమా 7:7లో వ్రాసెను. ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది యని అతడు చెప్పెను (రోమా 3:20).

**పాపమనగా ఏమిటి?** అపొ. యోహాను దానిని క్లుప్తముగా ఇట్లు నిర్వచించెను : "పాపము చేయు ప్రతివాడును ఆజ్ఞను అతిక్రమించును; ఆజ్ఞాతిక్రమమే పాపము" (1యోహాను 3:4). దేవుని ఆజ్ఞను ఉల్లంఘించుట లేక అతిక్రమించుటయే పాపము. మానవునికి మేలైనది ఏదో దేవుడెరుగును. అందువలన ఆ మేలైన మార్గమునందు మానవుడు నడుచుకొనునట్లు దేవుడు ఆజ్ఞల నిచ్చెను. అయితే మానవుడు తన స్వేచ్ఛను వినియోగించి దేవుని ఆజ్ఞలను

ఉల్లంఘించును. అది పాపము, "ఏలయనగా ధర్మశాస్త్రము లేని యెడల అతిక్రమము లేకపోవును" అని పౌలు చెప్పెను (రోమా 4:15). "సకల దుర్నీతియు పాపము" అని యోహాను మరల వ్రాసెను (1 యోహాను 5:17).

పాపమనగా దేవుడు నిషేధించిన దానిని చేయుట మాత్రమేగాక ఆయన చెప్పినది చేయకపోవుటయు కూడ పాపము అని దైవవేదము బోధించు చున్నది. భక్తుడైన యాకోబు ఇట్లు వ్రాసెను : "కాబట్టి మేలైనది చేయ నెరిగియు ఆలాగుచేయని వానికి పాపము కలుగును" (యాకోబు 4:17). గనుక ఇట్టి విధముగా పాపమును బైబిలు బయలుపరచు చున్నది. బైబిలు మన ఆత్మీయ అద్దమువలె వర్ణింపవచ్చును. ఆ యద్దములో ప్రతి మానవుడు తాను నిజముగా ఎట్లున్నాడో చూచుకొన వచ్చును (యాకోబు 1:23-25). మన ఒక్కొక్కరికి పాపమును దేవుని వాక్యము ఎత్తి చూపించుచు, దేవుని దృష్టికి మన మెట్లగుపడుచున్నామో మనకు తెలియజేయు నిమిత్తము బైబిలు వ్రాయబడియున్నది.

**పాపము వలన వచ్చు జీతము మరణము అని బైబిలు బోధించుట మాత్రమే గాక, దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము అని అది బోధించుచున్నది** (రోమా 6:23). అందువలన మానవులు పాపము నుండి విముక్తి నొందుట యెట్లో తెలియజేయుటకు బైబిలు లిఖింపబడి యున్నది. మానవుడు నిత్యరక్షణ నొందవలెనంటే అతడేమి చేయవలెనో బైబిలు బోధించుచున్నది. మానవుడు తన్ను తాను రక్షించుకొనలేని స్థితిలో యుండెను గనుక దేవుని నుండి అట్టి ప్రత్యేక బయల్పాటు అతనికి అవుసరము.

"తమ మార్గము నేర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తనయందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును" అని యిర్మియా ప్రవక్త వ్రాసెను. అందువల్లనే పాపములోబడి నశించిపోవుచున్న మానవులకు రక్షణ మార్గమును ప్రకటించుచు యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చెను. "పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు, పూర్ణాంగీకారమునకు యోగ్యమునై యున్నది. అట్టివారిలో నేను ప్రధానుడను" అని అపో.పౌలు వ్రాసెను (1తిమోతి 1:15).

యేసుక్రీస్తు అనుగ్రహించు రక్షణను మనము చేపట్టవలెనన్న, పాపము నుండి విముక్తి పొందవలెనన్న, మనము యేసుక్రీస్తు దేవుని కుమారుడు అని నమ్మవలెను (యోహా 8:24), మన పాపముల విషయమై మారు మనస్సు పొందవలెను (లూకా 13:3), యేసు దేవుని కుమారుడని మన నోటితో

ఒప్పుకొనవలెను (మత్తయి 10:32), మరియు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందవలెను (అపొ.కా. 2:38). దేవుని యందును, క్రీస్తు యేసు నందును మనకు గల విశ్వాసమును ఆయన ఆజ్ఞలకు విధేయత చూపుట ద్వారా నిరూపించుకొనవలెనని దైవవేదము చెప్పుచున్నది. "ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన శ్రమల వలన విధేయత నేర్చుకొనెను... తనకు విధేయులైన వారి కందరికిని నిత్యరక్షణకు కారకుడాయెను" అని హెబ్రీ 5:9,10లో వ్రాయబడియున్నది. గనుక రక్షణ మార్గమును మనకు తెలియజేయు నిమిత్తము బైబిలు వ్రాయబడియున్నది.

యేసుక్రీస్తు స్థాపించిన ఒకే ఒక్క సంఘమును గూర్చి మనకు తెలియజేయు నిమిత్తము కూడ బైబిలు వ్రాయబడి యున్నది. ఈనాడు క్రైస్తవ లోకములో అనేక డినామినేషనులు ఉన్నవి. అయితే మొదటి శతాబ్దపు క్రైస్తవులు అట్టి మతశాఖల నేమియు ఎరుగరు. సరిగదా క్రొత్తనిబంధన, క్రైస్తవులలో చీలికలను ఖండించెను. మనము క్రొత్త నిబంధనను జాగ్రత్తగా చదివిన యెడల బైబిలు బోధించు సంఘమును గూర్చి అంతయు విపులముగా తెలిసికొనగలము.

"నా సంఘమును నేను కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువ నేరవు" అని క్రీస్తు బోధించెను (మత్తయి 16:18). క్రీస్తు వాగ్దానము చేసిన సంఘము పెంతెకొస్తు దినమున, యెరూషలేములో ఆరంభమాయెనని అపొ.కా. 2వ అధ్యాయము మనకు తెలియజేయుచున్నది. ఆ సంఘమునకు శిరస్సు యేసుక్రీస్తు అని బైబిలు మనకు తెలియజేయుచున్నది. "క్రీస్తు సంఘమునకు శిరస్సు యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సైయున్నాడు" అని ఎఫెసీ 5:23లో వ్రాయబడియున్నది.

సంఘమునకు శిరస్సుగా క్రీస్తు యుండగా, సంఘము ఆయన శరీరము అని వర్ణించబడినది. "సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగు నిమిత్తము ఆయన ఆదియైయుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను" అని కొలస్స 1:18 లో వ్రాయబడియున్నది. గనుక సంఘమును క్రీస్తు నుండి గాని, క్రీస్తును సంఘము నుండి గాని మనము వేరుచేయ లేమని దీని వలన గ్రహించకొన గల్గుచున్నాము. సంఘమునకు ఆయనే రక్షకుడు.

సంఘమునకు పునాది యేసుక్రీస్తే అనియు, ముఖ్యమైన మూలరాయి క్రీస్తే అనియు బైబిలు బోధించుచున్నది (1 కొరింథి 3:11; ఎఫెసీ 2:20). గనుక మనము బైబిలును చదువుకొలది అందు బయలుపరచబడిన సంఘము ఒకే ఒక్కటియని, అది క్రీస్తు సంఘమని తెలిసికొనగలము. అంతేకాదు,

రక్షింపబడిన ప్రతివారిని ప్రభువు తన సంఘముతో చేర్చుచుండెను అని అది బోధించుచున్నది. క్రీస్తు సంఘమునకు వెలుపలయుండి రక్షణ పొందుట అసాధ్యమని దీనివలన నిర్ధారణయగుచున్నది. సువార్తను నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును అని క్రీస్తు చెప్పెను (మార్కు 16:16). సువార్తకు అట్లు లోబడినవారిని ప్రభువే తన సంఘముతో చేర్చుకొనును అని బైబిలు మనకు తెలియజేయుచున్నది.

సువార్తకు లోబడి క్రైస్తవులమయిన తరువాత మనము పవిత్రమును, నిష్కళంకమునైన జీవితమును జీవించ వలెనని మనకు తెలియజేయు నిమిత్తము బైబిలు వ్రాయబడియున్నది. "ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై మనము భక్తి హీనతను, ఇహలోక సంబంధమైన దురాశలను విసర్జించి, శుభప్రదమైన నిరీక్షణ నిమిత్తము, అనగా మహాదేవుడును, మన రక్షకుడునైన యేసుక్రీస్తు మహిమ యొక్క ప్రత్యక్షత కొరకు ఎదురుచూచుచు, ఈ లోకములో స్వస్థబుద్ధితోను, నీతితోను, భక్తితోను బ్రతుకుచుండవలెనని మనకు బోధించుచున్నది'' యని తీతు 2:11-13లో వ్రాయబడెను. "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును, దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను, ఇట్టి సేవ మీకు యుక్తమయినది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును అనుకూలమును, సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి" యని రోమా 12:1-2లో పౌలు క్రైస్తవులను హెచ్చరించెను.

బైబిలు మానవుని యొక్క ఆధ్యాత్మిక తృష్ణను తీర్చుట కొరకు అనేక సంగతులను గూర్చి బోధించుచున్నది. మానవుని యెడల దేవుని చిత్తము అందు బయల్పరచబడినది. బైబిలు ఎందు నిమిత్తము వ్రాయబడెనో క్లుప్తముగ కొన్ని కారణములను మీకు చూపించితిని. దేవుని చిత్తమును పూర్ణముగా ఎరుగు నిమిత్తము మీ బైబిలును దీర్ఘముగా పఠించుడి; పఠించుట మాత్రమే గాక ఆ గ్రంథము ద్వారా దేవుడు మీ కిచ్చు ఆజ్ఞలకు లోబడుటకు త్వరపడవలెనని నా ప్రేమ పూర్వక హెచ్చరిక!

**– జాషువా గూటం**



# క్రొత్త నిబంధన సంఘము

# (The New Testament Church)

***- Alan Highers***

తన సంఘమును స్థాపించెదనని యేసు చేసిన వాగ్ధానమును అందరు ఎరుగుదురు. సంఘము, రాజ్యము అను పర్యాయ పదములను ఆయన వినియోగించెను (మత్తయి 16:19). మార్కు 9:1లో ఆ రాజ్యము బలముతో వచ్చునని ఆయన చెప్పెను. పై నుండి శక్తి పొందు వరకు ఆయన శిష్యులు యెరూషలేములో యుండవలెనని ఆయన హెచ్చరించెను (లూకా 24:49). దేవుని మందిరము యెరూషలేములో స్థాపించ బడునని యెషయా ప్రవచించెను (యెషయా 2:2–3).

పెంతెకొస్తను పండుగ దినమున శిష్యులు యెరూషలేములో కూడుకొనిరి (అపో.కా. 2:1). పెంతెకొస్తు యూదుల పండుగ. అది ఎల్లప్పుడు వారములో మొదటి దినముననే వచ్చును (లేవీ 23:15–16). “పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు” అని ప్రభువు తన శిష్యులకు చెప్పారు (అపో.కా. 1:8). పెంతెకొస్తునాడు పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చెను. అప్పుడు అపొస్తలులు ఆత్మ వారికి వాక్‌శక్తి ననుగ్రహించినకొలది అన్యభాషలలో మాటలాడసాగిరి (అపో.కా. 2:4).

మనమీ వాక్యములను జమ చేసి చూచిన యెడల సంఘము యొక్క స్థాపనను గ్రహించుకోగలము. 1) సంఘము / రాజ్యము శక్తితో (బలముతో) రావలసియుండెను. 2) క్రీస్తు యొక్క అపొస్తలులు యెరూషలేములో ఆ శక్తి పొందెదరు (లూకా 24:49). 3) పరిశుద్ధాత్మ వారి మీదికి వచ్చినప్పుడు వారు శక్తినొందెదరు (అపో.కా. 1:8). 4) పరిశుద్ధాత్మ, పెంతెకొస్తునాడు యెరూషలేములో వారి మీదికి వచ్చెను (అపో.కా. 2:1–4). 5) గనుక రాజ్యము / సంఘము పెంతెకొస్తునాడు స్థాపించబడెను.

శక్తి వచ్చినప్పుడు రాజ్యము వచ్చెను. పరిశుద్ధాత్ముడు వచ్చినప్పుడు శక్తి వచ్చెను. పెంతెకొస్తునాడు పరిశుద్ధాత్ముడు వచ్చెను. అపో.కా. రెండవ అధ్యాయములో రికార్డు చేయబడిన రీతిగా సంఘము లేక రాజ్యము పెంతెకొస్తునాడు ఆరంభించ బడెను. ఆ దిన మందు ఇంచుమించు మూడువేల మంది క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిరి (అపో.కా. 2:41). మరియు అట్లు రక్షణ పొందుచున్న వారిని అనుదినము ప్రభువు సంఘముతో

చేర్చుచుండెను (అపొ.కా. 2:47).

## పూర్తిగా స్థాపించబడియుండెను

రాజ్యము ఇంకా రాలేదు, అది ఇంకా భవిష్యత్తులో యున్నదని కొందరు బోధిస్తారు. అయితే అపొ.పౌలు అప్పటికే రాజ్యనివాసులుగా యున్నవారిని గూర్చి చెప్పాడు (కొలస్స 1:13). హెబ్రీ 12:28లో "మనము నిశ్చలమైన రాజ్యమును పొంది దైవకృప కలిగి యుందము" అని చెప్పబడినది. యోహాను తాను శ్రమలలోను, రాజ్యములోను పాలివాడను అని చెప్పాడు (ప్రకటన 1:9).

దేవుడు ఏమి సృజించినను మొదట్లో అద్భుతరీతిగా సృజించెను. గాని తదుపరి దేవుని ప్రకృతి సూత్రమును బట్టి అది వ్యాప్తి చెందెను. అట్లే దేవుడు మొదటి పురుషుని స్త్రీని అద్భుతరీతిగా సృజించెను (ఆది.కా. 1:26; ఆది.కా. 2:21-23). అటు తరువాత మానవజాతి అంతయు దైవిక సూత్రమును బట్టి వ్యాప్తి జెందెను (ఆది.కా. 1:28; 4:1-2,23). ఆదాము హవ్వలు స్త్రీ పురుషులకు ఆదిమ మాదిరిగా సృజింపబడ్డారు (ఆది 2:24; మత్త 19:4-6).

మొట్టమొదటి క్రీస్తు సంఘము యెరూషలేములో అద్భుతశక్తితో ఆరంభించబడెను (అపొ.కా. 1:87; 2:1-4). తదుపరి స్థానిక సంఘముల స్థాపనకు అది ఆత్మీయ చట్టప్రకారమైన మాదిరియై యుండెను (అపొ.కా. 8:4). దేవుని వాక్యమే రాజ్యము యొక్క విత్తనము (లూకా 8:11). ఎక్కడ దేవుని వాక్యము ప్రకటింపబడిందో, అక్కడ దేవుని వాక్యమునకు విధేయులైనవారు సంఘముగా స్థాపించబడిరి.

ప్రపంచ మందంతటా సువార్త ప్రకటించుట ద్వారా సంఘము స్థాపించబడెను. ఏదైనా ప్రాంతమందు లేదా దేశమందు సంఘము స్థాపించ బడాలంటే ఏదో యొక్క సంస్థ యొక్క అనుమతి అక్కర లేదు. మానవకల్పిత సంస్థల నుండి గాని ఏదో యొక మానవుని నుండి గాని అనుమతి అక్కరలేదు. మనం చేయవలసినదంతా మొదట్లో అపొస్తలులు సింపుల్‌గా దేవుని సువార్తను ఎట్లు ప్రకటించారో అట్లే ప్రకటిస్తే చాలు. అపొస్తలుల వలె క్రీస్తు లోనికి ప్రజలను వాక్యమును బట్టి మార్చాలి (అపొ.కా. 2:37-47). అట్లు మార్పు జెందినవారు సంఘముతో చేర్చబడతారు, సంఘ సభ్యులవుతారు. వారు దేవునిచే పిలువబడినవారి సమూహములో భాగమవుతారు (1థెస్స 2:13-14; 2థెస్స 2:14-15).

## సంఘము యొక్క తత్వము

క్రొత్త నిబంధన సంఘము పరిశుద్ధులతోను, పెద్దలతోను, పరిచారకుల తోను సమకూడియుండును (ఫిలిప్పీ

1:1). ప్రతి స్థానిక సంఘము స్వయంపాలన కలిగియుండును (1తిమోతి 3:5). సంఘములపై ఏ మానవుడు అధికారిగా లేడు.

సంఘము యొక్క ఆరాధన అంతయు యేసుక్రీస్తు అధికారము చొప్పునను, ఆదిమ సంఘము యొక్క మాదిరిని బట్టియు ఉండును. "వీరు అపొస్తలుల బోధయందును, సహవాసమందును రొట్టె విరుచుట యందును ప్రార్థన చేయుట యందును ఎడతెగక యుండిరి" (అపొ.కా. 2:42). వారు ఆత్మ సంబంధమైన పాటలు పాడిరి (ఎఫెసీ 5:19). క్రొత్త నిబంధన సంఘము ఆరాధనలో ఎన్నడు వాద్యములనుప యోగించలేదు.

సంఘ పాలనా పద్ధతి అంతయు స్థానికమే. అనగా ప్రతి స్థానిక సంఘము తన పనిని తాను చేసికొనును. ప్రతి స్థానిక సంఘములోను పెద్దలు, పరిచారకులు యుందురు. వారి అర్హతలు 1తిమోతి 3 లోను, తీతు 1 లోను లిఖించబడియున్నవి.

## సంఘము యొక్క కృషి

సంఘము యొక్క కృషి అంతయు నశించినవారిని వెదకి రక్షించుటయే (లూకా 19:10). తన శిష్యులు సర్వ లోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి యని యేసు చెప్పెను (మార్కు 16:15). మరియు సువార్తను "నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనొల్లని వానికి శిక్ష విధించబడును" (మార్కు 16:16). ఆదిమ సంఘము సువార్త ప్రకటించుచు సంచారము చేసిరి (అపొ.కా. 8:4). అపొ.పౌలు ఇంటింటా బోధించాడు (అపొ.కా. 8:12).

క్రీస్తు సంఘము ఒక డినామినేషన్ కాదు. అది డినామినేషన్లకు చెందినది కాదు. అది డినామినేషన్ల కంటే ముందు నుండే యున్నది. మనము దేవుని నమూనాను అంగీకరించి అవలంబించిన యెడల, మనము కూడ డినామినేషన్లకు చెందినవారము కాము. క్రైస్తవులనబడే వారు డినామినేషన్ల పేరులను విసర్జించి, క్రొత్త నిబంధన కాలములో క్రీస్తు శిష్యులు ఏ సంఘమునకు చెందియుండిరో దానికే చెందాలని, క్రీస్తు నామమును ధరించుకొని ఆయనను ఘనపరచాలని, క్రొత్త నిబంధనకు ఏదేని కలుపుటగాని, దాని నుండి తీసివేయుటగాని చేయరాదని మా విజ్ఞాపనయైయున్నది.

**– ఎలెన్ హయ్యర్స్**



# క్రీస్తు సంఘమును ఎవరు స్థాపించిరి?

# (Who was the Founder of the Church?)

***- Allen Webster***



క్రీ॥శ॥ 33వ సంవత్సరములో యేసుక్రీస్తు పెంతెకొస్తు దినమున క్రీస్తు సంఘమును స్థాపించెను. అది ఆదివారము. అది యెరూషలేము పట్టణములో స్థాపించబడెను (మత్తయి 16:18; అపో.కా. 2:1-47). యిది జగత్పునాది వేయబడకముందే సంకల్పించబడెను (ఎఫెసీ 3:8-11). మానవ చరిత్రలో నాలుగు సహస్రాబ్దముల తరువాత అది స్థాపించబడెను (ఆది.కా. 3:15). అది ప్రవక్తల ప్రవచనములను నెరవేర్చెను (యెషయా 2:2-4).

క్రీస్తు సంఘము నిత్యము వుండుటకు

ఉద్దేశించబడెను (దానియే 2:44; హెబ్రీ 12:28). అది సార్వజనికమైనది. దేవుని స్వరూపమున చేయబడిన ప్రతివానికి అందులో స్థానమున్నది. అది పరిపూర్ణ మైనది. ఎన్నడు సవరణ చేయబడే అవసరం దానికి లేదు. దానిని మనం అభివృద్ధి చేయలేము.

## స్థాపకుడు, నిర్మాణకుడు, కొన్నవాడు, యజమాని యేసే

నజరేయుడైన యేసు యూదయ బేత్లెహేములో క్రీ॥పూ॥ 1వ సంవత్సరములో జన్మించెను. ఆయన పరిశుద్ధాత్మ అద్భుతము వలన కన్యయైన మరియకు జన్మించారు. ఆయన ఐగుప్తులోను, యూదయలోని నజరేతులోను పెరిగారు. ఆయన బోధను అద్భుతములను ఎక్కువగా గలిలయలో చేసెను. ఆయన క్రీ॥శ॥ 33లో ఏప్రియల్ నెలలో యెరూషలేము వెలుపల యున్న కల్వరి కొండపై పొంతి పిలాతు యూదయకు అధిపతిగా యున్న సమయంలో మరణించారు. యూదుల యొక్కయు రోమీయుల యొక్కయు న్యాయస్థానము లాయనకు మరణశిక్ష వేయగా రోమా సైనికులు ఆయనను సిలువ వేసి చంపిరి.

సంఘమును స్థాపించుటకు యేసు కొక్కడికే అవకాశముండెను, ఏలయనగా ఆయన మెస్సీయ, దేవుని కుమారుడు, దైవావతారుడు (యోహాను 1:14). పాపరహిత జీవితము వలన ఆయన దేవుడని నిరూపించుకొనెను (హెబ్రీ 7:26). ఆయన నెరవేర్చిన ప్రవచనములు (మత్తయి 27:9,35; యోహా 5:39), మరియు ఆయన చేసిన అద్భుతములు ఆయన దేవుడని నిరూపించెను. క్రొత్త నిబంధనలోని నాలుగు సువార్తలలోను ఆయన చేసిన 34 అద్భుతములు లిఖించబడ్డాయి. ఆయన రోగులను బాగు చేసారు. నీళ్ల మీద నడిచారు. సముద్రమును, తుఫానును గద్దించి నిమ్మళపరిచారు. నీళ్లను ద్రాక్షారసముగ మార్చారు. వేలకొలది ప్రజలకు అద్భుతరీతిగా ఆహారము పెట్టారు. చనిపోయిన వారిని సజీవులుగా లేపారు. ఆయనే చనిపోయి తిరిగి లేచారు.

ఆయన చేసిన పనుల ద్వారా ఆయన దేవుడని నిరూపించుకొన్నారు. ఆయన లోకమునకు వచ్చియుండకపోతే ఆయన సంఘము వుండదు. ఆయన దేవుని కుమారుడు కాకపోతే ఆయన సంఘము మోసకరమైనదగును.

**క్రీస్తు సంఘమునకు నిర్మాణకుడు** : ఆయనే దాని నమూనాను తయారు చేసారు. తన రాజ్యమైన సంఘమును గూర్చి బోధించుచు ఆయన మూడు సంవత్సరములు గడిపారు. దాని స్థలాన్ని సమయాన్ని ఆయనే ఎంపిక చేసారు. యెరూషలేములో ఆయన పునరుత్థానము తరువాత మొదటి పెంతెకొస్తునాడు అది స్థాపించబడెను (అపొ.కా. 2).

**క్రీస్తు సంఘమును కొన్నారు** (అపొ.కా. 20:28) : పస్కా పండుగనాడు రోమా సైనికులు, జనసమూహము ఇస్కరియోతు యూదా నడిపింపులో ఆయన పైకి వచ్చి బంధించారు. వారాయనను పట్టుకొని అక్రమ తీర్పు తీర్చి సిలువ వేసి చంపారు.

యేసు ఆ ఘోరమైన సిలువలో 6 గంటల సేపు వ్రేలాడుచు చివరకు ప్రాణము విడిచారు. ఆయన శరీరమును అరిమతయి యోసేపు అను వాని సమాధిలో పాతి పెట్టిరి. గాని మూడవ దినమున ఆయన చెప్పినట్లే మరణమును జయించి తిరిగి లేచారు (మత్తయి 20:18-19). ఆయన సమాధి నుండి లేచిన నలుబది దినముల తరువాత ఆయన "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి" యని ఆజ్ఞ యిచ్చారు (మార్కు 16:15-16). తదుపరి ఆయన పరమునకారోహణుడై తండ్రి యొక్క కుడి పార్శ్వమున ఆశీనుడయ్యారు (అపొ.కా. 1:9-11).

**క్రీస్తు సంఘమునకు స్థాపకుడు** : ఒక వడ్రంగి కుమారుడైన యేసు లోకములో యున్నవారందరి కంటే గొప్ప నిర్మాణకుడు. ఆయన సంఘమును తానే నిర్మించారు. ఆయన ఒక మహిమ గల దేవాలయమును నిర్మించునని జెకర్యా ముందుగనే ప్రవచించాడు (జెకర్యా 6:11-13). యేసు సంఘమును "అపొస్తలుల మీదను, ప్రవక్తల మీదను పునాది వేసి నిర్మించారు" (ఎఫెసీ 2:20).

**క్రీస్తు సంఘమునకు యజమాని క్రీస్తే** : యేసు సంఘమును స్థాపించి మనుష్యులకు విడిచిపెట్టి పోలేదు. ఆయన తన రాజ్యమైన సంఘముపై నిరంతరము ఒక రాజుగా నిలిచేయున్నారు. ఆయన తన ఆలయములో ప్రధాన యాజకుడు.

యేసు సంఘమును పరిపూర్ణతకు నడిపించుచున్నారు (ఎఫెసీ 5:25-27). దేవాలయ నిర్మాణము పూర్తి అయిన తరువాత దేవుడు దానిలో ప్రవేశించారు (1రాజులు 8:10-11). సంఘము పరిపూర్ణత సాధించినప్పుడు దానిలోనికి దేవుడు ప్రవేశించును (1కొరింధీ 15:24).

**- ఎలెన్ వెబ్‌స్టర్**



# సంఘముల స్థాపన చరిత్ర
## (History of the Churches)

| ఏ సంఘము? | ఎప్పుడు? | ఎవరిచే? | ఎక్కడ? |
|---|---|---|---|
| క్రీస్తు సంఘము | క్రీ॥శ॥ 33 | క్రీస్తుచే | యెరూషలేము |
| రోమన్ కేథలిక్స్ | 606లో | బోనిఫేస్ III | రోమాలో |
| ఆర్థోడాక్స్ | 1054లో | మైకల్ సెరూయా | కాన్స్టేంటినోపిల్ |
| లూథరన్ | 1517 | మార్టిన్ లూథర్ | జెర్మనీ |
| స్విస్ రిఫర్మేషన్ | 1523 | జ్వింగ్లీ | స్విట్జర్లాండ్ |
| మెన్నో నైట్స్ | 1525 | మెన్నో సైమన్ | స్విడ్జర్లాండ్ |
| ఆంగ్లికన్ | 1534 | హెన్రీ చక్రవర్తి | ఇంగ్లాండు |
| కాల్వినిజమ్ | 1536 | జాన్ కేల్విన్ | స్విట్జర్లాండ్ |
| ప్రెస్బిటేరియన్ | 1560 | జాన్నాక్స్ | స్కాట్లాండ్ |
| బాప్టిస్టు | 1607 | జాన్స్మిత్ | హాలేండ్ |
| డచ్ రిఫార్మడ్ | 1628 | మైకేలిస్ జోన్స్ | నెదర్లాండ్ |
| ఏమిష్ | 1693 | జేకబ్ అమ్మాన్ | స్విట్జర్లాండ్ |
| మెథడిస్టు | 1739 | జాన్ వెస్లీ | ఇంగ్లాండ్ |
| క్వేకర్స్ | 1647 | జార్జ్ఫాక్స్ | జర్మనీ |
| మొరావియన్స్ | 1727 | కౌంట్ జినెన్డోర్ఫ్ | స్వీడన్ |
| కాంగ్రిగేషనల్ | 1744 | చార్ల్స్ వెస్లీ | ఇంగ్లాండ్ |
| స్వీడెన్ బోర్గ్ | 1747 | ఇమ్మాన్యుల్ స్వీడెన్బోర్గ్ | స్వీడన్ |
| బ్రదరన్ | 1828 | జాన్ డార్బి | ఇంగ్లాండ్ |
| లేటర్ డే సెయింట్స్ | 1830 | జోసఫ్ స్మిత్ | న్యూయార్స్, అమెరికా |
| సాల్వేషన్ ఆర్మీ | 1865 | విలియం బూత్ | ఇంగ్లాండ్ |
| సెవెంతుడే | 1860 | ఎలెన్ జి.వైట్ | న్యూహేంప్షైర్, అమెరికా |
| యెహోవా సాక్షులు | 1870 | చార్ల్స్ రస్సెల్ | పెన్సిల్వేనియా, అమెరికా |

| | | | |
|---|---|---|---|
| క్రిష్టియన్ సైన్స్ | 1879 | మేరీ బేకర్ ఎడ్డీ | న్యూహేంప్‌షైర్, అమెరికా |
| పెంతెకోస్టల్ | 1900 | చార్ల్స్ పార్థమ్ | కేలిఫోర్నియా, అమెరికా |
| చర్చ్ ఆఫ్ గాడ్ | 1933–47 | హెచ్.డబ్ల్యు.ఆర్మ్‌స్ట్రాంగ్ | ఓరెగన్, అమెరికా |
| యూనిఫికేషన్ | 1954 | సర్ మయూంగ్ యూన్ | దక్షిణ కొరియా |
| బైబిలు మిషన్ | 1954 | దేవదాసయ్య | ఆంధ్రప్రదేశ్, ఇండియా |

క్రీస్తు స్థాపించిన ఒకే ఒక్క సంఘము తప్ప మిగతావన్నీ మానవ కల్పితములే. రక్షణ క్రీస్తులోను ఆయన సంఘములోను మాత్రమే యున్నది. మిగతావన్నీ వ్యర్థమే (మత్తయి 15:13–14).

## *క్రీస్తు సంఘము అనగా నేమి?*

అది క్రీస్తుచే వాగ్దానము చేయబడి స్థాపించబడెను (మత్తయి 16:18)

దాని పునాది యేసుక్రీస్తే ( 1 కొరింథీ 3:11)

దాని శిరస్సు ఏ మానవుడు కాదు గాని క్రీస్తే (కొలస్స 1:18)

దానిని ఆయన స్వరక్తమిచ్చి కొన్నారు (అపొ.కా. 20:28)

దాని రక్షకుడు యేసు క్రీస్తే (ఎఫెసీ 5:22)

అది ఆయన శరీరము (కొలస్స 1:18)

రక్షించబడినవారే దానిలో చేంర్చబడుదురు (అపొ.కా. 2:47)


అది క్రీస్తు పేరు ధరించి ఆయనను ఘనపరచును (రోమా 16:16; ఎఫెసీ 3:20–21)

అది క్రీ॥శ. 33 లో పెంతెకోస్తు దినమున, యెరూషలేములో స్థాపించబడెను. నీవు ఏ సంఘములో యున్నావు?

# సంఘములో చీలికలు ఏర్పడుట

# (Development of Divisions in the Church)

*- Allan Highers*




మతశాఖలు (డినామినేషన్లు) ఎట్లు ఏర్పడ్డాయి? క్రొత్త నిబంధన కాలములో అవి లేవని మనకు తెలుసు. ఏలయనగా అప్పుడున్నది “శరీరమొక్కటే” (ఎఫెసీ 4:4). గనుక నేడున్న డినామినేషన్ల తత్వము తరువాత ఎప్పుడో ఒకప్పుడు ఏర్పడియుండెను.

అమితజ్ఞానియైన దేవుడు ఏమి జరుగునో ఎరిగియుండెను. సంఘము నిమిత్తము అత్యంత ప్రశస్తమైన మూల్యము చెల్లింపబడినను (అపో.కా. 20:28; ఎఫెసీ 5:25), విశ్వాస భ్రష్టత్వము సంభవించునని ప్రవచింపబడెను (1తిమోతి 4:1–5). విశ్వాసము నుండి తొలగిపోవుటయేగాక ఆదిమ దైవ ప్రణాళిక నుండి తొలగిపోవుదురని

ప్రవచింపబడెను (2థెస్స 2:1-7). దేవుని వాక్యము నుండి తొలగిపోవుట మానవ నైజముగా ఎల్లవేళలా మనకు కనబడుచున్నది. యిర్మీయా ఇట్లు చెప్పాడు : "కన్యక తన ఆభరణములను మరచునా? పెండ్లికుమారి తన ఒడ్డాణమును మరచునా? నా ప్రజలు లెక్కలేనన్ని దినములు నన్ను మరచియున్నారు" (యిర్మీయా 2:32).

ఇంకా ఆ ప్రవక్త ఇట్లు చెప్పాడు : "ఘోరమైన భయంకర కార్యములు దేశములో జరుగుచున్నవి. ప్రవక్తలు అబద్ధ ప్రవచనములు పలికెదరు, యాజకులు వారి పక్షమున ఏలుబడి చేసెదరు. ఆలాగు జరుగుట నా ప్రజలకు ఇష్టము. దాని ఫలము నొందునప్పుడు మీరేమి చేయుదురు?'' (యిర్మీయా 5:30-31). యూదాలో విశ్వాస భ్రష్టత్వము, అబద్ధ బోధ యుండుట మాత్రమే గాక ప్రజలు దానికి ఇష్టపడ్డారు! సిసలైన ప్రమాదము అక్కడే యున్నది. ప్రజలు అబద్ధ బోధకును, మానవకల్పిత పద్ధతులకును బానిసలైపోయారు. వాటిని విసర్జింప నిష్టపడుటలేదు. "ఎఫ్రాయీము విగ్రహములతో కలసికొనెను. వానిని ఆలాగే ఉండనిమ్ము" (హోషేయ 4:17).

## కొందరు వినుటకు ఇష్టపడరు

అదే రీతిగా క్రొత్త నిబంధన కాలములో సత్యమును వినుటకు జనులు ఇష్టపడనే పడరు; చూచుటకు గ్రహించుటకు ఇష్టపడరు. ఇట్టివారిని గూర్చి యేసు ఇట్లు చెప్పారు : "ఈ ప్రజలు కన్నులార చూచి, చెవులార విని హృదయముతో గ్రహించి మనస్సు త్రిప్పుకొని నా వలన స్వస్థత పొందకుండునట్లు వారి హృదయము క్రొవ్వినది, వారి చెవులు వినుటకు మందములైనవి. వారు తమ కన్నులు మూసికొనియున్నారు'' (మత్తయి 13:15). సత్యము వారికి చేరువగనే యున్నది గాని వారు తమ కన్నులు, చెవులు మూసికొనియున్నారు. వినడానికి, గ్రహించుకొనడానికి తిరస్కరించారు.

ప్రజలు తమ హృదయములను తెరచిన యెడల వారనేక సంగతులు గ్రహించుకొనగలరు. అవి వారికి మసకబారియున్నవి. ఉదాహరణకు బాప్టిస్టు సంఘములు క్రొత్త నిబంధన సంఘము ఒక్కటే కాదనునది విశదమే. నేడు మన మధ్య అనేక రకములైన బాప్టిస్టు సంఘములున్నవి. బాప్టిస్టు సంఘాల్లో చాల మంది మంచి వారున్నారు, వారు నమ్మేది నిజమేయని భావించే నిష్కపట హృదయం గలవారు. గాని వారు బుద్ధిపూర్వకంగా గమనించని సంగతు లున్నవి. అవి 1) క్రొత్త నిబంధనలో బాప్టిస్టు సంఘములను గూర్చి ఎక్కడా చెప్పబడలేదు. 2) క్రీస్తు శిష్యులు బాప్టిస్టులని ఎన్నడు పిలువబడ లేదు. 3) 16వ శతాబ్దము వచ్చు వరకు చరిత్రలో బాప్టిస్టులు లేరు. 4) వారు యేసుక్రీస్తు

స్థాపించుదునని చెప్పిన సంఘము కాదు. ఆయన చెప్పినది తన సంఘమును గూర్చి గాని బాప్టిస్టు సంఘమును గూర్చి కాదు. 5) గనుక యేసుక్రీస్తు తన స్వరక్తమిచ్చి సంపాదించిన సంఘము బాప్టిస్టు సంఘము కాదు (అపొ.కా. 20:28). యివి ఎన్నడు చెరగని వాస్తవములు. వీటిని గ్రహించుకొనడానికి ఎవరికీ ప్రత్యేక శిక్షణ అవుసరం లేదు.

అట్లయితే ఎక్కువ మంది ఎందుకు ఈ వాస్తవములను అంగీకరించుట లేదు? మానవ పారంపర్యాచారముల వలనయని మనము చెప్పవచ్చును. కొందరు డినామినేషన్లలో పుట్టి పెరిగి యున్నారు. వారి తలిదండ్రులు ఈ పారంపర్యము లను ఆచరించారు. పౌలు వలె వారు తమ "పితరుల పారంపర్యా చారముల యందు విశేషాసక్తి గలవారై యున్నారు" (గలతీ 1:14). బాప్టిస్టు సంఘాన్ని ఒక ఉదాహరణగానే చెప్పాను గాని అన్ని డినామినేషన్లు అంతే. అవన్నీ 500 సంవత్సరముల కంటే పాతవి గావు.

## కేథలిక్కు సంఘము సంగతియేమిటి?

కేథలిక్కు సంఘమే ఆదిమ సంఘమని వారు భావిస్తారు. అది క్రీస్తు యొక్కయు అపొస్తలుల యొక్కయు కాలములోనే యుండెనని వారు భావిస్తారు. ఈ భావనలో గొప్ప పొరబాటున్నది. మొదటి శతాబ్దములో యున్నది కేథలిక్కు సంఘము కాదు! క్రొత్త నిబంధనలో 'పోపు' అనే వ్యక్తిని గూర్చి ఎక్కడా చెప్పబడలేదు. పేతురు ఎన్నడు పోపు కాదు. అట్లు చెప్పబడలేదు. సరిగదా అతడు వివాహితుడు (మత్తయి 8:14-15; 1కొరింథీ 9:5). క్రీస్తు సంఘమునకు శిరస్సైయున్నారు, ఒక మానవుడు కాదు (కొలస్స 1:18), మొట్టమొదటి క్రీస్తు సంఘము యెరూషలేములో, పెంతెకొస్తను పండుగ దినమున క్రీ॥శ॥ 33లో ప్రారంభించ బడెను (అపొ.కా. 2). తదుపరి దేవుని ప్రణాళిక నుండి తొలగిపోవుట జరిగినది (1తిమో 4:1-4; 2థెస్స 2:1-7). అలాగ విశ్వాస భ్రష్టత్వమునకు గురియైనదే కేథలిక్కు సంఘము.

## సంఘ ప్రభుత్వము

సంఘ ప్రభుత్వము లేక పాలనా విధానము పాడుచేయబడెను. దేవుని ప్రణాళిక ప్రకారము ప్రతి స్థానిక సంఘములోను పెద్దలుండవలెను. గాని అది మార్పు చేయబడి ఒక్కడే పెద్ద పాలించుట జరిగెను. కొంతకాలానికి రోమాలో యున్న బిషప్పు చేతికి సంఘములపై అధికారము చేజిక్కెను. క్రీ॥శ॥ 606లో బోనిఫేస్ III అను వాడు సార్వజనిక బిషప్పు అనగా పోపుగా ఫేకస్ అనే రోమా చక్రవర్తి ప్రకటించెను.

గనుక కేథలిక్కు సంఘము ఆదిమ సంఘము కానేరదు. కానే కాదు. అది అత్యంత పురాతన సంఘము కాదు. గాని

అది దేవుని ప్రణాళిక నుండి క్రమక్రమముగా తప్పిపోయి, అనేక మార్పులు చేర్పులతో ఏర్పడిన విశ్వాసభ్రష్ట సంఘము.

## సవరణోద్యమము ఎట్లుద్భవించెను?

పోప్ లియో X అనువాడు రోమా పట్టణములో సెయింట్ పీటర్స్ చర్చి భవనాన్ని నిర్మించుటకు నిశ్చయించుకొనెను. ఇప్పుడు కూడా దానిని దర్శించిన వారు దాని వైశాల్యమును, అందమును చూచి ఆశ్చర్యపడుదురు. ఈ గొప్ప నిర్మాణమును పూర్తి చేయుటకు పెక్కు మొత్తములో ధనము అవుసరమాయెను. దాని నిమిత్తమై అతడు "పాపక్షమాపణ పత్రముల విక్రయము" నారంభించెను. కేథలిక్కు సంఘములో పాదిరియైన మార్టిన్ లూథరు అను వ్యక్తి అవి పాపమును ప్రోత్సహించు పత్రములని తలంచాడు. అతడు ఆ పత్రముల విక్రయమును నిషితముగా ఎదురించాడు. అతడు "తొంబది తొమ్మిది సూత్రములు" అను పత్రమును రచించాడు. దానిని జర్మనీలో విటెన్‌బర్గ్‌లో యున్న కేథలిక్కు సంఘము యొక్క ద్వారమునకు క్రీ॥శ॥ 1517లో అక్టోబరు 31న అతికించాడు. అది నిజానికి ప్రొటెస్టాంటుల సంస్కరణోద్యమ మునకు నాందియాయెను. మార్టిన్ లూథరు వ్రాసిన 99 సూత్రముల పత్రము ఆయా ప్రజల భాషలలోనికి తర్జుమా చేయబడెను. అది అనతి కాలములో పెక్కు ప్రాంతములకు వ్యాపించెను. లూథరు సవరణోద్యమమును (Reformation Movement) ప్రారంభించెను. అది ముఖ్యముగా కేథలిక్కు సంఘము లోనికి ప్రవేశించిన దురాచారములను సవరించుటకు ఉద్దేశించబడెను.

దురదృష్టము యేమంటే మార్టిన్ లూథరు యొక్క సాహసోపేత చర్య అనేక చీలికలకు నాంది యాయెను. తన అనుచరులు "లూథరన్లు" అని పిలువబడ కూడదని అతడు వారికి ఉద్బోధించాడు. అతడిట్లు చెప్పాడు : "పరిశుద్ధుడైన పౌలు తన అనుచరులు పౌలువారని, పేతురు వారని పిలువబడుటకు ఇష్టపడలేదు గాని వారు క్రైస్తవులనబడాలని చెప్పాడు. పెంటలో పురుగువంటి వాడనైన నేను దేవుని బిడ్డలు ఎందుకు పనికిరాని నా పేరు చొప్పున పిలువబడుటకు ఎట్లు అర్హుడనగుదును?". అయితే లూథరు యొక్క విజ్ఞాపనను అతని అనుచరులు నిర్లక్ష్యము చేసారు.

లూథరు యొక్క కాలాంతమునకు క్రైస్తవ్యములో చీలికలు మరింత విస్తృత మాయెను. మానవుల నామములతో డినామినేషన్లు పుట్టగొడుగుల వలె పుట్టుకొచ్చెను. మనం గమనించవలసిన దేమిటంటే 15వ శతాబ్దము వరకు డినామినేషన్లు లేవు. ఆయా డినామినేషన్లలో యున్నవారు వారి డినామినేషన్ యొక్క చరిత్రను ఎరుగనే ఎరుగరు. తమ సంఘాన్ని స్థాపించిన

వాడు మానవుడని, తమ సంఘము మానవ కల్పిత నామమును ధరించి యున్నదని, క్రీస్తు సంఘము స్థాపించబడిన వందలాది సంవత్సరముల తరువాతనే తమ సంఘము ఆరంభించబడినదని వారు తెలుసుకొంటే ఆశ్చర్యపడుదురు.

ప్రొటెస్టాంటుల సవరణోద్యమము యొక్క ఫలితమే అసంఖ్యాక డినామినేషన్ల ఉనికియాయెను. చెడిపోయి పాడైపోయి యున్న కేథలిక్కు సంఘమును సవరించుటకు చేసిన ఫలితముగా వందలాది మతశాఖలు వివిధ నామములు ధరించుకొని, పరస్పర వైరుధ్య సిద్ధాంతాలు బోధించుచు మొలకెత్తెను. యివి ఆ ఒకే ఒక్క శరీరము కాదు (ఎఫెసీ 4:4–6). దీనిని ప్రజలు గమనించకపోవడం ఆశ్చర్యం. వారు మానవ కల్పిత సంఘములో యుండి, మానవ కల్పిత ఆర్గనైజేషన్ కలిగి, మానవ కల్పిత ఉపదేశములను బోధించు సంఘములో యున్నారని వారు గమనించకపోవడం ఆశ్చర్యం. వారు "మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు దేవుని వ్యర్థముగా ఆరాధించుచున్నారు" (మత్తయి 15:9).

## క్రీస్తు సంఘముల విజ్ఞాపన

ప్రజలు మానవ కల్పిత సిద్ధాంతములను, సంస్థలను వీడి క్రొత్త నిబంధన బోధించు సంఘము వైపు మరలాలని, పెంతెకొస్తు దినమున పురుషులు, స్త్రీలు ఏ సువార్తకు లోబడ్డారో అదే సువార్తకు వారి వలే లోబడాలని క్రీస్తు సంఘములు ఆయా వ్యక్తులకు విజ్ఞాపన చేయుచున్నవి (అపొ.కా. 2:37–47). అట్లు చేసిన యెడల మొదటి శతాబ్దములో వారేమని పిలువబడ్డారో అదే రీతిగ నేడును మనము పిలువబడాలి (అపొ.కా. 11:26; 1పేతురు 4:16). మనం అపొస్తలుల బోధను అనుసరించాలి (అపొ.కా. 2:42), క్రీస్తు బోధ యందు నిలిచియుండాలి (2యోహాను:9). దేవుని వాక్యమునకు మనం కలుపుటగాని దాని నుండి తీసివేయుటగాని చేయరాదు (ద్వితీ 4:2; 12:32; ప్రక 22:18–19). అంత్యదిన మందు మనకు తీర్పు తీర్చునది దేవుని వాక్యమే (యోహాను 12:48). అనుగ్రహింపబడిన మాదిరిని మనం అనుసరించిన యెడల దేవునికి ఇష్టులుగా యుందుము. "జీవవృక్షమునకు హక్కు గలవారై గుమ్మముల గుండ ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకుకొనువారు ధన్యులు" (ప్రకటన 22:14).

"మీకు బుద్ధి చెప్పుచున్నవానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి" (హెబ్రీ 12:25).

**– అలెన్ హయ్యర్స్**

# విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన ప్రవచనములు
## (Prophecies of A Falling Away)

***- Phil Sanders***

పునరుద్ధరణ యను మాట ఒకప్పుడుండి, ఇప్పుడు పాడైపోయిన దానిని పూర్వపు స్థితిలోనికి తీసికొని వచ్చుటను సూచించుచున్నది. పునరుద్ధరణ అనగా ఉన్న దానిని పూర్తిగా తీసివేసి వేరొక దానిని యుంచుట కాదు గాని, దాని పూర్వపు స్థితిలోనికి తీసికొని వచ్చుట జరుగును.

సంఘము ఎన్నడు విశ్వాస భ్రష్టత్వము లోనికి పోలేదని కొందరు భావిస్తారు. గాని అపొస్తలులు అది సంభవించునని ముందుగానే చెప్పారు. ఏదైనా బోధగాని ఆచరణగాని దేవుడు ఉద్దేశించిన దానికి భిన్నముగా యుంటే, అది ఆదిమ నమూనా నుండి తొలగిపోయినట్లగును. ఉదాహరణకు పౌలు ఒకే సువార్త యున్నది గాని వేరొకటి లేదని బోధించాడు. యూదులలో నుండి క్రైస్తవులైన కొందరిని గూర్చి అతడెరుగును. వారు తాను బోధించిన సువార్తను గాక వేరొక దానిని బోధించు చున్నట్లతడెరుగును (గలతీ 1:6-7). "మేము మీకు ప్రకటించిన సువార్త గాక మరియొక సువార్తను మేమైనను, పరలోకము నుండి వచ్చిన యొక దూతయైనను మీకు ప్రకటించిన యెడల అతడు శాపగ్రస్తుడవును గాక. మేమిది వరకు చెప్పిన ప్రకారమిప్పుడును మరల చెప్పుచున్నాము; మీరంగీకరించిన సువార్తగాక మరియొకటి ఎవడైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తు డవును గాక" (గలతీ 1:8-9).

### పాత నిబంధనలో తొలగిపోయారు

ఇశ్రాయేలీయులలో కొన్ని తరముల వారు తమ చుట్టు యున్న జనాంగముల వలె విగ్రహారాధనలోనికి ఎట్లు తొలగిపోయారో అట్లే క్రైస్తవులు మొదటి ఐదు వందల సంవత్సరములలోను ఈ లోక సంబంధమైన దేవతార్చన చేయు అలవాట్లకు గురి అయ్యారు; వారి నమ్మకాలకు బానిసలయ్యారు. వారు దేవుని పవిత్ర బోధ నుండి తొలగిపోయి అన్య జనాంగముల, అబద్ధ మతాచారములను అలవర్చుకొనిరి.

పురాతన కాలంలో యిర్మీయా కాలము నాటి యూదులు అబద్ధములకు లోనైయ్యారు, దేవుని విసర్జించారు, వారి చుట్టూ యున్న దేవుండ్లను వెంబడించారు. "నా జనులు రెండు నేరములు చేసియున్నారు; జీవ జలముల ఊటనైన నన్ను విడిచియున్నారు; తమ కొరకు

తొట్లను అనగా బద్ధలై నీళ్లు నిలవని తొట్లను తొలిపించుకొని యున్నారు" (యిర్మీయా 2:13). "పురాతన మార్గము లలో నిలిచి చూడుడి, పురాతన మార్గము లను గూర్చి విచారించుడి, మేలు కలుగు మార్గమేది యని అడిగి అందులో నడుచుకొనుడి, అప్పుడు మీకు నెమ్మది కలుగును" అని దేవుడు వారికి చెప్పగా, మేము అందులో నడుచుకొనమని వారు చెప్పారు" (యిర్మీయా 6:16). వారు తమకు అవమానము కలుగు మాటలను విశ్వసించారు.

"ఘోరమైన భయంకర కార్యములు దేశములో జరుగుచున్నవి. ప్రవక్తలు అబద్ధ ప్రవచనములు పలికెదరు, యాజకులు వారి పక్షమున ఏలుబడి చేసెదరు. ఈలాగు జరుగుట నా ప్రజలకు యిష్టము; దాని ఫలము నొందునప్పుడు మీరేమి చేయుదురు?" (యిర్మీయా 5:30-31). యూదులు మోసపరచ బడునట్లు తమ హృదయముల కవకాశ మిచ్చారు (యిర్మీయా 17:9-10). అబద్ధ ప్రవక్తలు దేవుని నామమునే ఉచ్ఛరిస్తారు గాని ఆయన బోధను విసర్జిస్తారు. "ఒకడు తన హృదయ మూర్ఖత్వము చొప్పున నడువగా వానితో – మీకు కీడు రాదని చెప్పుచు, యెహోవా ఆజ్ఞను బట్టి మాటలాడక తమకు తోచిన దర్శనమును బట్టి పలుకుదురు" (యిర్మీయా 23:17). వారిట్లు అబద్ధము లాడినందున నెబుకద్నెజరు యెరూషలేమును నాశనము చేసాడు. విశ్వాసభ్రష్టులు, యాజకులు, ప్రవక్తలు యిర్మీయా వారికి చెప్పినట్లు ఘోరముగా యాతన పడ్డారు. క్రీస్తు సంఘము విశ్వాస భ్రష్టత్వమునకు లోను కాదనుకొనేవారు, ఇశ్రాయేలీయుల చరిత్రను గమనించాలి.

అబద్ధ బోధ వలన తన శిష్యులను పాడు చేసే ప్రయత్నములు జరుగునని ప్రభువైన యేసు ఎరుగును. ఆయన ఇట్లు చెప్పారు : "అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి. వారు గొర్రెల చర్మము వేసికొని మీయొద్దకు వత్తురు గాని వారు క్రూరమైన తోడేళ్లు" (మత్తయి 7:15). మరొక సందర్భములో యేసును వెంబడించిన కొందరు ఆయన బోధకు అభ్యంతర పడి ఆయనను విడిచి వెనుదిరిగారు (యోహాను 6:68).

ఎఫెసులోని సంఘ పెద్దలను అపో. పౌలు ప్రత్యేకముగా హెచ్చరించాడు. "నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" (అపో.కా. 20:29-30).

మొదట విశ్వాసభ్రష్టత్వము సంభవించునని తదుపరి క్రీస్తు మరల వచ్చునని అపో.పౌలు థెస్సలోని కయలో

సంఘమును హెచ్చరించాడు. పౌలు థెస్సలోనికయులకు వ్రాసిన మొదటి పత్రిక వలన కొందరు అభ్యంతర పడ్డారు, కదలింపబడ్డారు. వారు ప్రభువు రాకడ దినము వెంటనే సంభవించునని తలంచారు. వారి అభిప్రాయమును పౌలు సరిదిద్దుచు ఇట్లు వ్రాసాడు : "మొదట భ్రష్టత్వము సంభవించి నాశనపాత్రుడగు పాప పురుషుడు బయలుపడితేనే గాని ఆ దినము రాదు. ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో దానినంతటిని ఎదిరించుచు, దానినంతటికి పైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనును. తాను దేవుడనని తన్ను తాను కనుపరచు కొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును. గనుక ఏవిధముగానైనను ఎవడును మిమ్మును మోసపరచ నీయకుడి" (2థెస్స 2:3-4).

అప్పటికే "ధర్మ విరోధ సంబంధమైన మర్మము" పనిచేయుచున్నదని పౌలు విపులీకరించాడు. ఈ ధర్మ విరోధి యెవడైనను మోసపరచు తన కార్యములు సాతాను సంబంధమైనవని గ్రహించాలి.

ఈ మనుష్యుని యొక్క మోసపూరిత కార్యముల యందు నమ్మికయుంచువారు అతనితో కూడ నశింతురు. "ప్రభువైన యేసు తన నోటి ఊపిరి చేత వానిని సంహరించి తన ఆగమన ప్రకాశము చేత నాశనము చేయును" (2థెస్స 2:8-9). ''నశించుచున్నవారు తాము రక్షింపబడుటకై సత్యవిషయమైన ప్రేమను అవలంబింపకపోయిరి గనుక వాని రాక అబద్ధ విషయమైన సమస్త బలముతోను నానా విధములైన సూచక క్రియలతోను మహత్కార్యములతోను దుర్నీతిని పుట్టించు సమస్త మోసముతోను నశించుచున్న వారిలో సాతాను కనుబరచు బలమును అనుసరించి యుండును. అందుచేత సత్యమును నమ్మక దుర్నీతి యందు అభిలాష గలవారు అందరు శిక్షా విధి పొందుటకై అబద్ధమును నమ్మునట్లు మోసము చేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు" (2థెస్స 2:9-12).

ప్రతి యుగములోను సత్యమును ప్రేమించనొల్లనివారు అబద్ధమును నమ్ముదురు. మరియు వారిని సంతోషపెట్టు అబద్ధమునే వెంబడిస్తారు. క్రైస్తవులమనుకొనేవారు ప్రభువా ప్రభువా అని ఆయనను పిలిచినను పరలోక మందలి తండ్రి చిత్తమును నెరవేర్చు వానినే ఆయన అంగీకరించును (మత్తయి 7:21-22).

అనేకులు సత్యము నుండి తొలగిపోవుదురని అపో.పౌలు తిమోతిని హెచ్చరించాడు. ''అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మల యందును దయ్యముల బోధయందును లక్ష్యముంచి విశ్వాసభ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు వాత వేయబడిన మనస్సాక్షి గలవారై

వివాహమును నిషేధించుచు సత్య విషయమైన అనుభవ జ్ఞానము గల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పుచుందురు" (1తిమో 4:1-3).

అబద్ధములు, అబద్ధ బోధలు, మోసపూరిత సిద్ధాంతములు విశ్వాసులను సత్యము నుండి తొలగిపోవునట్లు చేయును. ఈ అబద్ధ బోధకులు స్వార్ధపరులు, సత్యవిరోధులు. "జనులు హితబోధను సహింపక దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగు చేసికొని సత్యమునకు చెవినియ్యక కల్పనా కథలవైపు తిరుగు కాలము వచ్చును'' అని పౌలు ముందుగనే హెచ్చరించాడు (2తిమో 4:3-4).

అపొ. పేతురు కూడ ఇట్లు వ్రాసాడు: "మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో వుండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసి కొనుచు నాశనకరమగు భిన్నాభిప్రాయ ములను రహస్యముగా బోధింతురు. వారు అధిక లోభులై కల్పనా వాక్యములను చెప్పుచు మీ వలన లాభము సంపాదించు కొందురు" (2పేతురు 2:1-3).

అపొస్తులులందరు మరణించిన తరువాత వివిధములైన అబద్ధ బోధలు, ఆచారములు సంఘములోనికి అబద్ధ బోధకులు ప్రవేశపెట్టిరి. అవి బైబిలులో కనబడని దిగువ సంగతులలో కొన్ని : పరిశుద్ధ జలము (క్రీ॥శ॥ 113), లెంట్ (క్రీ॥శ॥ 140), యజ్ఞము (క్రీ॥శ॥ 157), శిశుబాప్తిస్మము (క్రీ॥శ॥ 185), చిలకరింపు (క్రీ॥శ॥ 250), మాస్ అనబడే యాగము (క్రీ॥శ॥ 370), బోధకుల బ్రహ్మచర్యము (క్రీ॥శ॥ 425), స్వామి దగ్గర పాపముల ఒప్పుకోలు (క్రీ॥శ॥ 500), పోపు (క్రీ॥శ॥ 606), వాద్య సంగీతము (10వ శతాబ్దము) మొదలగునవి.


మానవ కల్పిత ప్రమాణ పుస్తకములు, పారంపర్యాచారములు, ఆజ్ఞలు లేఖనముల వలె అధికారపూరిత మాయెను. వాటి వలన గ్రుడ్డివారు గ్రుడ్డివారిని నడిపించుచున్నట్లాయెను. అందువలననే "పరలోకమందున్న నా తండ్రి నాటని ప్రతిమొక్కయు పెల్లగింప బడునని" యేసు చెప్పారు (మత్తయి 15:13). మానవ కల్పిత సిద్ధాంతముల ననుసరిస్తు దేవుని కృపకు మనము పాత్రులము కాజాలము.

**– ఫిల్ సేండర్స్**

# దేవుని ఆశ్రయ పురము

## (God's City of Refuge)

*- Allen Webster*



వివిధ కాలములలో వివిధ సంస్కృతులలో ఆశ్రమ స్థానములనుపయోగించేవారు. యివి హంతకులకు, పట్టుబడినవారికి ఉపయోగించబడేవి.

ఆశ్రయం పురమును గూర్చిన అభిప్రాయము మానవ సంస్కృతులన్నిటికీ ముందు నుండే యుండెను. యిది మనకు పాత నిబంధనలో కనబడును. అది దేవుని మనస్సు నుండి ఉద్భవించెను. కొన్ని పరిస్థితులలో దేవుని ప్రజలు ఈ ఆశ్రయ స్థానములను కలిగియుండిరి. ఆరంభములో దేవుడు ఇశ్రాయేలీయులకు ఇట్లు చెప్పారు : "నరుని చావగొట్టిన వానికి నిశ్చయముగా మరణశిక్ష విధించవలెను. అయితే వాడు చంపవలెనని పొంచియుండకయే దైవికముగా వాని చేత ఆ హత్య జరిగిన యెడల వాడు పారిపోగల యొక

స్థలమును నీకు నిర్ణయించెదను" (నిర్గమ 21:13-14).

దేవుడు వారికి ఆశ్రయ మిచ్చుటయే గాక, వారి క్షేమమును గూర్చి కూడ ఆలోచించారు. సంఖ్యాకాండము 35:6-28లో ఆ స్థలము ఒక ఆశ్రయ పురముగానుండుటకు ఉద్దేశించబడినది. ద్వితీయోపదేశ కాండము 4:41-43లో యోర్దానుకు ఇవతల మూడు పురములు ఇందు నిమిత్తమై వేరుపరచబడెను.

ద్వితీయోపదేశ కాండము 19-21 అధ్యాయాలలో ప్రజల సంరక్షణార్ధము ఏర్పాటు చేయబడిన శాసనములున్నవి. తద్వారా మానవ ప్రాణము యొక్క విలువను గూర్చి తెలియజేయబడెను. ద్వితీయోపదేశకాండము 19వ అధ్యాయములో యోర్దానుకు ఆవల మరి మూడు ఆశ్రయ పురములను నియమించుటకు గాను హెచ్చరికలియ్య బడెను.

మోషే యిచ్చిన ఆజ్ఞలకు యెహోషువా ఎట్లు విధేయుడయ్యాడో యెహోషువ 20:1-9లో రికార్డు చేయుబడినది. ఇశ్రాయేలీయులు కానాను దేశమును స్వాధీనము చేసికొనిన మొదట్లోనే ఈ పురములను గూర్చిన ఆజ్ఞలను జారీ చేసాడు (యెహోషువ 20:2). ఆ పని జరిగించుటకది శ్రేష్టమైన సమయం ఏలయనగా ఆ దేశము పర్యవేక్షింపబడెను మరియు వారు దానిని తేలికగా మూడు భాగములు చేయగల్గిరి.

## నైతిక పూర్వోత్తరము

ఆశ్రయ పురములను గ్రహించుకొనక ముందు ఒకని ప్రాణమునిచ్చుటకు, తీసికొనుటకును దేవుని దృక్పధమును మొదట మనము గ్రహించవలెను. మానవుడు దేవుని స్వరూపమందు చేయుబడెను (ఆది.కా. 1:26-27). దేవుడు తన జీవపు ఊపిరి నూదగా మానవుడొక సజీవుడైన ఆత్మయాయెను (ఆది.కా. 2:7). గనుక ప్రాణము దేవుని వరము. దానినొక మారు తీసికొనిన యెడల మానవునికి ఎవరు ప్రాణము తిరిగి పోయలేరు.

ఎవడైనను ఒక మనుష్యుని చంపిన యెడల అది నర హత్య, లేక నర వధ యగును. గతంలో యున్న పగను బట్టి ఒకని చంపిన యెడల అది హత్యయగును (సంఖ్యా 35:20; 35:21). ఈర్ష్య, ద్వేషము, ఉద్రేకముల వలన చంపిన యెడల అది హత్యయే యగును (మత్తయి 5:21-22). చంపినవాడు ఇనుప వస్తువునుగాని, కర్రనుగాని, రాయినిగాని వినియోగించి యుండవచ్చును (సంఖ్యా 35:16; 35:18; 35:17,20).

మానవుడు గొప్ప అభివృద్ధి సాధించినను, ఈ భూగోళము నుండి నరహత్యను నిర్మూలించలేకపోయాడు. నిజానికి పూర్వపు దినముల కంటే ఈనాడు మానవ ప్రాణము స్వల్పమై

పోయింది. అమెరికాలో ప్రతి సంవత్సరము రెండు లక్షలకు పైగా హత్యలు జరుగుచున్నవి. భారతదేశములో దానికి రెండు మూడు రెట్లు ఎక్కువే జరుగుచున్నవి.

నరహత్యను గూర్చి పాత నిబంధనలో చాల కఠిన శాసనమున్నది. "ఒకడు చచ్చునట్లు వానిని ఇనుప ఆయుధముతో కొట్టువాడు నరహంతకుడు. ఆ నరహంతకునికి నిశ్చయముగా మరణశిక్ష విధింపవలెను. ఒకడు చచ్చునట్లు మరియొకడు రాతితో వాని కొట్టగా దెబ్బతినినవాడు చనిపోయిన యెడల కొట్టినవాడు నరహంతకుడగును. ఆ నరహంతకుడు నిశ్చయముగా మరణశిక్ష నొందును. మరియు ఒకడు చచ్చునట్లు మరియొకడు చేతికర్రతో కొట్టగా దెబ్బతినినవాడు చనిపోయిన యెడల కొట్టినవాడు నరహంతకుడగును. ఆ నరహంతకుడు నిశ్చయముగా మరణశిక్ష నొందును" (సంఖ్యా 35:16-18).

నోవహు ఓడ నుండి వెలుపలికి వచ్చిన తరువాత దేవుడు "నరుని రక్తమును చిందించు వాని రక్తము నరుని వలననే చిందింపబడును; ఏలయనగా దేవుడు తన స్వరూపమందు నరుని చేసెను" అని చెప్పెను (ఆది.కా. 9:6). రక్తమును చిందించువాని చేతులు అపవిత్రములు (ద్వితీ 21:7; సామె 6:17). రక్తము చిందింపబడిన నేల శపించబడినది (ఆది.కా. 4:10; సంఖ్యా 35:33; కీర్తన 106:38).

నరహత్య దేవునికి ఎంత హేయమైన దంటే ఆ కార్యమును చేసినవాని రక్తమే దాని యొుక్క పరిహారమాయెను. అపరాధము జరిగినప్పుడు దాని పరిహారము చెల్లింపబడవలెను. హత్య గావింపబడిన ప్రాణమును హంతకుడు తిరిగి తేలేడు గనుక అతడు తన ప్రాణమునే అర్పించవలెను.

ఒకడు ప్రమాదవశాత్తు మరొకని చంపిన యెడల మోషే ధర్మ శాస్త్ర ప్రకారము అట్టివాడు కూడ చంపబడ వలెను. అతడేమి జరిగించాడో అదే అతనికి కూడ జరిగింపవలెను. నిర్గమ 21:12-25 చూడుము. అయితే దేవుడు ఒకని హృదయమును దాని తలంపులను చూచును. 1సమూ 16:7; మత్తయి 5:21-22; 15:18-20; సామె 4:23 చూడుము.

## మోషే యిచ్చిన ఉదాహరణ

చెట్టును నరుకు యిద్దరు మనుష్యుల ఉదాహరణను మోషే తెలియజేసాడు. "ఒకడు చెట్లు నరుకుటకు తన పొరుగు వానితో కూడ అడవికి పోయి చెట్లు నరుకుటకు తన చేతితో గొడ్డలి దెబ్బ వేసినప్పుడు గొడ్డలి పిడి ఊడి వాని పొరుగువానికి తగిలి వాడు చనిపోయిన యెడల వాడు అంతకు ముందు తన పొరుగువాని యందు పగ పట్టలేదు గనుక వానికి మరణ దండన విధి లేదు. అయితే

హత్య విషయములో ప్రతి హత్య చేయు వాని మనస్సు కోపముతో మండు చుండగా, మార్గము దూరమైనందున వాడు నరహంతకుని తరిమి వాని కలిసికొని చావగొట్టక యుండునట్లు ఆ నరహంతకుడు పారిపోయి ఆ పురములలో ఒక దాని యందు జొచ్చి బ్రదుకును" (ద్వితీ 19:5-6).

ఇశ్రాయేలీయులు అరణ్యయాత్రలో యున్నపుడు ఆ నరహంతకుడు బలిపీఠపు కొమ్ములనాశ్రయించవచ్చును (నిర్గమ 21:13-14). గానివారు కానానులో స్థిరపడిన తరువాత బలిపీఠము నుండి దూరముగా వారు నివసింతురు గనుక దేవుడు వారికి ఆరు ఆశ్రయ పురములను ప్రత్యేకించెను.

మోషే యిచ్చిన ప్రత్యేక హెచ్చరికల వలన ఈ పురములను నేరస్థులు తమ స్వలాభము కొరకు వినియోగింప వీలు లేకుండెను.

ఆశ్రయ పురములు లేవీయుల పురములు. గనుక వాటిలో ఆశ్రయము నొందినవారు ప్రధాన యాజకుని బందీలుగా పరిగణింపబడుదురు. ప్రధాన యాజకుని మరణము వానికి స్వాతంత్ర్యము కలిగించును.

## నేడు మనము నేర్చుకొనదగినవి

మనకు బోధ కలుగు నిమిత్తము పాత నిబంధన వ్రాయబడినందు వలనను (రోమా 15:4), రాబోవు మేలులకు ఛాయవలె యుండినందునను (హెబ్రీ 10:1) ఈ ఆశ్రయ పురముల నుండి మనం యేమి నేర్చుకొనగలము? మోషే ధర్మశాస్త్రములో వాటిని గూర్చి మనం చదువుదుము. అయినను పాత నిబంధన వ్యక్తులు దానిలో ఆశ్రయము పొందినట్లు మనకు కనబడదు. వాటిలో కొందరు ఆశ్రయము పొందియుండేయుందురు, అయినను వారిని గూర్చి చెప్పబడలేదు.

ఆశ్రయ పురములు ఆశ్రయ మిచ్చునవి. నిజానికి పాపులకు సువార్త సంఘములో ఆశ్రయమిచ్చుచున్నది. మనలో ప్రతివాడు పిడి ఊడిపోయి తన మిత్రుని చంపిన పరిస్థితిలో యున్నాము. ఈ లోకమంతయు యేసుక్రీస్తును చంపిన అపరాధములో యున్నాము (హెబ్రీ 6:6). మనము పరోక్షముగను, అజ్ఞానము వలనను దానిని జరిగించాము (అపొ.కా. 3:17-18; 1కొరింథీ 2:6-8). హెబ్రీ 6:18లో "మన యెదుట ఉంచబడిన నిరీక్షణను చేపట్టుటకు శరణాగతులమైన మనకు....." అను మాటలు నరహత్య చేసినవాడు శరణు కొరకు ఆశ్రయ పురమునకు జొచ్చుట సూచించున్నవి. ప్రతి పాపియు ఒక విమోచకుని అవుసరాన్ని కలుగజేసాడు గనుక, ఈ లోకమునంతటిని నరహంతకులుగా దేవుడు పరిగణించును. ఇంకొక మాటలో నీవు, నేను కూడ యేసుక్రీస్తు మరణమునకు బాధ్యులమే.

విచిత్రం యేమంటే మనము చంపిన

క్రీస్తే మన విమోచకుడు. "మనుష్య కుమారుడు అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చెను" (మార్కు 10:45). "ఆ కుమారుని యందు మనకు విమోచనము అనగా పాపక్షమాపణ కలుగుచున్నది" యని పౌలు వ్రాసాడు (కొలస్స 1:14; ఎఫెసీ 1:7; 2తిమో 2:10; అపో.కా. 4:12).

## మన ఆశ్రయపురము క్రీస్తే

క్రీస్తే మన ఆశ్రయ దుర్గము (యోహాను 14:6; 15:4-5). సిలువపై ఆయన బలియగుట వలన పాపులందరు విమోచింపబడి ఆశ్రయము పొందునట్లు మనకొక ఆశ్రయపురము లభించినది (హెబ్రీ 6:17-19). "యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట బహుధైర్యము పుట్టించును. అట్టివారి పిల్లలకు ఆశ్రయ స్థానము కలదు" అని సొలొమోను చెప్పాడు (సామె 14:26). "దేవుడు మనకు ఆశ్రయమును దుర్గమునై యున్నాడు. ఆపత్కాలములో ఆయన నమ్ముకొనదగిన సహాయకుడు" అని కీర్తనకారుడు వ్రాసాడు (కీర్తన 46:1). "సైన్యముల కధిపతియగు యెహోవా మనకు తోడైయున్నాడు; యాకోబు యొక్క దేవుడు మనకు ఆశ్రయమైయున్నాడు" (కీర్తన 46:7,11). "ఆయనే నా కోట, నాకు ఆశ్రయము, నేను నమ్ముకొను నా దేవుడని నేను యెహోవాను గూర్చి చెప్పుచున్నానని" దావీదు మరల పలికాడు (కీర్తన 91:2; సామె 18:10).

అనుకొనకుండా ఒక మనుష్యుని చంపినవాడు సకాలమునకు ఆశ్రయ పురము చేరుకొని ఎట్లు సురక్షితుడగునో, అట్లే క్రీస్తునందున్నవాడు పాపమరణముల నుండి ఆశ్రయము నొందును (రోమా 8:1). గొర్రెపిల్ల రక్తము వలన విమోచింపబడినవారు సురక్షితులు. మిగతావారు కాదు (నిర్గమ 12:13). గనుక క్రీస్తు సంఘము పరిశుద్ధ పరచబడినవారికొక ఆశ్రయ స్థానమై యున్నది (అపో.కా. 20:32; రోమా 15:16; 1కొరింథీ 6:11; హెబ్రీ 10:14). దేవుని చేతులలో నుండి అపవాది మనలను తనవైపు ఆకర్షించు కొనజాలడు (యోహాను 10:29). నరహంతకుడు ప్రమాదవశాత్తు జరిగిపోయిందని ప్రతీకారము తీసికొనే వానికి చెప్పలేడు. అదే రీతిగా పాపియైన వాడు ప్రమాదవశాత్తు అనుకోకుండా జరిగిపోయిందని చెప్పలేడు (కీర్త 19:12).

అనుకోకుండా సంభవించిన బలహీనత వలన కలుగు పాపము (హెబ్రీ 12:1; 2పేతురు 2:20) దేవుడు లేడని చెప్పువాని పాపముతో సమానము కాదు. అయినను అట్టి పాపములను దేవుడు ఉపేక్షింపరు (హబక్కూకు 1:13). ప్రతి పాపమునకు తగిన ప్రతిఫలమును దేవుని న్యాయము కోరుచున్నది (హెబ్రీ 2:2-3).

అదే సమయంలో ఈ పాపులను కూడ దేవుడు ఉపేక్షింపజాలరు (నెహెమ్యా

9:31; రోమా 2:4). గనుక పాపులు తమ పాపముల పర్యవసానము నుండి తప్పించుకొను మార్గమును ఆయన కల్పించియున్నారు. ఆశ్రయ పురములు, క్రీస్తు సంఘము కూడ పరమందున్న దేవుడు కనికరము చూపుటకు ఆతురపడువాడును, శిక్ష విధించుటకు తొందరపడనివాడునని తెలియజేయు చున్నవి.

పౌలు క్రీస్తు సంఘమును హింసించినవాడు. అయినను అతడు కనికరింపబడ్డాడు. ఏలయనగా అజ్ఞానము వలన అతడు క్రీస్తు సంఘమును హింసించాడు (1తిమో 1:13,16). తన్ను సిలువ వేయుచున్న వారిని గూర్చి క్రీస్తు "తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు గనుక వారిని క్షమించుమని" ప్రార్థించారు (లూకా 23:34).

ఆశ్రయ పురమును గూర్చిన తలంపు మోషేది కాదు. అది ఇశ్రాయేలీయుల పెద్దల తలంపు కూడా కాదు (సంఖ్యా 35:9-11). మానవులు దేవుని కటాక్షము కొరకు వేడుకొనగా అది కలిగినది కాదు. అది తనకవుసరమని మానవుడు తలంచక ముందే దేవుడు దానిని కలుగజేసారు. అది పరమందున్న జాలి, కృప, కనికరము గల అదృశ్య దేవుని యొక్క దృశ్యరీతిగా యున్న గొప్ప బుజువైయున్నది.

ఆశ్రయ స్థానమును గూర్చి నేడు కూడ అట్లే యున్నది. సంఘము క్రీస్తుచే నిర్మింపబడినది (మత్తయి 16:18). అది దైవ సంకల్పము వలన కలిగినది (మత్తయి 28:18). ఆత్మతో నింపబడినది (1కొరింథీ 3:17). అది క్రీస్తు అప్పటికప్పుడే తీసికొనిన నిర్ణయము వలన కలిగినది కాదు గాని జగత్పునాది వేయబడక ముందు నుండే నిర్ణయించ బడినది (ఎఫెసీ 3:9-10).

పాపులు ఆశ్రయ పురమునకు పారిపోవుట వలన మాత్రమే మరణమును తప్పించుకొనగలరు. పురాతన ఇశ్రాయేలులో నరహంతకుడు తన ప్రాణరక్షణ కొరకు తన గ్రామపెద్దల యొద్దకు పోలేదు. తన ప్రాణ రక్షణార్థము సమాజ మందిరములోనికి పోలేదు. గాని తనపై పగతీర్చుకొనువాడు అతని పట్టుకొనకముందే ఆశ్రయపురములోనికి చొచ్చిన యెడల మాత్రమే అతడు రక్షింపబడును.

మనకున్న నిరీక్షణ అంతా క్రీస్తులోను ఆయన సంఘములోను మాత్రమే యున్నది. మనమాయన యొద్దకు పారిపోయి ఆయనలో కనుగొనబడవలెను (ఫిలిప్పీ 3:9). ఆయనలో మన పాపవిమోచన, క్షమాపణ మనకు లభించును (కొలస్స 1:14). సహోదరుల మీద నేరము మోపువాని నుండి ఇక్కడ మనకు రక్షణ కలదు (ప్రక 12:10; యోబు 1:9; 2:4-5; జెకర్యా 3:1-2; లూకా 22:31).

డినామినేషన్లలోను, లోక సంబంధ మతములలోను మనకు రక్షణ కలుగదు. ప్రభుత్వము గాని, ధనము గాని, విద్య గాని మరింకేమైనాగాని మనకు రక్షణ నివ్వదు. "మరి ఎవని వలనను రక్షణ కలుగదు; ఈ నామమునే మనము రక్షణ పొందవలెనుగాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరియే నామమున రక్షణ పొందలేము'' (అపొ.కా. 4:12). ఆత్మీయాశీర్వాదము లన్నియు క్రీస్తులోను, ఆయన శరీరములోను అనగా ఆయన సంఘములో మాత్రమే యున్నవి (ఎఫెసీ 1:3, 22-33).

క్రీస్తు సంఘములో మనకు లభించు ఆత్మీయాశీర్వాదములు ఈరీతిగా యున్నవి :

రక్షణ (2తిమో 2:10; ఎఫెసీ 5:23)

విమోచన (కొలస్స 1:13-14; ఎఫెసీ 1:7)

క్షమాపణ (కొలస్స 1:13-14; ఎఫెసీ 1:7)

శిక్ష లేదు (రోమా 8:1)

పరిశుద్ధత (1కొరింధీ 1:2)

దేవుని వాగ్దానములన్నియు (2కొరింధీ 1:20; ఎఫెసీ 3:6)

సమాధానము (2కొరింధీ 5:19; ఎఫెసీ 2:16)

నూతన సృష్టియగుట (2కొరింధీ 5:17)

సర్వ సంపదలు (కొలస్స 2:3-4)

ఆత్మీయ జీవితము (1యోహాను 5:11-12)

పరిపూర్ణత (కొలస్స 2:10)

ఈ దీవెనలు లేకుండా ప్రజలు రక్షింపబడగలరా? రక్షింపబడలేరు. ఈ దీవెనలు లభించు చోటుకు ప్రతి వారు చేరుకొనవలెను. అవి క్రీస్తులోను ఆయన సంఘములోను యున్నవి.


నీవు క్రైస్తవుడవు కావలెనంటే దేవుని వాక్యమును వినవలెను (రోమా 10:17). క్రీస్తు నందు విశ్వాసముంచవలెను (యోహాను 3:16). నీ పాపముల విషయము మారుమనస్సు పొందవలెను (లూకా 13:3). నీ విశ్వాసమును ఒప్పుకొని (మత్తయి 10:32) పాప క్షమాపణ నిమిత్తము క్రీస్తులోనికి బాప్తిస్మము పొందవలెను. క్రీస్తు సంఘమే నీ ఆశ్రయపురము!! ఈనాడే దానిలోనికి చేర్చబడుము.

**- ఎలెన్ వెబ్‌స్టర్**



# సౌలు రక్షించబడినప్పుడు ఎక్కడ రక్షింపబడ్డాడు?
# (Where was Saul Saved Whom He was Saved?)

***- Royce Frederick***



యేసుక్రీస్తుకు అత్యంత విరోధిగా యున్నవాడు తార్సువాడైన సౌలు. అతడు యెరూషలేములో యున్న సంఘమును ఘోరముగా హింసించి దానిని చెదరగొట్టాడు (అపొ.కా. 8:1-4). తదుపరి మిగతా పట్టణాలలో యున్న క్రైస్తవులను ఘోరముగా హింసించి వారిని సమూలంగా నాశనము గావించ యత్నించాడు (అపొ.కా. 26:11). "సౌలు ఇంకను ప్రభువు యొక్క శిష్యులను బెదరించుటయును, హత్య చేయుటకును తనకు ప్రాణాధారమైనట్టు ప్రధాన యాజకుల యొద్దకు వెళ్లి యీ మార్గమందున్న పురుషులనైనను స్త్రీలనైనను కనుగొనిన యెడల వారిని బంధించి యెరూషలేముకు తీసికొని

వచ్చుటకు దమస్కులోని సమాజముల వారికి పత్రికలిమ్మని అడిగెను" (అపొ.కా. 9:1-2).

అయితే దమస్కులోని సమాజ మందిరము వారికి అతడివ్వాలని తలంచిన వర్తమానమునకును అతడిచ్చిన వర్తమానమునకు చాల తేడాయున్నది. "వెంటనే సమాజ మందిరములలో యేసే దేవుని కుమారుడని ఆయనను గూర్చి అతడు ప్రకటించుచు వచ్చెను" (అపొ.కా. 9:20).

సౌలు యొుక్క మనస్సును, వర్తమానమును మార్చినదేమిటి? దమస్కుకు పోవు మార్గములో యేసు అతనికి ప్రకాశమానమైన వెలుగులో కనబడెను. అతడు నేల మీద పడెను. తదుపరి యేసు అతనితో మాటలాడిన తరువాత సౌలు లేచి, కనుచూపు లేకయుండెను. గనుక యేమీ చూడలేకుండెను. అతనితో యున్న వారి సహాయముతో అతడు దమస్కుకు చేరుకొనెను. అక్కడ అతడు మూడు రోజుల మట్టుకు చూడలేకుండెను, అన్న పానములు పుచ్చుకొనకుండా యుండి ప్రార్ధనలో గడిపెను (అపొ.కా. 9:3-9,11). తరువాత తాను వ్రాసిన పత్రికలలో రక్షింపబడిన వారిలో ఒకనిగా తన్ను తాను జమ చేసికొనెను (1తిమో 1:15-16; 2తిమో 1:8-9; తీతు 3:5).

**గనుక సౌలు రక్షించబడినప్పుడు ఎక్కడ వుండెను? :** సౌలు యేసును చూడగానే విశ్వాసము వలన అక్కడే రక్షింపబడెనని అనేకులు తలంతురు. మరొక బోధకుడు సౌలు దమస్కు మార్గములో వెలుగును చూస్తు గుర్రము మీద నుండి క్రింద పడుచు రక్షింపబడెనని చెప్పాడు. అయితే బైబిలులో గుర్రమును గూర్చి ఈ సందర్భములో ఎక్కడా చెప్పబడలేదు. నిజానికి సౌలును అతనితో యున్న వారును నడుచుచు వెళ్లుచుండిరి. ప్రభువతని గ్రుడ్డివానిగా చేసిన తరువాత అతనితో యున్నవారతని "చెయ్యి పట్టుకొని దమస్కులోనికి నడిపించిరి" (అపొ.కా. 9:8; 22:11). ఈ గుర్రము సంగతిని మనుష్యులు చేర్పించిరి గాని దేవుడు కాదు. అట్లే అతడు దమస్కు మార్గములోనే రక్షింపబడ్డాడను అభిప్రాయము మానవునిదే గాని దేవునిది కాదు.

నిజానికి సౌలు దమస్కు చేరుకొనిన తరువాతనే రక్షింపబడెనని దమస్కు మార్గములో కాదని బైబిలు బోధించు చున్నది. అంధుడైన సౌలు దమస్కులో ఒకని యింటిలో కనిపెట్టుచుయుండగా అననీయ అనునొకని ప్రభువు అతని దగ్గరకు పంపారు. అననీయ అతని స్వస్థపరచి, యేసును గూర్చి అతనికి బోధించాడు. చివరిగా "గనుక నీవు తడవు చేయుట ఎందుకు? లేచి ఆయన నామమును బట్టి ప్రార్ధన చేసి బాప్తిస్మము పొంది నీ పాపములను కడిగివేసికొను

మని” అతనికి చెప్పాడు (అపొ.కా. 22:16).

**సౌలు దమస్కు మార్గములో రక్షింప బడలేదని యిది విశదీకరించుచున్నది :** మూడు దినముల తరువాత అననీయ అను సువార్తికుడు అతనితో మాట్లాడు వరకు అతడు పాపములతోనే యున్నాడు. సౌలు ఇంకా ఏ మాత్రము కనిపెట్టనవు సరము లేదు. క్రీస్తునందలి విశ్వాసము ద్వారా బాప్తిస్మము పొంది అతడు సువార్తకు లోబడ్డాడు. “అతడు లేచి బాప్తిస్మము పొందెను” (అపొ.కా. 9:18). అతడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినప్పుడు క్రీస్తు రక్తములో అతని పాపములు కడిగివేయబడెను. దేవుని కృప వలన సౌలు విశ్వాసము ద్వారా బాప్తిస్మము పొంది రక్షింపబడెను.

నాడు సౌలుకు దర్శనమిచ్చినట్లు యేసు నేడు ఎవరికి దర్శనమిచ్చుట లేదు. అవును సౌలు యొక్క జీవిత సంఘటనను బట్టి ఆయన ఇంకా మనలను దీవించుచునేయున్నారు. పిదప సౌలు పౌలుగా పిలువబడ్డాడు (అపొ.కా. 13:9). అతడు యేసుకు సమర్పించుకొన్న శిష్యుడై అనేకులైన యూదులను, అన్యజనులను క్రీస్తులోనికి, రక్షణలోనికి నడిపించాడు.

## రక్షణ స్థావరము

రక్షణ స్థావరము క్రీస్తులో యున్నదని పౌలు ద్వారా క్రీస్తు మనకు బోధించుచున్నారు. (రోమా 8:1; 2కొరింథీ 5:17; 1 థెస్స 4:16; 1పేతురు 5:14). గలతీయలోని క్రైస్తవులు క్రీస్తులోనికి ఎట్లు ప్రవేశించారో అతడు వారికి జ్ఞాపకము చేసాడు : “యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు'' (గలతీ 3:26-27). ఇవియు, మరికొన్ని లేఖనములు ఒకడు ప్రభువు నందు విశ్వాసముంచి, మారుమనస్సు పొంది ఆయనలోనికి బాప్తిస్మము పొందినప్పుడు రక్షింపబడు నని చెప్పుచున్నవి (యోహాను 3:16; 3:36; రోమా 6:3-5; కొలస్స 2:12).


దమస్కు మార్గములో యుండగా సౌలు రక్షింపబడలేదని మన మెరుగుదుము. మూడు దినముల తరువాత అతడింకా పాపములతోనే యున్నాడు. అతడు కృప ద్వారా విశ్వాసము వలన రక్షింపబడ్డాడని మనమెరుగుదుము (ఎఫెసీ 2:4-10). అతడు విశ్వాసము ఒక్కదాని వలననే రక్షింపబడలేదు. సరిగదా అతడు విశ్వాసము ద్వారా బాప్తిస్మము పొందినప్పుడు రక్షింపబడెను. అతడు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొంది రక్షింపబడెను (అపొ.కా. 2:38; 8:36-38; 1పేతురు 3:21).

**– రోయస్ ఫ్రెడరిక్**

# ధర్మశాస్త్రము నొద్దకు మరలితే...?

## (Going Back to the Law?)

*- Albert Gardner*



పాత నిబంధన దైవికమైన చట్టము. అది మోషే ద్వారా దేవునిచే ఇయ్యబడెను. అయినను వారొక క్రొత్త నిబంధన కొరకు ఎదురు చూడవలెనని ఆ రోజుల్లోనే వారికి చెప్పబడెను : ''ఇదిగో నేను ఇశ్రాయేలువారితోను యూదావారితోను క్రొత్త నిబంధన చేయు దినములు వచ్చుచున్నవి; ఇది యెహోవా వాక్కు" అని ఆయన తెలియజేసెను (యిర్మీయా 31:31). గనుక మొదటి నిబంధన నిరంతరము వుండుటకు ఉద్దేశించ బడినది కాదు.

''మనము విశ్వాసము ద్వారా నీతిమంతులముగా తీర్చబడునట్లు క్రీస్తునొద్దకు మనలను నడిపించుటకు" ధర్మశాస్త్రము ఇయ్యబడెను (గలతీ 3:24-25). అది దాని పనిని నెరవేర్చి సిలువ యొద్ద అంతమాయెను (కొలస్స 2:14). ధర్మశాస్త్రము యూదులను అన్యజనులను వేరుచేసెను. వారి మధ్య నున్న గోడను యేసు పడగొట్టి అందరు క్రీస్తులో ఏకమైయుండునట్లు చేసెను (ఎఫెసీ 2:14).

ప్రజలు ధర్మశాస్త్రమునొద్దకు మరలిపోయే ప్రమాదము ఎల్లవేళలా యున్నది, గాని అట్లు మరలినవారికి కలుగు పర్యవసానములు తీవ్రమైనవి. పౌలు సున్నతిని గూర్చి చర్చించాడు, ఏలయనగా "కొందరు యూదయ నుండి వచ్చి - మీరు మోషే నియమించిన ఆచారము చొప్పున సున్నతి పొందితేనే గాని రక్షణ పొందలేరని" బోధించు

చుండిరి (అపో.కా. 15:1). పౌలు ఇట్లు చెప్పాడు : "చూడుడి మీరు సున్నతి పొందిన యెడల క్రీస్తు వలన మీకు ప్రయోజనమేమియు కలుగదని పౌలను నేను మీతో చెప్పుచున్నాను. మీలో ధర్మ శాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడు వారెవరో వారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరుచేయబడియున్నారు, కృపలో నుండి తొలగిపోయియున్నారు" (గలతీ 5:3-4).

నేడు మనము పాత నిబంధన పాటించాలని చెప్పేవారికి కలుగు మూడు పర్యవసానములున్నాయి.

**మొదటిగా మనం ధర్మశాస్త్రమంతటికీ బద్ధులమైయున్నాము :** మనము ధర్మశాస్త్రము నాచరింపమొదలిడితే దానినంతటినీ ఆచరింపబద్ధులమై యుందుము (గలతీ 5:3). అనగా జంతుబలులనర్పించాలి. ప్రతి ముఖ్యమైన యూదుల పండుగకు యెరూషలేము వెళ్లాలి మరియు ధర్మశాస్త్రమునతిక్రమించుట వలన కలుగు శిక్షలకు బద్ధులమైయుండాలి. ధర్మశాస్త్రమంతయు కేవలము పది యాజ్ఞలే కాదు. పాత నిబంధనలో మనకిష్టమైన వాటిని ఎంచుకొని మిగతా వాటిని విసర్జించలేము. ఆచరిస్తే దానినంతటినీ ఆచరించాలి.

**రెండవదిగా క్రీస్తు మనకు నిష్ప్రయోజనమగును :** ధర్మశాస్త్రము సిలువ యొద్ద ఎత్తివేయబడెను గనుక ఇక మీదట అది ఎవరిమీదను అధికారము కలిగినది కాదు. ఒకడు ధర్మశాస్త్రము వలన నీతిమంతుడుగా తీర్చబడితే, యేసు యొక్క సిలువ ప్రయోజనమేమి? కొట్టివేయబడిన ధర్మశాస్త్రము వలన మనము రక్షింపబడగలిగితే క్రీస్తు చనిపోయినది వ్యర్థమే.

**మూడవదిగా మనము కృపలో నుండి తొలగిపోవుదుము :** ధర్మశాస్త్రము వలన ఎవడును నీతిమంతుడుగా తీర్చబడలేడు. దానిని తొలగించుట ద్వారా సువార్త ద్వారా రక్షింపబడే మార్గము తెరువబడెను. మనము దేవుని దయ గలిగి ఆయన కృప ద్వారా రక్షింపబడ గలము.

ఒకడు ధర్మశాస్త్రము వైపు తిరిగి వెళ్లాలని ప్రయత్నించిన యెడల అతడు కృపలో నుండి తొలగిపోయినవాడు. సువార్తకు లోబడుట ద్వారా మనకు రక్షణ కలుగును. ఇంకొక మాటలో మనము కృప ద్వారా రక్షింపబడుదుము.

మొట్టమొదటిగా సువార్త ప్రకటింప బడినప్పుడు, రక్షణ పొందే షరతులు ప్రకటింపబడెను. ఆ షరతులకు లోబడిన వారు ధర్మశాస్త్రము వలన గాక కృప వలననే రక్షింపబడిరి. వారు దేవుని దయ కలిగియుండిరి. గాని ధర్మశాస్త్రము నొద్దకు మరలిపోయిన యెడల ఆయన దయను కోల్పోవుదురు.

**– ఆల్బర్ట్ గార్డ్‌నర్**

# నాశనమునకు ఐదు మెట్లు

## (Five Steps to Destruction)

*- Dan Walker*

ఇశ్రాయేలు, యూదా దేశముల యొక్క క్లిష్ట పరిస్థితులలో యిర్మీయా ప్రవక్తగా పిలువబడెను. ఉత్తర దేశమైన ఇశ్రాయేలు అప్పటికే బానిసత్వములోనికి కొనిపో బడిరి. క్రీ॥పూ॥ 700 సంవత్సరముల క్రితమే తన పాపములను గూర్చి యెషయా ఇశ్రాయేలు దేశమును హెచ్చరించెను. అయినను వారు వినలేదు, అతని హెచ్చరికలను లక్ష్య పెట్టలేదు.

దక్షిణ భాగమున నున్న యూదా గోత్రమునకు ప్రవక్తగా యిర్మీయా పిలువ బడెను, గాని తన వయస్సును బట్టి ఆ పనికి తగురీతిగా సిద్ధపడినవాడను కానని అతడు తలంచాడు (యిర్మీయా 1:5–6). గాని యెహోవా దేవుడు అతని విషయమై సంకల్పించియుండెను. "యిదిగో నేను నీ నోట నా మాటలు ఉంచి యున్నాను, పెల్లగించుటకును విరుగగొట్టుటకును నశింపజేయుటకును, పడద్రోయుటకును కట్టుటకును, నాటుటకును నేను ఈ దినమున జనుల మీదను రాజ్యముల మీదను నిన్ను నియమించియున్నాను" అని యెహోవా అతనికి సెలవిచ్చెను (యిర్మీయా 1:9–10). అదే గ్రంథములో తదుపరి కాలములో యిర్మీయా పడిన భయము బలపడెను. అయితే అతని భయము కంటే ప్రకటించాలనెడి కాంక్ష గొప్పగా యుండెను. "ఆయన పేరు నేనెత్తను ఆయన నామమును బట్టి ప్రకటింపను అని నేననుకొంటినా? అది నా హృదయములో అగ్ని వలె మండుచు నా యెముకలలోనే మూయబడి యున్నట్లున్నది; నేను ఓర్చి యోర్చి విసికియున్నాను, చెప్పకమానలేను" అని అతడు పలికాడు (యిర్మీయా 20:9).

యిర్మీయా కాలము మన వలెనే యుండెను. అది సౌభాగ్యవంత సమయము గాని ఆత్మీయముగా బీద స్థితి, భక్తిహీనత ప్రబలియున్న కాలము. యిర్మీయా కాలములో నరకమునకు పోవు సమాజమును కనుగొందుము. నాశనము నకు వారు పోయిన ఐదు మెట్లను ఇప్పుడు గమనించుదాము.

**యెహోవా వాక్యము నందు వారికి సంతోషము లేదు :** (యిర్మీయా 6:10). "జ్ఞానులు అవమానము నొందినవారైరి. వారు విస్మయమొంది చిక్కున పడి యున్నారు, వారు యెహోవా వాక్యమును నిరాకరించినవారు, వారికి ఏపాటి జ్ఞానము కలదు?" (యిర్మీయా 8:9), వారు యెహోవా మాట వినని వారు, శిక్షకు లోబడనొల్లనివారు (యిర్మీయా 7:28),

వారు ముందుకు వెళ్లుటకు బదులు వెనుకకు వెళ్లిరి (యిర్మీయా 7:24).

**అందరు మోసము చేసి దోచుకొను వారు :** (యిర్మీయా 6:13). యెషయా వారిని “ఎంత తినినను తృప్తి లేని కుక్కలుగా” పోల్చుచున్నాడు (యెషయా 56:11). ధనాపేక్ష విగ్రహారాధనయని మనము గమనించాలి (కొలస్స 3:5; లూకా 12:15). వెండి బంగారములతో రక్షణను సంపాదించుకొనలేము (జెఫన్యా 1:18). సరిగదా మనం భూమి మీద సమకూర్చుకొనిన సంపదను బట్టి దేవుడు సంతోషించరు. మనం పరలోక మందు ధనమును కూర్చుకొనాలి. సంతుష్టి సహితమైన జీవితాన్ని జీవించాలి (మత్తయి 6:19-24; హెబ్రీ 13:5).

**సమాధానము లేని సమయమున వారు సమాధానము, సమాధానము అని చెప్పిరి :** (యిర్మీయా 6:14). వారి చుట్టూ యున్న సమస్యలను వారు గుర్తించలేదు. సంఘములు ఎదుర్కొనుచున్న సమస్యలను నేడు అనేకులు గుర్తించరు. ప్రతి కాలమందును యున్న అబద్ధ బోధకులను గూర్చి బైబిలు చెప్పుచు యున్నది. “మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధించుదురు” (2పేతురు 2:1). ఆశీర్వాద కాలములో మనము జీవించు చున్నను మనం ఎల్లవేళలా జాగ్రత్త కలిగి యుండాలి (కొలస్స 2:8).

**వారు ఏ మాత్రము సిగ్గుపడలేదు :** (యిర్మీయా 6:15). నీతిహీనులు సిగ్గు ఎరుగరు అని జెఫన్యా చెప్పాడు (జెఫన్యా 3:5). సిగ్గుపడే రోజులు గతించి పోయాయి. అసభ్యకర వస్త్రధారణ పరిపాటి అయిపోయింది. ప్రజలకు సిగ్గు యేమీ లేనే లేదు. దుర్మార్గపు పిల్లలు, రౌడీలుగా తిరిగేవారిని ఎదురించే వారు లేరు. మనం దేవుని యొక్క పవిత్రస్థాయికి తిరిగి చేరుకోవాలి.

**వారు పురాతన మార్గములలో నడుచుకొనుటకు నిరాకరించిరి :** (యిర్మీయా 6:16). మార్పు కావాలని గగ్గోలు పెట్టేవారు చాల మంది యున్నారు. క్రొత్త సంగతులు కాంక్షించుదురు. అయితే ఆదిలో బైబిలు యేమి చెప్పెనో అదే యిప్పుడును చెప్పుచున్నది. క్రొత్త నిబంధన క్రైస్తవ్యము, క్రీస్తు సంఘము 2000 సంవత్సరముల కంటే పురాతనమైనదని మనము గ్రహించుకోవాలి. దేవుని వాక్యమైన “పురాతన మార్గము లను” మనము అన్వేషించాలి.


పాత నిబంధన నుండి మనం గొప్ప పాఠములను నేర్చుకొనవచ్చును. బైబిలును చదువుచుండగా వీటిని మనస్కరించి చదువుకొందుము గాక.

**– డాన్ వాకర్**

# దేవుని ఆలయము

## (God's Temple)

***- John Harris***



కొరింధులో యున్న క్రీస్తు సంఘమునకు పౌలు ఇట్లు చెప్పాడు : "మీ దేహము దేవుని వలన మీకు అనుగ్రహింపబడి, మీలోనున్న పరిశుద్ధాత్మకు ఆలయమై యున్నదని మీరెరుగరా? మీరు మీ సొత్తు కారు, విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి" (1కొరింధీ 6:19,20). కొరింధులోని ప్రజలు ఈ లోకభారములను విడిచి సువార్తకు విధేయులై నిజదేవుని, యేసుక్రీస్తును అంగీకరించిరి. వారు క్రైస్తవులు, క్రీస్తు సంఘస్థులు అయిరి. "మీరు మీ సొత్తు కారు" అని పౌలు వారికి చెప్పాడు. మన దేహము దేవునికే చెందును. ఆయన తన స్వరక్తముతో మనలను కొన్నారు. మన శరీరాత్మలు ఆయనవే. అందువలన మన దేహముతో దేవుని మహిమ పర్చాలి.

క్రైస్తవుడైన వాడు తన శరీరాన్ని దుర్వినియోగం చేసినా, అపవిత్రపరచినా అతడు దేవుని ఆత్మ నివసించు ఆలయాన్ని అపవిత్ర పరుచును. "మీరు దేవుని ఆలయమై యున్నారనియు, దేవుని ఆత్మ మీలో నివసించుచున్నాడనియు మీరెరుగరా? ఎవడైనను దేవుని ఆలయమును పాడు చేసిన యెడల దేవుడు వానిని పాడుచేయును" (1కొరింధీ

3:16,17). మనం దేవుని ఆలయమై యున్నాము గనుక, దేవునితో పాడుచేయబడకుండు నిమిత్తము మన దేహములను అపవిత్రపరచకూడదు.

పాపమును గూర్చి మతశాఖలవారు వివిధ రీతులుగా బోధింతురు. మరి కొందరేమో శరీరమే గాని ఆత్మ పాపము చేయదంటారు. అయితే ఈ సమస్యకు బైబిలే జవాబిచ్చుచున్నది : "పాపము చేయువాడే మరణమునొందును" (The Soul that sinneth, it shall die) అని యెహేజ్కేలు 18:4లో పరిశుద్ధాత్ముడు చెప్పాడు. గనుక "శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి" యని అపొ.పౌలు చెప్పాడు (రోమా 6:12). మరల శరీర కార్యములు చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరని అతడు చెప్పాడు. అవేవనగా "జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము, ద్వేషములు, కలహము, మత్సరములు, క్రోధములు, కక్షలు, భేదములు, విమతములు, అసూయలు మత్తతలు, అల్లరితో కూడిన ఆట పాటలు మొదలైనవి" (గలతీ 5:20-21).

మానవుని ఆత్మ పాపము చేయును. ఆ పాపము శరీరములో చేయును. అందువలనే, "మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసు రాకడ యందు నిందారహితముగాను సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక''యని పౌలు ప్రార్థించాడు (1థెస్స 5:23).

కొందరు పొగ త్రాగుచు, వారి దేహములను దేవునికి పవిత్రమైన ఆలయముగా యుంచుచున్నామని తలస్తారు. అయితే "పరిశుద్ధమును దేవునికి అనుకూలమైన సజీవ యాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనాలని'' మనకు చెప్పబడియున్నది (రోమా 12:1). క్రైస్తవులైన వారు పొగత్రాగుచు, మద్యపానము వగయిరా చేయుచు తమ శరీరములను పవిత్రముగా ఎట్లుంచు కొనగలరో నేనెరుగను. పొగత్రాగుట వలన శరీరానికి ఎంత హాని కలుగునో ఏ వైద్యుని అడిగినా చెప్పును. రోగియైన వారికి వైద్యుడవుసరమని యేసు చెప్పారు. సిగరెట్లు తయారుచేసే కంపెనీల వాళ్లే పొగత్రాగుట హానికరమని చెబుతారు. అట్లు ప్రకటిస్తారు. అయినా కోట్లాది ప్రజలు తమ డబ్బిచ్చి హాని కొని తెచ్చుకొనుచున్నారు.

క్రైస్తవులు తమ శరీరములను పవిత్రముగా ఉంచుకోవాలి. ఆత్మ నివసించు గృహమది. మన శరీరాలను పాడుచేసుకొంటే, దేవుడు మనలనే బాధ్యులుగా ఎంచును. అందువలన మన హృదయాలను, దేహములను ఎల్లవేళలా పవిత్రంగా ఉంచుకోవాలి.

**- జాన్ హేరిస్**

# తల్లిదండ్రులను గౌరవించుట

# (Respect for Parents)

***- Charles E. Burch***



మోషే ద్వారా దేవుడిచ్చిన పది యాజ్ఞలలో 5వ ఆజ్ఞ ఇట్లు చెప్పుచున్నది. "నీ దేవుడైన యెహోవా నీకనుగ్రహించు దేశములో నీవు దీర్ఘాయుష్మంతుడగునట్లు నీ తల్లిని తండ్రిని సన్మానించుము" (నిర్గమ 20:12). పాత నిబంధన కాలంలో తలిదండ్రులను సన్మానించాలని మోషే ద్వారా దేవుడెట్లు ఆజ్ఞాపించారో అట్లే క్రొత్త నిబంధనలో పౌలు ఇట్లు చెప్పాడు : "పిల్లలారా ప్రభువు నందు మీ తలిదండ్రులకు విధేయులై యుండుడి; ఇది ధర్మమే. నీకు మేలు కలుగునట్లు నీ తల్లిని తండ్రిని సన్మానింపుము; అప్పుడు నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడ వగుదువు. ఇది వాగ్ధానముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది.

మొండివాడై తిరుగుబాటు చేయు కుమారునికి మరణశిక్షను విధించాలని దేవుడు ఆజ్ఞాపించారు (ద్వితీ 21:18-21). ఈ యాజ్ఞను క్రీస్తు కూడ ఎత్తి చూపారు : "తలిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను

తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు ఆజ్ఞాపించెనని'' ఆయన చెప్పారు (మత్తయి 15:4). "నిన్ను కనిన నీ తండ్రి ఉపదేశము అంగీకరించుము, నీ తల్లి ముదిమ యందు ఆమెను నిర్లక్ష్యము చేయకుము" అని సొలొమోను చెప్పాడు (సామె 23:22).

తలిదండ్రులను గౌరవించి, ప్రేమించి, సన్మానించే బాధ్యతను దేవుడు ప్రతి మనుష్యునికి అప్పగించారు. అయితే యేసు కాలము నాటి శాస్త్రులు, పరిసయ్యులు ఈ యాజ్ఞను దాటవేసే మార్గమునెంచుకొన్నారు. వారిని గద్దించుచు యేసు ఇట్లు చెప్పారు : ''మీరైతే ఒకడు తన తండ్రినైనను, తల్లినైనను చూచి నా వలన నీకేది ప్రయోజనమో అది దేవార్పితమని చెప్పిన యెడల అతడు తన తండ్రినైనను, తల్లినైనను ఘనపరచనక్కరలేదని చెప్పుచున్నారు. మీరు మీ పారంపర్యాచారము నిమిత్తమై దేవుని వాక్యమును నిరర్ధకము చేయుచున్నారు" (మత్తయి 15:5-6).

వృద్ధాప్యములో యున్న తలిదండ్రులకు సహాయము చేయుట మాని, దానిని వారు దేవునికర్పించేసారని చెప్పేవారు. "అయినను ఒకడు తన తల్లినైనను తండ్రినైనను చూచి నా వలన నీకు ప్రయోజనమగునది ఏదో అది కొర్బాను అనగా దేవార్పితమని చెప్పిన యెడల, తన తండ్రికైనను, తల్లికైనను వానిని ఏమియు చేయనియ్యక, మీరు నియమించిన మీ పారంపర్యాచారము వలన దేవుని వాక్యమును నిరర్ధకము చేయుదురు" (మార్కు 7:11-12).

కొర్బాను అనగా సాధారణముగా ఒట్టుపెట్టుకొని ప్రత్యేకముగా ఉంచబడినది. అది దేవుని సేవ కొరకై ప్రత్యేకింపబడినది గనుక దానిని ఇంకెవరికీ వినియోగింప వీలుపడదు. వారి పారంపర్యాచారములు ఇవ్విధముగా తమ స్వార్ధము నిమిత్తము ఒక మార్గము నెంచుకొన్నాయి. ''మీరు మీ పారంపర్యాచారముల వలన దేవుని వాక్యమును నిరర్ధకము చేయుచున్నారని యేసు చెప్పెను (మత్తయి 15:6).

నేటి సంగతి ఎట్లున్నది? మున్నెన్నడు లేని విధంగా తలిదండ్రులు ఎక్కువ అగౌరవపరచబడుచున్నారు. అయినను పాత నిబంధన కాలములో అది ఎంత పాపమో నేడును అది అంతే పాపము. చిన్న పిల్లల హింసను గూర్చి తరచు మనము వినుచుయుంటాము. అది ఘోరం. గాని తలిదండ్రుల హింసను గూర్చి మనం ఎక్కువ వినము. మన భాషలోను, ఆదరణలోను తలిదండ్రులను గాయపరచగలము. అధికారమును గౌరవించి, దానిని మన బిడ్డలకు నేర్పించాలి.

**- చార్ల్స్ బక్**

# గృహములో క్రైస్తవులు
# (Christians in the Home)

*- Beth Johnson*



### భర్తలు

''భర్తలారా మీ భార్యలను ప్రేమించుడి, వారిని నిష్టూరపెట్టకుడి'' (కొలస్స 3:19). భర్తకు భార్య విధేయురాలైయుండాలి. ఆ విషయంలో ఆమెకు కొంత సమయం పట్టవచ్చును. భార్య విధేయురాలైయుండాలనే ఆజ్ఞ ఆమెకియ్యబడినది. అయితే అందు విషయమై భర్త ఆమెను బలత్కారము చేయకూడదు.

క్రీస్తు తన సంఘమును ప్రేమించి దాని కొరకు తన్ను తాను అప్పగించు

కొనిన రీతిగా భర్తలు తమ భార్యలను ప్రేమించాలి (ఎఫెసీ 5:25-28). నిన్ను నీ పనిని ఆమె కంటె ఘనముగా ఎంచుకొంటే, అది ఈ ఆజ్ఞతో సరితూగదు. భార్య పరిశుద్ధురాలుగను, నిష్కళంకముగను యుండునట్లు ఆమెను ప్రోత్సహించుటే ముఖ్యోద్దేశము. ఆమె యొక్క మానసిక, శారీరక, భావప్రేరిత, ఆధ్యాత్మిక క్షేమము కొరకు ఆమె యెడల ప్రేమను కనుబరచాలి.

పైన చెప్పబడిన జ్ఞానము మృదువైనది, శాంతియుతమైనది. మరియు సులభముగా లోబడునది (యాకోబు 3:17). శారా యొక్క మాటలను వినవలెనని దేవుడు అబ్రాహాముకు చెప్పారు. ఒకని మనస్సు మార్చుకొనుట బలహీనతకు గురుతు కాదు (ఆది.కా. 21:2).

## భార్యలు

"భార్యలారా, మీ భర్తలకు విధేయులై యుండుడి; ఇది ప్రభువును బట్టి యుక్తమై యున్నది" (కొలస్స 3:18). భార్యలు అన్ని విషయములలోను తమ భర్తలకు లోబడియుండుట యుక్తమైనది. సంఘము కూడ అట్లే క్రీస్తుకు లోబడి యుండాలి (ఎఫెసీ 5:22-24). దేవుని విషయంలో అతడామెతో వ్యతిరేకిస్తేనే ఆమె అతనికి అవిధేయురాలు కావచ్చును (అపొ.కా. 5:29). "యోగ్యురాలు తన పెనిమిటికి కిరీటము, సిగ్గు తెచ్చునది వాని యెముకలకు కుళ్లు" (సామె 12:4).

## తండ్రులు

మీ పిల్లలకు శిక్షణ ఇయ్యుడి; వారిని నిరుత్సాహపరచకుడి. "తండ్రులారా, మీ పిల్లలకు కోపము రేపక ప్రభువు యొక్క శిక్షణలోను బోధలోను వారిని పెంచుడి" (ఎఫెసీ 6:4). "తండ్రులారా మీ పిల్లలు మనస్సు కృంగకుండునట్లు వారికి కోపము పుట్టింపకుడి" (కొలస్స 3:21).

పిల్లలను సరియైన రీతిలో పెంచే బాధ్యతను దేవుడు తండ్రులకు అప్పగించారు. పిల్లలు సరియైన రీతిగా ఎదగాలంటే తండ్రులు తమ బాధ్యతను వహించుటలో చురుకుదనము కలిగి యుండాలి. వారి భౌతికావసరములు తీర్చుట యుక్తమే గాని ముఖ్యంగా వారు నడువవలసిన త్రోవను వారికి నేర్పాలి (సామె 22:6).

## తల్లులు

బిడ్డలకు శిక్షణ యిచ్చే పాత్రను తల్లులు కూడ కలిగియున్నారు. "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము. వృద్ధుడైనను వాడు దాని నుండి తొలగిపోడు" (సామెతలు 22:6). వారు తమ బిడ్డలను ప్రేమించాలి, ఇంటిని నడిపించాలి. "ఇంట ఉండి పనిచేసి కొనువారు" అనుటలో వారు ఇంటిని సంరక్షించువారైయుండాలి.

తల్లులు వృద్ధులైన స్త్రీల నుండి తమ

బిడ్డలనెట్లు ప్రేమించాలో నేర్చుకొనాలి. అనగా బిడ్డలను సరియైన మార్గములో పెంచుట యెట్లో వారు నేర్చుకోవాలి. “ఆలాగుననే వృద్ధ స్త్రీలు కొండె కత్తెలును, మిగుల మద్యపానాసక్తులునై యుండక ప్రవర్తన యందు భయభక్తులు గల వారై యుండవలెననియు, దేవుని వాక్యము దూషింపబడకుండునట్లు యౌవన స్త్రీలు తమ భర్తలకు లోబడియుండి తమ భర్తలను శిశువులను ప్రేమించువారును, స్వస్థ బుద్ధి గలవారును, పవిత్రులును, ఇంట నుండి పనిచేసికొనువారును మంచివారునై యుండవలెనని బుద్ధి చెప్పుచు మంచి ఉపదేశము చేయువారునై యుండవలెను” (తీతు 2:3–5).

1తిమోతి 5:14 తల్లులను గృహ పరిపాలకులుగా వర్ణించుచున్నది. అయినను గృహ నియమములు దేవుని నుండి భర్తకు, భర్త నుండి భార్యకు, భార్య నుండి పిల్లలకు అమలుచేయబడాలి. “నా కుమారుడా నీ తండ్రి ఆజ్ఞలను గైకొనుము, నీ తల్లి ఉపదేశమును త్రోసి వేయకుము. వాటిని ఎల్లప్పుడు నీ హృదయమందు ధరించుకొనుము. నీ మెడ చుట్టూ వాటిని కట్టుకొనుము” (సామె 6:20–21). ఈ విషయంలో భార్య భర్తలు ప్రార్థన పూర్వకముగా ముందుగనే సంకల్పించుకోవాలి. ఇంటి యజమానుడు పయనమై వెళ్లినప్పుడు తల్లి ఇంటి నియమములను అమలు పరచును. తన బిడ్డలను అదుపు చేయలేని తల్లి తన కొరకు అవమానము తెచ్చుకొనును (సామె 29:15).

## పిల్లలు

“పిల్లలారా, అన్ని విషయములలో మీ తలిదండ్రుల మాట వినుడి; ఇది ప్రభువును బట్టి మెచ్చుకొనదగినది” (కొలస్స 3:20). మరల “పిల్లలారా ప్రభువు నందు మీ తలిదండ్రులకు లోబడి యుండుడి; ఇది ధర్మమే. నీకు మేలు కల్గునట్లు నీ తల్లిని తండ్రిని సన్మానింపుము, అప్పుడు నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడవగుదువు” (ఎఫెసీ 6:1–3). తలిదండ్రులకు లోబడి యుండుట కొంత కాలమే యుండును, వారిని సన్మానించడం జీవిత కాలమంతా యుండును.” (1తిమో 5:4,8,16).

– బెత్ జాన్సన్



# క్రైస్తవ సంబంధములు
## (Christian Relationships)

*- Garry Hampton*



అందరూ పాపులే. పాపము వలన కలుగు ఫలితము నిత్య మరణము (రోమా 3:23; 6:23). దేవుడు తన మహోచితమైన కృప వలన మనకు రక్షణననుగ్రహించారు. ఆయన కృపను ఆధారముగా జేసికొని క్రైస్తవులు తమ అవయవములను సజీవ యాగముగా అర్పించుకోవాలని అపొ. పౌలు బ్రతిమాలాడాడు (రోమా 12:1-2). క్రైస్తవుని శరీరము దేవునికి చెందును.

గనుక అది నిష్కళంకముగా పవిత్రముగా ఉంచబడాలి. దేవుని పని కొరకది పాపము లేకుండా ఉంచబడాలి. ప్రతి వాడు దేవుని చిత్తమును జరిగించుచు తన శరీరమును అంగీకారయోగ్యముగా ఉంచుకోవాలి (1యోహాను 5:3). క్రైస్తవుని శరీరమును యేసుక్రీస్తు తన స్వరక్తమిచ్చి కొన్నారు గనుక యిది యోగ్యమైనదే (1కొరింథీ 6:19–20; 1పేతురు 1:18–19).

రోమాలో యున్న క్రైస్తవ సహోదరులు ఈ లోక మర్యాదననుసరించి నడువకూడదని పౌలు చెప్పాడు. దేవుని మార్గము యొక్క విలువను వారు తెలిసికొనునట్లు తమ మనస్సులను అనుదినము నూతనపరచుకోవాలని పౌలు హెచ్చరించాడు (రోమా 12:2; 2కొరింథీ 3:17–18; 4:16; 5:17; 1పేతురు 1:14–15). వాళ్లు క్రైస్తవులు కాకముందు వారు తమ దురాశలను, కామాతురతలను నెరవేర్చుకొన్నారు. గాని వారిప్పుడు క్రీస్తు శరీరములో అవయవములైయున్నారు. గనుక దేవుని యొక్క ఉన్నత స్థాయిని బట్టి నడుచుకోవాలని అపొస్తలుడు వారిని హెచ్చరించాడు.

రోమాలో యున్న క్రైస్తవులు యోగ్యముగా ఆలోచించాలని పౌలు వారిని హెచ్చరించాడు (రోమా 12:3). ''సాత్వీకులు ధన్యులు వారు భూలోకమును స్వతంత్రించుకొందురు'' అని యేసు ప్రభువు చెప్పారు (మత్తయి 5:5). మనకున్న తలాంతులు యేమైనా అవి స్వయంకృతం కాదు, గాని దేవుని వలన అనుగ్రహింపబడినవే. ప్రతి వానికి ఆయా పరిమాణముల చొప్పున దేవుడే కొలిచియిచ్చారు. తనకున్నవాటిని బట్టి, పనిని బట్టి మిగతా వారి కంటే ఘనుడనని యెవడు తలంచరాదు. మనం ఆయన యందే ఉనికి కలిగియున్నాము (అపొ.కా. 17:25).

సంఘము మానవ శరీరమును పోలియున్నది. అనేక అవయవముల కలయికే మానవ శరీరము. ప్రతి అవయవముకు దాని దాని పని యున్నది. ఏ అవయవము మిగతా వాటిపై అతిశయించకూడదు. ఏలయనగా ప్రతి అవయవముకు పని యున్నది (రోమా 12:4–5; 1కొరింథీ 12:12–27).

మనలో ప్రతివాడు దేవుని చిత్తము జరిగించాలి. ఈ లోక రీతిగా ఆలోచించ కూడదు. ప్రతి క్రైస్తవుడు మిగతా క్రైస్తవ సోదర సోదరీల యొక్క విలువను గ్రహించుకోవాలి. వారిని అభినందించాలి. ఇవ్విధముగా మనం దేవుని కుటుంబములో ఒండొరుల మధ్య మంచి సంబంధమును కొనసాగించ గలము.

**– గేరీ హేంప్టన్**

# కొన్ని బైబిలు ప్రశ్నలు, వాటి జవాబులు

## (Some Bible Questions and Answers)

***- Ken Tyler***

**పసిబిడ్డలు బాప్తిస్మము పొందవచ్చునా?**

పసిబిడ్డలు సురక్షితులు. "మీరు మార్పు నొంది బిడ్డల వంటి వారైతేనే గాని పరలోక రాజ్యములో ప్రవేశింప నేరరని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" అని యేసు చెప్పెను (మత్తయి 18:3). దీనిని బట్టి చిన్న బిడ్డలు దేవునితో సురక్షిత సంబంధము కలిగి యున్నారని మనకు గ్రాహ్యమగుచున్నది. అపొ.కా. 8:30లో ఒకడు సువార్త ఆజ్ఞలను గ్రహించు కొనగలిగే వాడైయుండాలని ఫిలిప్పు సూచించాడు. పసిబిడ్డలు, మానసిక వైకల్యము కలిగినవారు దేవుని వాక్యమును గ్రహించుకొనలేరు. యెహెజ్కేలు 28:15 మరియు 18:20ని దయచేసి చూడండి. పసిబిడ్డలు పాపముతో పుట్టినవారు కారు. పసిబిడ్డలకు బాప్తిస్మమియ్యకూడదు. వారు పాపముతో పుట్టలేదు, పాపులు కారు గనుక నశించిన స్థితిలో లేరు సరిగదా అట్టి వారిదే పరలోక రాజ్యమని యేసు చెప్పారు. పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము ఉద్దేశించబడినది (అపొ.కా. 2:38).

**ఫిలిప్పీ 4:3లో చెప్పబడిన జీవ గ్రంథము యేమిటి?**

పైన చెప్పబడిన జీవగ్రంథము పరలోకములో వ్రాయబడుచున్న జీవ గ్రంథము. దానిలో దేవుని ప్రజల పేరులు వ్రాయబడుచుయుండును. ప్రకటన 3:5లో, "జయించువాడు ఆలాగున తెల్లని వస్త్రములు ధరించుకొనును, జీవ గ్రంథములో నుండి అతని పేరు ఎంత మాత్రము తుడుపుపెట్టక, నా తండ్రి యెదుటను ఆయన దూతల యెదుటను అతని పేరు ఒప్పుకొందును'' అని వ్రాయబడియున్నది. దీనిని బట్టి పరిశుద్ధుల పేరులు పరలోకములో వ్రాయబడు చున్నవని విశదమగుచున్నది. మరణ పర్యంతము నమ్మకముగా యుండువారి పేరులు దానిలో నుండి తుడిచి వేయబడవు. ప్రకటన 20:12, 15లను కూడ గమనించుదాము : "మరియు గొప్పవారేమి కొద్దివారేమి మృతులైన వారందరు ఆ సింహాసనము ఎదుట నిలువబడి యుండుట చూచితిని. అప్పుడు గ్రంథములు విప్పబడెను, మరియు జీవగ్రంథమను వేరొక గ్రంథము విప్పబడెను. ఆ గ్రంథముల యందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ

క్రియల చొప్పున మృతులు తీర్పు పొందిరి.... ఎవని పేరైనను జీవ గ్రంథమందు వ్రాయబడినట్లు కనబడని యెడల వాడు అగ్ని గుండములో పడవేయబడును".

ఒకడు సువార్తకు లోబడినప్పుడు అతని పేరు జీవగ్రంథములో వ్రాయబడును. అతడు ప్రభువుకు అపనమ్మకముగా యుంటే అతని పేరు తొలగించబడును. నీ పేరు జీవ గ్రంథములో యున్నదా?

## ఒకసారి రక్షింపబడితే ఎల్లకాలము రక్షింపబడినట్లేనా?

రక్షింపబడిన మనుష్యుడు పాపములో బడి నశించిపోగలడని బైబిలు విశదముగా బోధించుచున్నది. దీనికి దేమా యను వాడొక ఉదాహరణగా యున్నాడు. క్రీ॥శ॥ 62 తన తోటి పనివానిగా దేమా యున్నాడని పౌలు చెప్పాడు. ఫిలేమోను 1:24లో "క్రీస్తు యేసు నందు నా తోటి ఖైదీయైన ఎపఫ్రా, నా జతపనివారైన మార్కు, అరిస్తార్కు దేమా, లూకా వందనములు చెప్పుచున్నారు" అని పౌలు వ్రాసాడు. గాని క్రీ॥శ॥ 68లో పౌలు తిమోతికి విచారపూర్వకముగా ఇట్లు చెప్పాడు : "దేమా ఇహలోకమును స్నేహించి నన్ను విడిచి థెస్సలోనీకకు వెళ్లెను" (2తిమో 4:10). దేమా విశ్వాసమును విడిచి లోకము తట్టు మరలిపోయెనననుది విశదమే. అతడిక మీదట రక్షింపబడిన స్థితిలో లేడు. ఎందుకనగా అతడీలోకమును ప్రేమించి దేవుని విడిచాడు. గలతీ 5:4 చెప్పుదానిని గ్రహించుము : "మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడువారెవరో వారు క్రీస్తులో నుండి బొత్తిగా వేరు చేయబడియున్నారు, కృపలో నుండి తొలగిపోయియున్నారు". గనుక ఒకసారి రక్షింపబడితే అంతము వరకు రక్షింపబడి యున్నామనునది అబద్ధ సిద్ధాంతము. ఒకడు తన రక్షణను భయముతోను, వణకుతోను కొనసాగించుకొనవలెను.

## సమాధానపరచబడుట యనగా యేమి?

సమాధానపరచబడుట (Reconcile) అనగా శత్రుత్వము నుండి మిత్రత్వములోనికి మార్చబడుట యని అర్థము. "సమస్తము దేవుని వలన నైనవి. ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధానపరచుకొని ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను" అని 2కొరింథీ 5:18లో చెప్పాడు. యేసుక్రీస్తు ద్వారాను, ఆయన సువార్త ద్వారాను మనము దేవునితో సమాధానపరచ బడగలము. ఈ రోజు నీవు దేవుని మిత్రుడవా? శత్రువుడవా?

**– కెన్ టేలర్**

# సమయానికి ముందే తీర్పు తీర్చకుము

## (Judge Nothing Before the Time)

***- John Gipson***



న్యాయాధిపతుల గ్రంథములో మానోహ అను మనుష్యుడు మనకగు పడ్డాడు. అతని భార్య గొడ్రాలు. గాని ఒకనాడు దేవుని దూత ఆమెకు కనబడి ఆమె గర్భము దాల్చి కుమారుని కనునని చెప్పెను. వెంటనే ఆ సంగతిని ఆమె తన భర్తకు తెలియజేసెను. ఆ దైవజనుడు మరల ప్రత్యక్షమై పుట్టబోవు శిశువును ఎట్లు పెంచాలో తెలియజేయవలెనని మానోహ ప్రార్థన చేసెను, గనుక ఆ దేవుని దూత మరల ప్రత్యక్షమై తగిన సూచనలిచ్చెను. ఆ దూతకు మానోహ భోజనము సిద్ధపరచగోరెను గాని, “నీవు నన్ను నిలిపినను నీ భోజనము తినను,

నీవు దహన బలి నర్పింపగోరిన యెడల యెహోవాకు దానినర్పించవలెనని చెప్పెను" (న్యాయా 13:16). అంతట మానోహ నైవేద్యముగా నొక మేకపిల్లను తీసికొని యొక రాతి మీద అర్పింపగా, జ్వాలలు బలిపీఠము మీద నుండి లేచుచుండగా యెహోవా దూత ఆ జ్వాలలలో పరమునకు ఆరోహణ మాయెను. ''ఆయన యెహోవా దూతయని మానోహ తెలిసికొని మనము దేవుని చూచితిమి గనుక మనము నిశ్చయముగా చనిపోదుమని తన భార్యతో అనగా అతని భార్య యెహోవా మనలను చంపగోరిన యెడల ఆయన దహనబలిని నైవేద్యమును మన చేత అంగీకరింపడు, ఈ సంగతులన్నిటిని మనకు చూపింపడు, ఈ కాలములో ఇట్టి సంగతులను మనకు వినిపింపడని అతనితో చెప్పెను'' (న్యాయా 13:19-23).

మనందరము ఎరిగియున్నట్లే మానోహ తప్పుగా ఊహించాడు. మనం శోధనలను బాధలను ఎదుర్కొందుము. తదుపరి దేవుడు మనలను లక్ష్యము చేయుట లేదనుకొందుము. అనేక సంవత్సరముల మట్టుకు యాకోబు తన కుమారుడైన యోసేపు మృతి బొందెనని తలంచాడు. గాని అతనినొక గొప్ప జనముగా చేయుటకు ఒక ప్రణాళికను సిద్ధపరచెను. తనకు సంభవించిన కీడంతటిని బట్టి యోసేపు విస్మయమొంది యుండవచ్చును. గాని చివరకు అదంతయు మేలు కొరకే దేవు డుద్దేశించెనని చెప్పెను.

నీ పరిస్థితిని ఆలోచించుకొనుచు దేవుడు నిన్ను మరిచారని నీవు తలస్తే, కాలము పూర్ణము కాక ముందే దేనిని గూర్చి ముగింపుకు రావద్దు. మన నాశనమును గాని, మన వినాశము గాని దేవుడు కోరుచున్నట్లయితే, మన పాప ప్రాయశ్చిత్తార్థము ఆయన తన కుమారుని పంపియుండరు. గాని ఆయన తన కుమారుని పంపినందువలననే ఆయన మన క్షేమము కోరుచున్నారని అర్థమగు చున్నది. మరియు మన నిత్య జీవార్థము ఆయన సమస్తమును సమకూడి జరిగించును. దేవుని పని పూర్తి అయ్యే వరకు మనం ఎవ్విధమైన తీర్పు తీర్చరాదు.

కాలము పూర్తి కాగానే మానోహకు ఒక కుమారుడు పుట్టెను. అతనిని నీవు బాగుగా ఎరుగుదువు. అతడే సమ్సోను!


**– జాన్ గిప్సన్**



# మానవుడు దేవుని యొద్ద దొంగిలునా?

# (Will a Man Rob God?)

***- Jerry Bates***



''మానవుడు దేవుని యొద్ద దొంగిలునా?" యని ఇశ్రాయేలీయులను మలాకీ ప్రశ్నించాడు (మలాకీ 3:8). వారు దేవుని యొద్ద దొంగిలుచున్నారని వారి మీద ఆక్షేపణ చేసాడు. వారు నిజంగా దేవుని యొద్ద దొంగిలుచున్నారని వారనుకోలేదు. నిజానికి ఆ తలంపే ఇశ్రాయేలీయులకు అభ్యంతరకరముగా యుండును. ఏలయనగా "దొంగిలవద్దు" అనేది పది యాజ్ఞలలో ఒకటి (నిర్గమ 20:15). అయినను ఇశ్రాయేలీయులు ఖచ్చితంగా అదే పని చేయుచున్నారని మలాకీ చెప్పాడు.

వారు దేవుని యొద్ద ఎట్లు దొంగిలించారు? వారు ''పదియవ భాగమును, ప్రతిష్ఠార్పణములను ఇయ్యక దొంగిలిరి'' యని మలాకీ ఆరోపణ చేసాడు (మలాకీ 3:8). దేవుడాజ్ఞాపించిన దశమ భాగమును వారు తీసికొనిరాలేదు. వారు అర్పించే అర్పణలలో గ్రుడ్డిదానిని, కుంటిదానిని, రోగము గల దానిని బలిగా అర్పించేవారు (మలాకీ 1:8). దేవునికి చెందవలసిన వాటిని దేవునికి అర్పించనప్పుడు వారు దేవుని యొద్ద దొంగిలించారు.

దురాశతో కూడిన వారి తత్వమునకు వేరుగా దేవుని యొక్క వాగ్దానములను మలాకీ వారికి జ్ఞాపకము చేసాడు. వారు మొదట ఆయనకిచ్చిన యెడల పట్టజాలనంత విస్తారమైన దీవెనలు ఆయన వారిపై కుమ్మరించునని మలాకీ వారికి జ్ఞాపకము చేసాడు (మలాకీ 3:10-12).

''మానవుడు దేవుని యొద్ద దొంగిలునా?" అనే ప్రశ్నను మనము కూడ గమనించాలి. క్రైస్తవులు

ధారాళముగా ఇయ్యకపోగా అపొస్తలులు గాని, యేసుక్రీస్తుగాని దశమ భాగము నర్పించుమని ఎక్కడా ఆజ్ఞాపించ లేదు గదా? యని ప్రశ్నిస్తారు. అది నిజమే. ఆయంశముపై వారు మౌనముగా యున్నందున మనము ఇచ్చుటను గూర్చి ఆజ్ఞాపింపబడలేదని అర్థము కాదు. పరిశు ద్ధాత్మ ప్రేరణతో అపొ.పౌలు ఇట్లు చెప్పాడు : "నేను వచ్చినప్పుడు చందా పోగు చేయకుండ ప్రతి ఆదివారమున మీలో ప్రతివాడును తాను వర్ధిల్లిన కొలది తన యొద్ద కొంత సొమ్ము నిలువ చేయవలెను" (1కొరింథీ 16:2).

మన ఆదాయమును గూర్చి క్రీస్తు ఎక్కువ ఉపదేశించారు. ధనమును గూర్చి, ఆస్థిని గూర్చి మానవుని కున్న చింతన ఎరిగి మానవుడు సాతాను వలలో చిక్కబడకుండునట్లు యేసు బోధించారు. యేసు చేసిన బోధలలో గృహ నిర్వాహకత్వమును గూర్చి ఎక్కువ బోధించారు.

లూకా 21లో దేవాలయములో ధనవంతులు దేవునికి కానుకలిచ్చు వారిని ఆయన గమనించారు. అదే సమయంలో ఒక బీద విధవరాలు రెండు కాసులు అర్పించుట కూడ ఆయన చూసారు. యూదుల నాణెములలో కాసు అతి స్వల్పమైనది. విస్తారముగా ఇచ్చిన ధనవంతులందరి కంటే ఈ బీద విధవరాలు ఎక్కువ యిచ్చెను. వారందరు తమకు కలిగిన సమృద్ధిలో నుండి యిచ్చిరి గాని ఈమె తనకు కలిగినదంతయు యిచ్చెను (లూకా 21:1-4). ఆమె అంత ఎందుకు ఇచ్చుటకు ఇష్టపడినది? ఆ రెండు కాసులను ఆమె ప్రేమతో యిచ్చినది. ఆమె యిచ్చినది స్వల్పమే గాని ఆమె ప్రేమ మాత్రము గొప్పది.

క్రొత్త నిబంధనలో ధారాళముగా దేవునికిచ్చిన వారిలో ఆ బీద విధవరాలు ఒక్కతె మాత్రమే కాదు. 2 కొరింథీ8 లో యెరూషలేములో యున్న క్రైస్తవులకు ధారాళముగా సహాయపడిన మాసిదోనియలోని క్రైస్తవులను పౌలు అభినందించాడు. ఈ మాసిదోనియ క్రైస్తవులు నిరుపేదలు, బాధలలో యున్నవారు (2కొరింథీ 8:2). ఈ మాటలను బట్టి వారు బహుగా నిరుపేదలై యుండిరని గ్రహించు కోగలము. అయినను అంత దీన స్థితిలో యున్నను, నిరుపేదలైనను వారు బీదలైన యూదులకు సహాయపడుటకు ధారాళముగా యిచ్చిరి. వారు చాలా యిచ్చారని పౌలు కూడా తలంచాడు. వారంత ధారాళముగా ఎందుకు యిచ్చారు? వారు దేవుని చాల ప్రేమించారు గనుక యిచ్చారు. వారు మొదట తమ్మును తాము దేవుని కర్పించు కొన్నారు (2కొరింథీ 8:5).

మనమెందుకు ఇస్తాము? గొప్ప కార్యములను సాధించుట కొరకు కాదు. నిజానికి మనలో ఏ ఒక్కరు గొప్ప కార్యములు చేయలేము గనుక

సాధారణంగా ఇయ్యము.

మనము దేవుని మహిమ కొరకు, ఘనత కొరకు యిస్తాము.

మనం దేవుని ప్రేమించుచున్నాము గనుక యిస్తాము. మరియు ఇచ్చుట ద్వారా మన ప్రేమను వెల్లడిపరుస్తాము. మనము స్వల్పముగానే యిస్తే దేవుని యెడల మనకున్న ప్రేమ కూడ స్వల్పమే. మనయెడల దేవుని ప్రేమ మనము ఊహించలేనంత గొప్పది. గనుక అమితముగా మనలను ప్రేమించు ఆయన సన్నిధిలో మనం కొంచెమే యిచ్చి ఎట్లు నిలబడగలము?

మనం ఎంత ఇయ్యాలి? యూదులు దశమ భాగము నియ్యాలని ఆజ్ఞాపింప బడిరి. కాని అది ఆరంభము మాత్రమే.

అంతే కాకుండా వారనేక స్వేచ్ఛార్పణలు, బలులు వగయిరా అర్పించేవారు.

క్రైస్తవులలో అనేకులు మేము బీదవారమనుకొంటారు. అది సామాన్య పదము మాత్రమే. దేవుడు మనలను దీవించుకొలది మనము ఆయనకు ఇయ్యాలి. ఆ బీద విధవరాలు ఆ రెండు కాసులు ఇచ్చిన తరువాత ఆమె యొద్ద మిగిలినది యేమీ లేదు. మాసిదోనియ క్రైస్తవులు బహు నిరుపేదలైనను విస్తారముగా యిచ్చిరి. దాతృత్వము కలిగియుండవలసిన విషయములో మేము బీదవారమనే సాకును ఎన్నడు చెప్పకూడదు. దేవుడు మన హృదయాన్ని పరీక్షించి తీర్పు తీరుస్తారు గాని మనం యిచ్చిన దాని విస్తీర్ణమును బట్టి కాదు.

మనలను మనము దేవునికి సమర్పించుకోవాలి. మనం ఇయ్యగలిగిన దంతా ఇయ్యాలి. మనం మొదట ఆయనకిచ్చిన యెడల మనల నాశీర్వదింతునని దేవుడు వాగ్దానం చేసారు. "ఇయ్యుడి అప్పుడు మీకియ్య బడును. అణచి కుదిలించి దిగజారునట్లు నిండు కొలతను మనుష్యులు మీ ఒడిలో కొలుతురు. మీరు ఏ కొలతతో కొలుతురో ఆ కొలతతోనే మీకు మరల కొలువబడును" (లూకా 6:38).

యిది సంపదను గూర్చిన వాగ్ధానము కాదు, గాని మనకేది అవుసరమో దానిని ఆయన మన కనుగ్రహించుననే నిర్ధారణయే.

మనుష్యుడు దేవుని యొద్ద దొంగిలునా? యిది తీవ్రమైన ప్రశ్నయే. అది మలాకీ కాలములో ఎంత యదార్ధమో నేటి మన కాలములో కూడ అంతే యదార్ధము. నేను దేవుని యొద్ద దొంగిలుచున్నానని క్రైస్తవుడెవడు ఆలోచించుకొనడు. గాని ఆయన ఉద్దేశించిన రీతిగా ఇచ్చుటలో మనం వెనుకబడిన యెడల, మనం నిజంగా అదే చేయువారమగుదుము.

**– జెర్రీ బేట్స్**

# "చిరకాలము యెహోవా మందిరములో నేను నివాసము చేసెదను"

## (I Will dwell in the house of the Lord for ever)

*- Kabita Gootam*

ఇశ్రాయేలీయుల మధుర గాయకుడగు రాజైన దావీదు, 3000 సం॥ల క్రిందట ఇశ్రాయేలును 40 సం॥ పాలించెను. దావీదు అనగా ప్రియమైనవాడు అని అర్థము. అతడు బెత్లేహేమీయుడైన యెష్షయి యొక్క ఎనిమిదవ కుమారుడు. దేవునికి యిష్టానుసారుడైన మనుష్యుడు. అతడు బహుశూరుడును రూపసియై యుండి తన తండ్రి గొఱ్ఱెలను మేపుచుండెను. దావీదు మహాశూరుడైన గొల్యాతును వడిసెలతోను, రాతితోను కొట్టి చంపి ఇశ్రాయేలీయులకు జయము కలుగజేసెను (1సమూయేలు 17).

రాజైన దావీదు యొక్క జీవితము మరియు పాలన మనకు పరిశుద్ధ గ్రంథములో 1సమూయేలు, 2సమూయేలు, 1రాజులు, 2దిన వృత్తాంతములు నందు మనము చూడగలము. అతడు ప్రేమ కలిగిన వ్యక్తి. రాజైన సౌలు నుండి తప్పించుకొని పోయిన కాలమందు అతని తల్లిదండ్రుల యొక్క సంరక్షణ చూచుకొనెను (1సమూయేలు 22:3). అతడు ప్రేమించే భర్తగా నుండెను (2సమూయేలు 12:15-23). అతని కుమారుడైన అబ్షాలోము కొరకు ఎలుగెత్తి ఏడ్చెను (2సమూయేలు 13:31; 14:1; 18:33). ఒక మంచి తండ్రిగా గొప్పవాడైన సొలోమోనుకు సలహాదారుడై యుండెను.

**దావీదు యొక్క ఆసక్తి :**

రాజైన దావీదు యొక్క మంచి లక్షణం ఏమిటంటే అతడు ప్రతి విషయములోను దేవునికి కృతజ్ఞత కలిగియుండెను. కీర్తనల గ్రంథము దావీదు రచించిన స్తోత్రగీతములు. దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆసక్తి కలిగి యుండెను. దేవుని యొక్క ఆలయం అనగా ప్రత్యక్ష గుడారము లేదా మందిరము. దేవుడు మోషేకు ఈలాగు ఆజ్ఞాపించెను : ''నేను వారిలో నివసించునట్లు వారు నాకు పరిశుద్ధ స్థలమును నిర్మింపవలెను'' (నిర్గమ 25:8).

**మందిరము ప్రాముఖ్యత :**

దేవుడు ఆ మందిరము నిర్మింప బడుటకు కావలసిన అన్ని వివరములు వారికి యిచ్చెను. ఆ మందిరము వారితో

కూడ అరణ్య మార్గమంతటిలో ఉండెను. “ఇశ్రాయేలీయులు కానాను దేశము స్వాధీనపరచుకొనిన తరువాత వారందరు షిలోహునకు కూడి వచ్చి అక్కడ ప్రత్యక్ష గుడారము వేసిరి” (యెహోషువా 18:1). ప్రవక్తయైన సమూయేలు యొక్క కాలము వరకు అక్కడే ఉండెను. ఇశ్రాయేలీయులకును ఫిలిష్తీయులకు జరిగిన యుద్ధకాల మందు దేవుని యొక్క నిబంధన మందసము గుడారమునకు తీసుకొని రాబడినది (1 సమూయేలు 4:3,4). యెహోవా మందసము ఏడు నెలలు ఫిలిష్తీయుల దేశము అష్డోదు నందు ఉండెను. “అంతట కిర్యత్యారీము వారు వచ్చి యెహోవా మందసము తీసుకొని పోయి కొండ యందుండే అబీనాబాదు ఇంట చేర్చెను (1సమూయేలు 7:12). దావీదు యెహోవా మందసమును తీసికొనివచ్చి గుడారము మధ్యను దాని కొరకు ఏర్పరచిన స్థలమున నుంచగా, దావీదు దహన బలులను సమాధాన బలులను యెహోవా సన్నిధిని అర్పించెను (2సమూయేలు 6:17).

రాజైన సొలోమోను యెరూషలేములో దేవుని యొక్క గొప్ప ఆలయమును నిర్మించినంత వరకు అది అక్కడే ఉన్నది. దేవుని ఆలయం రాజైన సొలొమోను నిర్మించినప్పటికీ దానికి అవసరమైన బంగారం, వెండి మొదలగువాటిని మరియు నమూనాను దావీదు సమకూర్చెను. మరియు దావీదు యిలా చెప్పెను : “మరియు నా దేవుని మందిరము మీద నాకు కలిగియున్న మక్కువ చేత నేను ఆ ప్రతిష్ఠితమైన మందిరము నిమిత్తము సంపాదించి యుంచిన వస్తువులు గాక, నా స్వంతమైన బంగారమును వెండిని నా దేవుని మందిరము నిమిత్తము నేనిచ్చెదను” (1 దినవృత్తాంత 29:3).

కీర్తనకారుడు ఈ విధంగా పాడెను. “యెహోవా యొద్ద ఒక్క వరము అడిగితిని దానిని నేను వెదకుచున్నాను. యెహోవా ప్రసన్నతను చూచుటకును ఆయన ఆలయములో ధ్యానించుటకును నా జీవితకాలమంతయు నేను యెహోవా మందిరములో నివసింపగోరుచున్నాను” (కీర్తనలు 27:4). “యెహోవా, నీ నివాస మందిరమును నీ తేజో మహిమ నిలుచు స్థలమును నేను ప్రేమించుచున్నాను” (కీర్తన 26:8). “దుప్పి నీటివాగుల కొరకు ఆశపడునట్లు దేవా, నీ కొరకు నా ప్రాణము ఆశ పడుచున్నది (కీర్తన 42:1).

**తృష్ణ గల దావీదు :**

రాజైన దావీదు వేకువనే దేవుని ఉనికిని కోరుకున్నాడు, “దేవా, నా దేవుడవు నీవే, వేకువనే నిన్ను వెదుకుదును. నీళ్ళు లేక యెండియున్న దేశమందు నా ప్రాణము నీ కొరకు తృష్ణగొనియున్నది” (కీర్తనలు 63:1,2). “సాయంకాలమున, ఉదయమున,

మధ్యాహ్నమున నేను ధ్యానించుచు మొఱ్ఱ పెట్టుకొందును'' (కీర్తన 55:17). "అయినను పగటివేళ యెహోవా తన కృప కలుగనాజ్ఞాపించును. రాత్రివేళ ఆయనను గూర్చిన కీర్తనయు నా జీవదాతయైన దేవుని గూర్చిన ప్రార్ధనయు నాకు తోడుగా ఉండును'' (కీర్తనలు 42:8). ''నీ యింటిని గూర్చిన ఆసక్తి నన్ను భక్షించియున్నది. నన్ను నిందించిన వారి నిందలు నా మీద పడియున్నవి" (కీర్తనలు 69:9).

దావీదు దేవుని ఆలయములో నివసించుటకు గొప్ప ఆసక్తి కలిగియుండెడివాడు. ''యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని" (కీర్తన 122:1). ''యెహోవా, నీ నివాసములు ఎంత రమ్యములు. యెహోవా మందిరావరణములను చూడవలెనని నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది. అది సొమ్మసిల్లుచున్నది. జీవము గల దేవుని దర్శించుటకు నా హృదయమును, నా శరీరమును ఆనందముతో కేకలు వేయుచున్నవి. నీ బలిపీఠము నొద్దనే పిచ్చుకలకు నివాసము దొరికెను. పిల్లలు పెట్టుటకు వాన కోవెలకు గూటి స్థలము దొరికెను. నీ మందిరము నందు నివసించువారు ధన్యులు. వారు నిత్యము నిన్ను స్తుతించుదురు. నీ వలన బలము నొందు మనుష్యులు ధన్యులు. యాత్ర చేయు మార్గములు వారికి అతిప్రియములు. వారు బాకా లోయలో బడి వెళ్లుచు దానిని జలమయముగా చేయుదురు. తొలకరి వాన దానిని దీవెనలతో కప్పును. వారు నానాటికి బలాభివృద్ధి నొందుచు ప్రయాణము చేయుదురు. వారిలో ప్రతి వాడును సీయోనులో దేవుని సన్నిధిని కనబడును. దేవా, మాకేడెమా దృష్టించుము. నీవు అభిషేకించినవాని ముఖమును లక్షించుము. నీ ఆవరణములో ఒక దినము గడుపుట వెయ్యి దినముల కంటె శ్రేష్ఠము. భక్తిహీనుల గుడారములో నివసించుట కంటె నా దేవుని మందిర ద్వారము నొద్ద నుండుట నాకిష్టము'' (కీర్తనలు 84:1-10).

### ప్రతిష్ఠించుకొనిన జీవితము :

ప్రవక్తయైన సమూయేలు తల్లియైన హన్నా అతడు పుట్టకమునుపే వాడు బ్రదుకు దినములన్నిటను యెహోవాకు ప్రతిష్ఠించెను (1సమూయేలు 1:11,28). లూకా సువార్తలో కొంతమంది ప్రవక్తలను, భక్తి గల స్త్రీలను మనము చూడగలము. అన్నా, మిరియాము, దెబోరా, దొర్కా మొదలగువారు.

"మరియు ఆషేరు గోత్రికురాలును పనూయేలు కుమార్తెయునైన అన్న అను ఒక ప్రవక్త్రి యుండెను. ఆమె కన్యాత్వము మొదలు ఏడేండ్లు పెనిమిటితో సంసారము చేసి బహుకాలము గడిచినదై,

యెనుబది నాలుగు సంవత్సరములు విధవరాలై యుండి దేవాలయము విడువక ఉపవాస ప్రార్థనలతో రేయింబగళ్ళు సేవ చేయుచుండెను" (లూకా 2:36,37).

భక్తిపరురాలైన ప్రవక్త్రియగు అన్నా కూడా దావీదువలె దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆసక్తి కలిగి యుండెను. దావీదు వలె అన్నా కూడా దేవుని మందిరములో నివసించుటకు ఇష్టపడెను. 1) ఆమె ఉపవాసముతో దేవునికి సేవ చేసెను. ఆమె ఏ రకమైన సేవ చేసేదో ఖచ్చితముగా వ్రాయబడ లేదు గాని ఆమె చేసిన పని చాలా ప్రేమ పూర్వకముగా చేసెడిది అని సూచించ బడియున్నది. అది చాలా ఘనతగా ఎంచబడినది. సంఘ పరిచారకురాలగు ఫిబే (రోమా 16:1,2). యువొదియను, సుంటుకేసు వలె దేవుని మందిరములో సేవ చేయబడెను. 2) ఉపవాసము 3) ప్రార్థనతో రేయింబగళ్ళు సేవ చేయు చుండెను. 4) ఆమె ప్రభువుకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచుండెను.

"నీ మందిరమందు నివసించువారు ధన్యులు. వారు నిత్యము నిన్ను స్తుతించుదురు (కీర్తనలు 84:4). 5) ఆమె విమోచన కొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయనను గూర్చి మాట్లాడుచుండెను. ప్రతి తొలిచూలు మగపిల్ల ప్రభువుకు ప్రతిష్ఠ చేయబడవలెనని ధర్మశాస్త్రమందు వ్రాయబడినట్లు తల్లిదండ్రులు శిశువైన యేసును దేవాలయములోనికి తీసికొని వెళ్లిరి (లూకా 2:23). అప్పుడు అన్నా శిశువైన యేసును చూచి యితడే మన రక్షకుడని ఆయన కొరకు కనిపెట్టుచున్న వారందరితో చెప్పెను.

ప్రవక్త్రి ఆమె జీవితం అంతా దేవుని సేవకు అంకితం చేసెను. ఆమె బ్రదుకు దినములన్నియు దేవుని మందిరములో నివసించినది. మనమందరము కూడా దేవుని మందిరములో నివసించుటకు అపారమైన ఆసక్తి గలవారుగా ఉండవలెను.

సజీవుడైన దేవుని సంఘములో మనము బ్రదుకు దినములన్నియు దేవుని సేవ చేయుచు, ప్రార్థనలతో విమోచకుని ప్రకటించుచు జీవించవలెను.

మనము ఎల్లప్పుడు దేవుని మందిరములో నివాసము చేయుటకు ప్రయత్నము చేసెదము గాక! (కీర్తనలు 23:6).

**– కవితా గూటం**



# నీ పేరు జీవగ్రంథములో వ్రాయబడి యున్నదా?

# (Is Your Name written in the Book of Life?)

*- J.C. Choate*



గ్రంథములు విప్పబడుటయు, ఆ గ్రంథమందు వ్రాయబడియున్న వాటిని బట్టి తమ క్రియల చొప్పున మృతులు తీర్పు పొందుటయు ప్రకటన గ్రంథము 20:12లో చదువగలము. గ్రంథములు అనగా దేవుని గ్రంథమైన బైబిలును సూచించుచున్నది. ఇది అనేక గ్రంథముల (పుస్తకముల) కలయిక. పాత, క్రొత్త నిబంధనలు అరువదియారు పుస్తకములతో నిండియున్నవి. దేవుని

గ్రంథము లేక గ్రంథములలో వ్రాయబడి యున్న వాక్యముల యొక్క శక్తిని, ప్రభావమును వాటి తీవ్రతను గూర్చి యోహాను ఈ విధముగా చెప్పుచున్నాడు. "ఈ గ్రంథమందున్న ప్రవచన వాక్యము లను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును; ఎవడైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవ వృక్షములోను, పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండ చేయును" (ప్రకటన 22:18,19).

మనము దేవుని వాక్యము చదువునప్పుడు గాని అర్థము చేసుకొని అనుసరించు నప్పుడు గాని చాల జాగ్రత్తగా వ్యవహరించాలి. దానితో ఏమియు కలుపకూడదు. దాని నుండి ఏమియు తీసివేయకూడదు. మనము వాక్యమును నమ్మి, విధేయత చూపి అనుసరించ వలయును; ఎందుకనగా ఆ వాక్యమును బట్టియే మనము తీర్పు తీర్చబడుదము. క్రీస్తు ఈ విధముగా చెప్పెను. "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరిం పని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" (యోహాను 12:48). అయితే మనము దేవుని ఈ మాటలను ఎక్కడ కనుగొనగలము? యోహాను చెప్పిన ఈ గ్రంథముల (ప్రకటన 20:12) యందే కదా! కాబట్టి మానవుడు ఈ గ్రంథముల యందు అనగా బైబిలు నందు వ్రాయబడిన వాక్యములను బట్టియే తీర్పు తీర్చబడుననునది నిర్వివాదం. గనుక మనము దేవుని వాక్యమును గౌరవించి విధిగా అంగీకరించవలసిన అవసరత ఎంతయో గలదు. దేవుని వాక్యమును సమ్మతించాలి. ఆ గొప్ప తీర్పు దినమున మనమంతా ఆయన ఎదుట అంగీకరింప బడాలి.

ప్రకటన గ్రంథము 20:12లోనే వేరొక గ్రంథమును గూర్చి వ్రాయబడి యున్నది. అదియే జీవగ్రంథము. దేవునికి చెందినవారు లేక దేవునికి విధేయులైన వారి పేర్లు ఆ గ్రంథమందుండునని చెప్పబడుచున్నది. ఆ గ్రంథము విప్పబడినది అనగా ఒకని పేరు అందున్నదో లేదో తెలుసుకొనుటకు తెరువబడినదని దాని అర్థము. ఎవని పేరైన అందులో లేనట్లయిన అతడు పరలోక ప్రవేశమునకు అనర్హుడు.

బహుశా దేవుని యొద్ద మన వద్ద వున్నటువంటి పుస్తకము లేక గ్రంథము లాంటిది ఏదో ఒకటి ఉన్నదని, అందులో ఆయనకు విధేయులైన వారి పేర్లు వ్రాయబడియున్నవని నీవనుకొను చున్నావా? మనమధ్య యిప్పుడు కాగితముపై సిరాతో ముద్రింపబడిన దేవుని వాక్యము గ్రంథ రూపములో

యున్నది. ఇటువంటిది ఏదో ఒకటి పరలోకములో దేవుని యొద్ద కలదని తలంచవద్దు. ఆయన చెప్పిన జీవ గ్రంథమును మాట అలంకార రూపకముగా చెప్పబడినది. దేవుని వాక్యముచే రక్షింపబడి పరలోక ప్రవేశానికి అర్హులైన వారి పేర్లు ఆయన జ్ఞాపకములో నుండుటయే ఒక (రికార్డు) ను సూచించుచున్నది. మరి ఎక్కువగా ఆయనకు చెందిన వారెవరో ఆయనకు తెలుసు; వారి పేర్లు తెలుసు; రక్షింపబడిన వారెవరో ఆయనకు గుర్తే. ఆయన మదిలో ముద్రితమై జ్ఞాపకమున్న పేర్లనే జీవగ్రంథమందు వ్రాయబడి యున్నవని అలంకారంగా చెప్పబడియుండును. దీనితో సమాన భావము గలది ఒకటి అపొస్తలుల కార్యములు 2:47లో చూడగలము : "మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో (సంఘము) చేర్చుచుండెను". ఇంకా విపులంగా చెప్పాలంటే క్రీస్తు సువార్తకు విధేయులైన వారిని గుర్తించి వారిని సంఘములో చేర్చుచుండెను. ఆ సంఘము ప్రభువు యొక్క ఆత్మీయ కుటుంబము. ఈ విధముగా ప్రతివారి పేరు జీవగ్రంథములో వ్రాయబడును. ప్రభువు అందరినీ తన సంఘములో చేర్చుకొనడు; తనచే గుర్తింపబడిన వారిని మరియు తన చిత్త ప్రకారము చేయు వారినే చేర్చుకొనును. ఈ విధముగా దేవుడు మానవుని తనవానిగా జ్ఞాపకముంచుకొనును.

నూతన యెరూషలేము అయిన పరలోక పట్టణములో దుర్మార్గులు, చెడ్డవారు, భక్తిహీనులు, పాపులు, అవిధేయులు ప్రవేశింపరు. అయితే గొఱ్ఱెపిల్ల యొక్క జీవగ్రంథమందు వ్రాయబడినవారే అందులో ప్రవేశింతురు (ప్రకటన 21:27). "మరియు ఎవని పేరైనను జీవగ్రంథమందు వ్రాయబడినట్టు కనబడని యెడల వాడు అగ్నిగుండములో పడవేయబడును" (ప్రకటన 20:15) అని వ్రాయబడి యున్నది.

అపొస్తలుడైన పౌలు ఫిలిప్పీయులకు వ్రాస్తూ "కావున నేనపేక్షించు నా సహోదరులారా! నా ఆనందమును నా కిరీటమునై యున్న నా ప్రియులారా యిట్లు ప్రభువు నందు స్థిరులై యుండుడి. ప్రభువు నందు ఏకమనస్సు గలవారై యుండుడని యవొదియును, సుంటుకేసును బ్రతిమాలుకొనుచున్నాను. అవును నిజమైన సహకారీ ఆ స్త్రీలు క్లెమెంతుతోను నా యితర సహకారులతోను సువార్త పనిలో నాతో కూడ ప్రయాస పడినవారు గనుక వారికి సహాయము చేయమని నిన్ను వేడుకొను చున్నాను. ఆ సహకారుల పేర్లు జీవగ్రంథమందు వ్రాయబడియున్నవి" (ఫిలిప్పీ 4:1-3). పౌలు అట్లు ఏల చెప్పగలిగెను? వారి పేర్లు జీవగ్రంథములో వ్రాయబడి యున్నవని పౌలుకు ఎట్లు తెలిసెను? ఏలయనగా అతడు దేవుని పరిశుద్ధ

ఆత్మచే ప్రేరేపింపబడి దేవుడు తనకిచ్చిన జ్ఞానముతో వారు ప్రభువుకు విధేయులై రక్షింపబడిరని, సంఘములో చేర్చబడిరని, నమ్మకమైన క్రైస్తవులని వీటన్నిటిని బట్టి సంపూర్ణ విశ్వాసముతో వారి పేర్లు జీవగ్రంథమందు గలవని చెప్పెను.

జీవగ్రంథమందు వ్రాయబడిన తరువాత మానవుడు మరల పాపము చేసి తప్పిపోయిన యెడల అతని పరిస్థితి ఏంటి? ఇదీ ఆలోచించవలసిన విషయమే. ఖచ్చితముగా అతని పేరు జీవగ్రంథము నుండి తొలగింపబడవచ్చు. దీనికి సమాధానంగా ఒకసారి గతాన్ని తల్చుకొందుము. మోషే ధర్మశాస్త్రాన్ని పొందడానికి సీనాయి కొండ ఎక్కిన సమయములో ఇశ్రాయేలీయులు అహరోను సహకారంతో ఒక బంగారు దూడను చేసి పూజించుచుండిరి. మోషే తిరిగి చూచి కోపపడి లేవీ కుమారులను పాళెములోనికి పంపి కత్తివాత చంపించెను. వారి సంఖ్య మూడు వేలు. "మరునాడు మోషే ప్రజలతో మీరు గొప్ప సాహసము చేసితిరి గనుక యెహోవా యొద్దకు కొండ ఎక్కి వెళ్ళెదను; ఒకవేళ మీ పాపమునకు ప్రాయశ్చిత్తము చేయగలనేమో అనెను. అప్పుడు మోషే యెహోవా యొద్దకు వెళ్ళి – అయ్యో ఈ ప్రజలు గొప్ప పాపము చేసిరి. వారు బంగారు దేవతను తమ కొరకు చేసికొనిరి; అయ్యో నీవు వారి పాపమును ఒకవేళ పరిహరించితివా లేని యెడల నీవు వ్రాసిన నీ గ్రంథములో నుండి నా పేరు తుడిచివేయమని బతిమాలుకొను చున్నాననెను. అందుకు యెహోవా – ఎవడు నా యెదుట పాపము చేసెనో వాని నా గ్రంథములో నుండి తుడిచి వేయుదును" (నిర్గమ 32:30–33) అని చెప్పెను.

అవును నిజముగా ఒకని పేరు జీవ గ్రంథము నుండి చెరిపివేయటకు గాని ఉంచుటకు గాని ప్రభువునకు సర్వాధికారము గలదు. ఒకని పేరు జీవగ్రంథము నుండి తీసివేయబడెననగా అతని అవిధేయతను బట్టి దేవునికి అయిష్టత కలిగెనని గ్రహించగలము. అతడు మారుమనస్సు పొందక అదే అవిధేయతతో నిలచియుండి చనిపోయి నట్లయితే ఖచ్చితముగా అతని పేరు జీవగ్రంథములో లేకపోవుటయు, కడకు అగ్నిగుండములో పడవేయబడుటయు జరుగును (ప్రకటన 20:15). ఒకని పేరు జీవగ్రంథ మందు తుడిచివేయబడిన యెడల అతడు మారుమనస్సు నొంది పశ్చాత్తాపపడి తన పాపములను ఒప్పుకొనిన యెడల అతని పేరు తిరిగి జీవగ్రంథములో చేర్చబడుటకు అవకాశము గలదు (యాకోబు 5:6).

ఇంతమంది పేర్లను దేవుడు ఎలా జ్ఞాపకముంచుకోగలడని ఆశ్చర్యం కలుగు తుంది. కాని ఆయనకు సమస్తము సాధ్యమే. భూమి మీద నున్న ప్రతి ఆత్మ ఉనికి ఆయనకు తెలుసు. ఒకని విధేయత

వలన అతని రక్షించి సంఘమును చేర్చును (మార్కు 16:16; అ.కా. 2:38; 2:47). ఆ సమయమందే అతని పేరు జీవగ్రంథమందు రక్షింపబడిన వారి సరసన చేర్చబడును.

దేవుడు యిదంతా చేయునని ఎట్లు నమ్మడం? ఒకనికి తను రక్షింపబడ్డానని తన పేరు జీవగ్రంథములో లిఖించబడినదని తను చనిపోయిన తరువాత పరలోకములో ప్రవేశిస్తానని ఎట్లు తెలుసుకోగలడు? పరిశుద్ధ లేఖనములను బట్టి, దేవుని వాక్యమును బట్టి; ఆయన నమ్మకమైన వాగ్ధానములను బట్టి; ఆయన ఆజ్ఞలకు విధేయులమై రక్షింపబడినామని మన పేర్లు జీవగ్రంథ మందు చేర్చబడియున్నవని నిత్య జీవములో ప్రవేశిస్తామను విశ్వాసమును బట్టియే తెలుసుకొనగలము.

తీర్పు సమయమును ప్రభువు మనలను వ్యక్తిగతంగా గుర్తుంచు కొనుటయే గాక మన పనులు మన ఆలోచనలన్నియు జ్ఞాపకముంచుకొనును. పౌలు ఈ విధంగా అంటున్నాడు : "ఎందుకనగా తాను జరిగించిన క్రియల చొప్పున అవి మంచివైనను సరే చెడ్డవైనను సరే, దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయపీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును'' (2కొరింధీ 5:10). యేసుక్రీస్తు యిట్లనెను : "మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతిమాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుండును'' (మత్తయి 12:36). హెబ్రీయుల పత్రిక లేఖకుడు ఇట్లు అనెను : "మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా వున్నది" (హెబ్రీ 4:13). దీనిని బట్టి మనము మాట్లాడిన ప్రతి మాట చేయు ప్రతి పని మరుగు లేక ఆయనకు కనబడును గనుక వాటిని బట్టే తీర్పు తీర్చబడుదుమని తెలియుచున్నది. ఒకవేళ మన పాపములన్నియు క్షమించ బడినట్లయిన మన పేర్లు జీవగ్రంథములో లిఖించబడి పరలోకములో నివాసము దొరకును. అట్లు కాక మనము పాపములోనే నిలచియుంటే మన పేరు జీవగ్రంథములో యుండదు సరిగదా అగ్నిగుండములో పడవేయబడుదము.

ఇప్పుడు ఒక పెద్ద ప్రశ్న మనపై నున్నది. అదేమనగా మన పేర్లు జీవ గ్రంథములో నున్నవా? లేక తీసివేయ బడినవేమో? ఇంకను సమయము మించిపోలేదు. దేవుని వాక్యమునకు విధేయులై దాని ప్రకారము నడచుకొనుట వలన ఖచ్చితముగా మన పేర్లు జీవ గ్రంథమందు చేర్చబడును.

**– జె.సి. ఛోట్**

# Now I Know

**Cecil May, Jr.**

Abraham raised his hand to plunge the knife into his son, Isaac, the son of promise, when the Angel of the Lord stopped him with a word. Then, the Lord said "**Now I know, that you fear God seeing you have not withheld your son, your only son, from me**" (Genesis 22:12).

Isaac was loved by Abraham, as all fathers love their sons. Beyond that, however, Isaac was the son of whom God had said, "**Through Isaac shall your offspring be named**" (Genesis 21:11). Every promise God had made to Abraham was to be fuflfilled in Abraham's descendents through Isaac, not in Abraham himself. So, Abraham had faith that God would keep his promises to raise up children through Isaac, even if he also had faith enough to kill Isaac as God commanded.

# GOSPEL PREACHING ON TELEVISION & RADIO

Telugu : Subhavartha Channel Sunday 6.00 p.m
Rakshana Channel Wednesday 6.30 p.m
Rakshana Channel Thursday 2.30 p.m
Kanthi TV : Everyday 7:30 AM
Kanthi TV : Everyday 3:30 PM
Speakers : Ricky, Ronnie & Joshua Gootam
Aradhana Channel every Saturday 6:30 a.m.
YouTube లో ప్రతిరోజు, 24 గంటలు Satyavanicoc kkd లో చూడవచ్చు

Hindi : Shubhasandesh Channel Sunday & Tuesday 7.00-7.30 pm
Every Friday night 8:00 to 8:30 p.m.
Speakers : Francis, Vinay, & Sunny David
P.O. Box. 3815, New Delhi - 110049

Malayalam: Jai Hind Channel Saturday 6.00-6.30 a.m
Speaker : P.K. Varghese

Tamil : Tamilan T.V. Tuesday 9.30 - 9.45 p.m
Sunday 6.45 - 7.00 p.m.
Holy Cross T.V. Sunday 6.30-6.45 a.m (Only in Puducherry)
King of Glory T.V. Sunday 6.15 - 6.30 a.m (in Tirunelveli Dist)
Speakers : Philemon & Kingsley

Tamilan T.V. Monday 7.00 - 7.15 a.m
Thursday 9.30 - 10 p.m.
Saturday 7.15 - 7.30 a.m.
Speaker : Rajanayagam

Tamilan T.V. Monday 6.00 - 6.15 a.m.
Saturday 6.15 - 6.30 p.m.
Speaker : Arjunan

**TAMIL RADIO PRAGRAMS FROM SRI LANKA RADIO**
Sunday to Wednesday 5.30 - 5.45 p.m.
Speakers : Douglas & P.R. Swamy
Saturday 5.30 - 5.45 p.m., speakers : Arjunan

Please write to these addresses for
Bible correspondence courses, Magzines,
and other Christian Literature in your language.

All of these Programmes are sponsored
by
**CHURCH OF CHRIST**